జగనన్న సురక్ష
రాష్ట్రవ్యాప్తంగా 15,004 గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో నెల రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, తాడేపల్లి నుండి నేడు లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
23-6-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 143, పేజీలు : 12 వెల : 6.50

జగనన్న సురక్ష
దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి ఇంటికి వెళ్లి మరీ సమస్యలు ఏమైనా ఉంటే తెలుసుకుని పరిష్కారం చూపించే దిశగా చేస్తున్న వినూత్న కార్యక్రమం.. "జగనన్న సురక్ష"..

అర్హులై ఉండి ఏ ఒక్కరూ లబ్ధి అందకుండా మిగిలి పోకూడదన్న తపన, తాపత్రయంతో ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్య ఉన్నా పరిష్కరించాలన్న చిత్తశుద్ధితో "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్తూ జగనన్న ప్రభుత్వం చేపట్టిన మరో ప్రతిష్టాత్మక కార్యక్రమం..



# జగనన్న సురక్ష

రాష్ట్రవ్యాప్తంగా **15,004** గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో **నెల రోజుల పాటు** నిర్వహించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం, తాడేపల్లి నుండి **నేడు** లాంఛనంగా ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి
**శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి**

ఇప్పటికే రాష్ట్రంలో శాచురేషన్ పద్ధతిలో అర్హులైన ప్రతి ఒక్కరికి మంచి చేసిన జగనన్న ప్రభుత్వం.. అర్హులై ఉండి ఏ కారణంచేతనైనా పొరపాటున ఇంకా ఎవరైనా మిగిలి ఉంటే వారికి కూడా సంక్షేమ పథకాలు అందాలని "జగనన్న సురక్ష" ద్వారా ఇంటింటినీ జల్లెడ పట్టి మరీ వారికి లబ్ధి అందించేలా, ఇంకా ఎవరికైనా సర్టిఫికెట్లు అవసరమైతే (జనన, మరణ, కుల, ఆదాయ, సిసిఆర్‌సి కార్డులు, రేషన్ కార్డు డివిజన్, హౌస్ హోల్డ్ డివిజన్ మొదలైన 11 రకాలు) సర్వీస్ ఫీజు కూడా లేకుండా ఉచితంగా వారికి అందేలా చేయి పట్టుకుని నడిపిస్తూ..

"అర్హులైన ఏ ఒక్కరూ లబ్ధి పొందకుండా మిగిలిపోకూడదు.. కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా.. లంచాలకు, వివక్షకు తావులేకుండా.. నూటికి నూరు శాతం సంతృప్త స్థాయిలో పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందించాలి"
- మీ ముఖ్యమంత్రి..

**దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రతి ఇంటికి వెళ్లి మరీ సమస్యలు ఏమైనా ఉంటే తెలుసుకుని పరిష్కారం చూపించే దిశగా చేస్తున్న వినూత్న కార్యక్రమం.. "జగనన్న సురక్ష"..**



## 1. జూన్ 24 నుండి గృహ సందర్శన

వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, జగనన్న మీద, జగనన్న ప్రభుత్వం మీద ప్రేమ, అభిమానం ఉన్న ఔత్సాహికులతో కూడిన టీమ్ వారం, పది రోజుల పాటు రాష్ట్రంలో ఉన్న 1.6 కోట్ల ఇళ్లలో ప్రతి ఇంటినీ సందర్శిస్తారు.. అర్హులై ఉండి ఎక్కడైనా లబ్ధి అందనివారుంటే గుర్తించి సమస్య పరిష్కారానికి కావలసిన పత్రాలను సేకరిస్తారు.. ఎవరికైనా కుల, ఆదాయ, జనన మొదలైన సర్టిఫికెట్లు అవసరమైతే వాటికి సంబంధించిన డాక్యుమెంట్లను తీసుకుని అవసరమైన దరఖాస్తులను దగ్గరుండి వారికి తోడుగా ఉంటూ పూర్తి చేస్తారు..

## 2. టోకెన్ల జారీ

సచివాలయానికి వెళ్లి ఆ పత్రాలను సమర్పించి, టోకెన్ నెంబర్, సర్వీస్ రిక్వెస్ట్ నంబరు తీసుకొని, ఆ టోకెన్ కూడా ఆ వాలంటీర్లతో కూడిన టీమ్ తీసుకెళ్లి వారి ఇంటి వద్దే ఇస్తుంది.. ఏ తేదీన ఆ గ్రామంలో మండల స్థాయి అధికారులు క్యాంపు నిర్వహిస్తారో తెలియజేస్తారు.. క్యాంపు జరిగే రోజు దగ్గరుండి క్యాంపు వద్దకు తీసుకెళ్తారు.. సమస్య పరిష్కారమయ్యేలా వారికి తోడుగా ఉంటారు..

## 3. జులై 1 నుండి క్యాంపుల నిర్వహణ

మండల స్థాయి అధికారులైన తహశీల్దార్, ఈవో పీఆర్డీ ఒక టీమ్‌గా, ఎంపీడీవో, డిప్యూటీ తహశీల్దార్ రెండో టీమ్‌గా ఏర్పడి సచివాలయంలో ఒక రోజు పూర్తిగా గడిపేలా, జులై 1 నుండి ప్రతి సచివాలయంలో క్యాంపు నిర్వహించి అక్కడికక్కడే పథకాల సమస్యలను పరిష్కరించడంతో పాటు సర్వీసు ఫీజు లేకుండానే అవసరమైన సర్టిఫికెట్లను అందిస్తారు..

## 4. సర్వీస్ ఫీజు లేకుండా సర్టిఫికెట్ల జారీ

జనన, మరణ, కుల, ఆదాయ, కుటుంబ, వివాహ ధృవీకరణ పత్రాలు, లావాదేవీ మ్యుటేషన్లు, ఆధార్ కు ఫోన్ నెంబర్ అనుసంధానం, సిసిఆర్‌సి కార్డులు, కొత్త రేషన్ కార్డు లేదా రేషన్ కార్డు విభజన, ప్రభుత్వ డేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లో మార్పులు చేర్పులు వంటి 11 రకాల సర్టిఫికెట్లు ఉచితంగా జారీతో పాటు మరే ఇతర అవసరమైన సర్టిఫికెట్లను కూడా అందించనున్న జగనన్న ప్రభుత్వం..

## 5. కార్యక్రమ వివరాలు

రాష్ట్రంలోని 5.3 కోట్ల మంది పౌరులకు చేరువయ్యేలా 1.6 కోట్ల కుటుంబాలను సందర్శిస్తూ, జులై 1 నుండి నెల రోజుల కార్యక్రమం.. రాష్ట్రవ్యాప్తంగా 15,004 సురక్ష క్యాంపులు.. పాల్గొననున్న 1.5 లక్షల మంది గ్రామ/వార్డు సచివాలయ, ప్రభుత్వ ఉద్యోగులు, 2.6 లక్షల వాలంటీర్లు, లక్షలాది మంది జగనన్న మీద, జగనన్న ప్రభుత్వం మీద ప్రేమ, అభిమానం ఉన్న ఔత్సాహికులు..

## 6. పర్యవేక్షణ

26 జిల్లాలకు 26 మంది ప్రత్యేక ఐఎఎస్ అధికారులు, జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు మరియు ఇతర అధికారుల ద్వారా అన్ని క్యాంపుల తనిఖీ.. ప్రోగ్రాం పురోగతిపై రోజువారీ సమీక్ష నిర్వహించనున్న జిల్లా కలెక్టర్లు.. ప్రోగ్రాం పురోగతిపై వారం వారం సమీక్ష నిర్వహించనున్న ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు..

## 1902 హెల్ప్ డెస్క్

వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, జగనన్న మీద, జగనన్న ప్రభుత్వం మీద ప్రేమ, అభిమానం ఉన్న ఔత్సాహికులు మీ సమస్యల పరిష్కారం కొరకు మీ ఇంటిని సందర్శించినప్పుడు మీరు ఇంటివద్ద లేకపోతే, మీ గ్రామంలో క్యాంపు జరిగే రోజు నేరుగా క్యాంపు వద్దకు వెళ్లినట్లయితే వాలంటీర్లతో కూడిన ఈ టీమ్ మీకు 1902 హెల్ప్ డెస్క్ ద్వారా అవసరమైన సహాయం అందిస్తారు..

శ్రీ. ఆదిమూలపు సురేష్,
పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి

మీ గ్రామంలో మీ సచివాలయ పరిధిలో ఈ కార్యక్రమం ఏ రోజు జరుగుతుందో తెలుసుకోవాలంటే **టోల్‌ఫ్రీ నంబర్ 1902** కి కాల్ చేయండి లేదా https://vswsonline.ap.gov.in/#/home వెబ్‌సైట్ ను సందర్శించండి..

శ్రీ. బూడి ముత్యాల నాయుడు,
ఉప ముఖ్య మంత్రి, పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి

నోట్: గౌరవ ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి " జగనన్న సురక్ష" కార్యక్రమాన్ని 23 జూన్, 2023న ఉదయం 11 గంటలకు సీఎం క్యాంపు కార్యాలయంలో లాంఛనంగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్ల లైవ్ లో వీక్షించవచ్చు..

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



జోబైడెన్ దంపతులకు కానుకలు అందజేస్తున్న ప్రధాని మోడీ

# జోబైడెన్ దంపతులకు వజ్రాల కానుకలు

## వైట్‌హౌస్ విందులో బహూకరించిన ప్రధాని మోడీ

**వాషింగ్టన్, జూన్22:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ దంపతుల ఆహ్వానం మేరకు ప్రధాని మోడీ అగ్రరాజ్యంలో పర్యటిస్తున్నారు. ఇందులో భాగంగా మోడీకి అమెరికా అధ్యక్ష భవనంలో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా బైడెన్ దంపతులకు ప్రధాని మోడీ ప్రత్యేక బహుమతులు అందచేశారు. అధ్యక్షుడు జోబైడెన్‌కు గంధపుచెక్కతో తయారుచేసిన ఓ ప్రత్యేక బాక్సును అందించగా, ప్రథమ మహిళ జిల్‌కు మాత్రం ప్రత్యేకమైన గ్రీన్ డైమండ్‌ను గిఫ్ట్‌గా ఇచ్చారు. 7.5 క్యారెట్ల గ్రీన్ డైమండ్‌ను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ల్యాబ్‌లో రూపొందించారు. ఒక క్యారెట్ వజ్రం తయారీకి కేవలం 0.028 గ్రాముల కార్బన్ మాత్రమే విడుదలవుతుంది. దీన్ని జెమోలాజికల్ ల్యాబ్ కూడా ధృవీకరించింది. వజ్రానికి ఉండే నాలుగు ప్రధాన లక్షణాలైన కట్, కలర్, క్యారెట్, క్లారిటీలను కలిగి ఉంది. భూమిలో లభించే సహజమైన వజ్రం మాదిరిగానే దీనికి రసాయన, ఆప్టికల్ లక్షణాలు ఉంటాయి.

దీని తయారీలో సౌర,పవనశక్తి వనరులను ఉపయోగించినందున ఇది పర్యావరణ అనుకూలమైనదిగా పేర్కొన్నారు. ఈ వజ్రాన్ని ఉంచిన చిన్న బాక్సును కూడా ప్రత్యేకంగా రూపొందించారు. పేపర్ గుజ్జుతో తయారు చేసిన ఈ పెట్టెపై కశ్మీరీ కళాకారులు విభిన్న డిజైన్‌లను వేశారు. అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌కు ప్రధాని మోడీ ఓ ప్రత్యేకమైన చెక్కపెట్టెను అందచేశారు. ప్రాచీన భారతీయ గ్రంథమైన కృష్ణ యజుర్వేదంలో పేర్కొన్న దృష్ట సహస్రచంద్రో అని రాసిన పత్రాన్ని అందులో ఉంచారు. అంటే వెయ్యి నిండు చంద్రులను చూసిన వ్యక్తి అని అర్థం. రెండు పూర్ణిమల మధ్య 29.53 రోజులుగా పరిగణిస్తారు. ఇలా వెయ్యి చంద్రులను చూడడానికి సుమారు 29,530 రోజులు లేదా 80 సంవత్సరాల 8 నెలలు పడుతుంది. అయితే అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కూడా 80 ఏళ్ల 8 నెలలు పూర్తి చేసుకున్న సందర్భంగా దీన్ని ప్రధాని మోడీ ఆయనకు బహూకరించారు. సహస్ర పూర్ణ చంద్రోదయం సందర్భంగా దశ దానాలను చేయడం ఆనవాయితీ. అందుకే అందులో వెండితో తయారు చేసిన గణేషుడి ప్రతిమ ఓ దీపంతోపాటు చిన్న పాత్రల్లో బెల్లం, ధాన్యాలు వస్త్రం, వెన్న వంటి ఇతర వస్తువులను అందచేశారు. దీంతోపాటు ది టెన్ ప్రిన్సిపల్ ఉపనిషడ్స్ అనువాద పుస్తకాన్ని కూడా జో బైడెన్‌కు అందించారు.

# భారీ పెట్టుబడుల రాష్ట్రం ఏపి

>> తయారీ జరుగుతుందన్నారు.దీంతో పాటు రోజుకు 200 టన్నుల సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ యూనిట్‌ను సిఎం జగన్ వర్చువల్‌గా ప్రారంభించారు. ఏలూరు జిల్లాలో గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ సంస్థ ఏర్పాటు చేస్తుందని సిఎం జగన్ తెలిపారు.రూ.100కోట్ల పెట్టుబడితో 400టన్నుల ఎడిబుల్ ఆయిల్ రిఫైనరీ ప్రాజెక్టు విస్తరణకు వాళ్ల వెళ్లనున్నారన్నారు. ఈ ప్లాంటు ఏర్పాటుకు మనం అనుమతినిచ్చిన కేవలం 9నెలల కాలంలో యూనిట్‌ను ప్రారంభించడం అభినందనీయమన్నారు.ఇందుకు సహకారించిన రాష్ట్ర ప్రభుత్వ అధికారులందరికి సిఎం జగన్ అభినందనలు తెలిపారు.ఈ యూనిట్ వల్ల కుడా 500 మందికి ఉద్యోగ ఉపాధిఅవకాశాలు లభిస్తాయన్నారు. కంపెనీ యాజమాన్యానికి నా అభినందనలు, ప్రభుత్వం కేవలం ఒక్క ఫోన్ కాల్ దూరంలో మీకు అందుబాటులో ఉంటుందన్నారు. దాదాపుగా 2500 మందికి ఉద్యోగ అవకాశాలు రూ.1425 కోట్ల పెట్టుబడితో ఈ యూనిట్లు ఏర్పాటు ద్వారా గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో మనం చేసకున్న ఎంఓయూలు కార్యరూపం దాల్చుతున్న మంచి ఘడియలు ఇవి చాలా సంతోషకరమైన సందర్భమిదన్నారు. జీడీఎస్‌డీపీలో రాష్ట్ర పారిశ్రామిక రంగం దాదాపు రూ.13లక్షల కోట్లు వాటా కలిగి వుందన్నారు.పారి శ్రామికరంగం వాటా 21శాతం నుంచి 23శాతానికి పెరిగింది.2022 జనవరి- డిసెంబరు మధ్యకాలంలో రూ.45,217 కోట్లు పెట్టుబడులు వచ్చాయని అధికారులు ఈ సమావేశంలో సిఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు.2022-23లో రూ.1.6క్షల కోట్లు విలువైన ఉత్పత్తులు రాష్ట్రం నుంచి ఎగుమతి అయ్యాయని అయ్యాయని అధికారులు వివరించారు. 2021-22లో ఎగుమతుల విలువ 1.43లక్షలు కోట్లుగాను,ముగిసిన ఆర్థిక సంవత్సరంలో అది రూ.1.6లక్షలు కోట్లు పెరిగిందన్నారు. ఇది మంచి ప్రగతిని సూచిస్తోందన్నారు.ఏ.ఎంవోయులు అమలు దిశగా ఇప్పటికే మనం చర్యలు ప్రారంభించామన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన కమిటీని ఏర్పాటు చేసామన్నారు.ఈ కమిటీ పూర్తి లక్ష్య నిర్దేశనంతో పనిచేయాలన్నారు. ఒప్పందాలన్ని అమలులోకి వచ్చే విధంగా చర్యలు ముమ్మరం చేయాలన్నారు.ఈ కమిటీ ప్రతి వారం సమావేశమై సదస్సులో కుదిరిన ఎంవోయులు అమలు దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.మరింతగా రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించాలన్నారు. రాష్ట్రం నుంచి బహుళ ఉత్పత్తులు, బహుళ దేశాలకు ఎగుమతులు లక్ష్యంగా ముందుకుసాగాలన్నారు. పెట్టుబడులకు సంబంధించి అధికారులు సిఎం జగన్‌కు ఒక నివేదికలోని అంశాలను వివరిస్తూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో 10సార్లు ఎస్ఐపీబీ సమావేశం నిర్వహించి, 59 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపామన్నారు. వీటి ద్వారా 3.39,959 కోట్లు పెట్టుబడులు,2,34,378 మంది ఉద్యోగాలు లభిస్తున్నాయని వెల్లడించారు. గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌ద్వారా 387 ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇందులో వాణిజ్యశాఖ తరుపున 100 ఒప్పందాలు కుదిరాయి.ఇందులో 13 ఒప్పందాలు ఇప్పటికే వాస్తవ రూపం దాల్చాయి.రూ.2.739 కోట్లు పెట్టుబడులు వచ్చాయన్నారు. తద్వారా 6,858 మందికి ఉద్యోగాలు లభించాయి.రానున్న నెలల్లో మరిన్ని కంపెనీలు పనులు మొదలు పెట్టనున్నాయి.

జనవరి 2024లోపు 38 కంపెనీలకు పనులు ప్రారంభమవుతాయి. మార్చి 2024లోపు మరో 30 కంపెనీలు పనులు పూర్తయి ఉత్పత్తిని ప్రారంభిస్తాయి. ఈ వివరాలను అనుసరించి సిఎం జగన్ మాట్లాడుతూ గ్లోబల్ ఇన్వెస్టర్స్ ద్వారా ఒప్పందాలు కుదుర్చుకున్న కంపెనీలన్ని కుడా ఫిబ్రవరి 2024 నాటికి పనులు ప్రారంభించేలా చూడాలని సిఎం జగన్ ఆదేశించారు.విశాఖ జీఐసీ ద్వారా 25విద్యుత్తు ప్రాజెక్టులకు ఒప్పందాలు కుదుర్చుకున్నారు.ఇందులో 8 ప్రాజెక్టులు ఎస్ఐపీబీ ఆమోదం కోసం పంపించారు. మరో నాలుగు ప్రాజెక్టుల్లో పనులు ప్రారంభం కానున్నాయి. మరో 8 ప్రాజెక్టులు డీపీఆర్‌లు సిద్ధం అయ్యాయి. జీఐసీకి ముందే ప్రభుత్వం 20 విద్యుత్తు ప్రాజెక్టల కోసం ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చకోగా అందులో 6 ప్రాజెక్టుల పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. 11 డీపీఆర్ పూర్తి చేసుకున్నాయి. మొత్తం వీటి ద్వారా విద్యుత్తు రంగంలో 8.85లక్షల కోట్లు పెట్టుబడులు వస్తుండగా, 1,29,650 మందికి ఉద్యోగాలు వస్తాయని అధికారులు సీఎం జగన్‌కు వివరించారు.ఈ సమీక్షా సమావేశంలో ఐటీ,ఐటీ ఆధారిత సర్వీసులు- ఎలక్ట్రానిక్స్ రంగంలో 88 ఒప్పందాలు చేసుకోగా, వీటి విలువ రూ.44,963 కోట్లని అధికారులు తెలిపారు. ఇందులో 85శాతంకంపెనీలు నిర్మాణ పనులు ప్రారంభించడమో,ఉత్పత్తికి సిద్ధం కావడమో జరిగిందని అధికారులు సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు. దాదాపుగా రూ.38.53 కోట్లు పెట్టుబడులు వాస్తవ రూపం దాల్చాయని అధికారులు సిఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్లారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయా జిల్లాల కలెక్టర్లు, అధికార్లు, ప్రజాప్రతినిధులు, కంపెనీల ప్రతినిధులందరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. ఆల్ ది వెరీ బెస్ట్ టూ ఆల్ ఆఫ్ యూ అని సీఎం జగన్ ప్రసంగం ముగించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్, సీఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి,పరిశ్రమలశాఖా స్పెషల్ సీఎస్ కరికాల వలెవన్ తదితరలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# క్రికెట్ అకాడెమీలు

>> మంచి భోజనం సహా ఇతర సదుపాయాలు అందేలా చూడాలన్నారు.పోటీలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాష్ట్రానికి చెందిన ప్రముఖ క్రీడాకారులు అంతా ఈ పోటీల్లో భాగస్వామ్యం అయ్యేలా చూడాలన్నారు.

ఆయా క్రీడల్లో మన రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న ఆటగాళ్లను ఆడుదాం,ఆంధ్రా కార్యక్రమంలో క్రియాశీలకంగా వినియోగించుకోవాలన్నారు. తద్వారా రాష్ట్రీయ ఆటగాళ్లకు మంచి ప్రోత్సాహం లభిస్తుందన్నారు.ఈ సమీక్షా సమావేశంలో సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యా లయం ప్రత్యేక సీఎస్ పూనం మాలకొండయ్య, క్రీడలు,యువజన సర్వీసులశాఖ ముఖ్య కార్యదర్శి జి,వాణిమోహన్, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్, గుల్జార్ , స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్(శాప్) ఛైర్మన్ బైరెడ్డి సిద్దార్ధరెడ్డి,శాప్ వీసీ అండ్ ఎండీ కె.హర్షవర్ధన్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



గురువారం న్యూఢిల్లీలో నేషనల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డు ప్రదానం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# విరిగిన రైలుపట్టాలు

>> ప్రెస్ ట్రైన్‌కు ఎదురుగా వెళ్లి ట్రైన్ నడుపుతున్న లోకో పైలెట్లకు అర్థమయ్యే రీతిలో రైలు పట్టా విరిగిందని సైగలు చేస్తూ వారికి సమాచారం అందించినాడు. అది గమనించిన సంఘమిత్ర ఎక్స్‌ప్రెస్ ట్రైన్ నడుపుతున్న లోకో పైలెట్లు వెంటనే ట్రైన్‌ను ఆపివేశారు. అప్పటికే ట్రైన్ ఇంజన్ విరిగిన రైలు పట్టా మీదకు వెళ్లడం జరిగింది. అయితే ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ శాలువాతో ఘనంగా సన్మానించి మెమోంటోను ప్రశంసాపత్రాన్ని అందజేసి జరిగిన సంఘటన గురించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గద్దె హేమ సుందర్ బాబు సమయస్ఫూర్తిగా వ్యవహారించి తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పరిగెత్తుకుంటూ వెళ్తూ లోకో పైలెట్లకు సైగలు ద్వారా రైలు పట్టా విరిగిందని సమాచారం అందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడాడని తెలిపారు. ఇలాంటి సామాజిక బాధ్యతతో వ్యవహారించే వారికి పోలీసు శాఖ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఇలాంటి వారిని ప్రోత్సహించుటలో పోలీసు శాఖ ముందుంటుందన్నారు. కనుక పెను ప్రమాదం నుంచి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన గద్దె హేమసుందర్ బాబును సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ అల్లర్ల కుట్ర

>> లపై అక్రమ కేసులు బనాయించినట్లు కూడా తమ దృష్టికి వచ్చిందన్నారు. నిరుద్యోగులను మోసం చేశారని ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఎలా అంటూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఫైర్ అయ్యారు. వివిధ సమస్యలపై ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను పవన్ స్వీకరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సరైన మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యాలు లేక విద్యార్థినీలు నానా ఇబ్బందులు పడుతున్నట్లు జనవాణి ద్వారా తన దృష్టికి వచ్చిందని పవన్ అన్నారు. తొలుత వేదిక క్రింద కూర్చున్న వికలాంగుల వద్దకు పవన్ వెళ్లి వారి సమస్యలను అడిగి తెల్సుకున్నారు.

## వారం - వర్జ్యం

**23-6-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర
పంచమి సా.04-36; మఖ తె.04-47
వర్జ్యం మ.03-27 ల 05-13
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

# రావత్‌పై మండిపడిన హైకోర్టు

**విజయవాడ,జూన్22, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ఎస్ రావత్‌పై రాష్ట్ర హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.ఆయన బెయిలబుల్ వారెంట్‌ను జారీచేసింది. కోర్టు దిక్కారణ కేసులో ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ఎస్ రావత్ హైకోర్టుకు హజరు కావాల్సి ఉంది, హైకోర్టు ఉత్తర్వులు ఆ మేరకు ఉన్నా ఆయన విచారణకు హజరు కాలేదు.దాంతో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరీ రావత్ వైఖరి పట్ల తీవ్రంగా మండి పడ్డారు. వినుకొండ మున్సిపాలిటీ పరిధిలో సిసి రోడ్డు నిర్మాణానికి సంబంధించి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్(ఈఎండీ) ఫ్యూచర్ సెక్యూరిటీ డిపాజిట్ (ఎఫ్ఎస్‌డీ) సొమ్మును తిరిగి తమకు విడుదల చేయాలని హైకోర్టు ఆదేశించినా అధికారులు ఆ మేరకు వ్యవహరించలేదని కాంట్రాక్టర్ జె.వెంకటేశ్వరరెడ్డి హైకోర్టులో కోర్టు దిక్కరణ పిల్ వేసారు. దీనిపై విచారణ జరిపినహైకోర్టు విచారణకు రావాలని ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ఎస్ రావత్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఈ దశలో ప్రభుత్వ న్యాయవాది రావత్ అనివార్య కారణాల వలనే కోర్టుకు హజరు కాలేక పోయారని, మరో రోజుకు విచారణను వేయాలని న్యాయమూర్తి అభ్యర్ధించారు. ఇందుకు న్యాయమూర్తి అంగీకరించారు.ఈ క్రమంలోనే రావత్‌కు హజరు నుంచి మినహాయింపు కోరుతూ అనుబంధ పిటిషన్ వేసుకోవాలని కోరుతూ న్యాయమూర్తి విచారణను వాయిదా వేసారు.మధ్యాహ్నం కోర్టు మళ్లీ విచారణ చేపట్టగా ప్రభుత్వ న్యాయవాది హజరు కాలేదు.దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయమూర్తి ఏపీ ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్ఎస్ రావత్‌పై బెయిల్ బుల్ వారెంట్ జారీ చేసారు,.కేసు విచారణను జూలై12కి వాయిదా వేసారు.

# గుజరాత్ సంస్థలు

>> జిల్లా రైతుల సాగునీటి సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది రూపాయలతో పలు ప్రాజెక్టులను మంజూరు చేసిందన్నారు. అయితే ఆపై రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఈ ప్రాజెక్టులను మూలన పడవేశాయన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజల సంక్షేమం కోసం మంజూరు చేసిన ప్రాజెక్టులను చేపట్టి పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కర్నాటక రాష్ట్రంలో నందిని, ఆమూల్ డెయిరీల మధ్య వివాదం నడుస్తోందని, చిత్తూరు జిల్లాలో సైతం విజయ డెయిరీ స్థానంలో గుజరాత్ రాష్ట్రంకు చెందిన ఆమూల్ డెయిరీని తీసుకురావడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. చిత్తూరు విజయ డెయిరీని పూర్తి సామర్థ్యంతో ప్రభుత్వమే పునఃప్రారంభించడానికి చర్యలు తీసుకొని రైతుకు గిట్టుబాటు ధర కల్పించడానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎఐసిసి కార్యదర్శి మెయప్పన్, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి, ఎపిపిసిసి ఎస్సీ సెల్ ఛైర్మన్ సాకే శంకర్, చిత్తూరు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు టిక్కీరాయల్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్, అమెరికా

>> ద్వారాలు తెరుచుకున్నాయని అమెరికాలో నివసిస్తున్న ఎన్నారైలు దేశగౌరవాన్ని ఇనుమడింపచేస్తున్నారని ప్రధాని అన్నారు. భారతీయులు తమ నిబద్ధత నైపుణ్యంతో దేశ గౌరవాన్ని పెంపొందించారని, కొవిడ్ విపత్తువేళ ప్రపంచం కొత్తరూపు సంతరించుకుందని, ఇరుదేశాల స్నేహం విశ్వసామర్థ్యం పెంచేందుకు మరింత సహకరిస్తుందని అన్నారు. ఇపుడు ప్రపంచ వ్యాప్తంగా కొత్తరూపానికి వస్తోందని, ప్రపంచ మంచికోసం ప్రపంచ శాంతికోసం, సుస్థిరత వంటివాటికోసం ఇరుదేశాలు సమిష్టిగా కృషిచేస్తాయని అన్నారు. భారత్ అమెరికాలు రెండూ కూడా పేదరిక నిర్మూలనకు విశేష కృషిచేస్తున్నాయని, వాతావరణ మార్పులు, హెల్త్‌కేర్ విస్తరణ, ఆహారభద్రత వంటి అన్ని అంశాల్లోను రెండుదేశాలకు సారూప్యత ఉందన్నారు. ఈరోజు మేం తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తుకు ప్రభావంచూపిస్తాయని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ అన్నారు.ఈమధ్యాహ్నామే ఉభయసభలనుద్దేశించి ప్రసంగించేందుకు రెండోసారి అవకాశం తనకు కల్పించారని, అందుకు సదా ధన్యుడనని మోడీ అన్నారు. భారత త్రివర్ణం, అమెరికా స్టార్, మరియు చారలు (పతాకాలు) సరికొత్తశిఖరాలకు చేరతాయని ప్రధానిమోడీ అన్నారు. అంతకుముందు ద్వైపాక్షిక భేటీలో ప్రధాని పలుఅంశాలను చర్చించారు. రక్షణరంగంలో పరస్పర సహకారం నుంచి అంతరిక్షంలో సాహసయాత్రలవరకూ రెండుదేశాలమధ్య ఒప్పందాలుజరిగాయి. హెచ్‌వన్‌బి వీసాల జారీ ప్రక్రియ, జిఇకంపెనీతో భారత్ భారీ ఒప్పందాలు వంటివి ఉన్నాయి.

## వార్తాఫలం

**మేషం:** రుణాలు చేయాల్సి వస్తుంది. ప్రశాంతత కరువవుతుంది.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మిథునం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**కర్కాటకం:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. ప్రశాంతత కరువవుతుంది.

**సింహం:** వ్యాపారులకు సామాన్యం. ప్రత్యర్థుల వల్ల సమస్యలు ఎదురవుతాయి.

**కన్య:** క్రయ-విక్రయాలు సామాన్యం. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** గృహ లాభం. శుభ కార్యాలకు అధిక ధనం ఖర్చు చేస్తారు.

**వృశ్చికం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు.

**ధనుస్సు:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. సంతానాభివృద్ధి సంతృప్తికరం.

**మకరం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వృత్తి వ్యాపారులకు లాభదాయకం.

**కుంభం:** వృథా ఖర్చులుంటాయి. రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి.

**మీనం:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. బంధువులను కలుసుకుంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:22/06/23

DAY - SINGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 769195
2nd Prize Rs.7000/- 08514
3rd Prize Rs.3500/-
00528 11470 32311 47510 49306
64261 69863 75043 86948 93861
4th Prize Rs.200/-
1917 2405 3061 3172 3528 3724 5311
6395 9665 9767
5th Prize Rs.100/-
0835 1229 1461 2883 3938 5088 8113
9035 9462 9873
6th Prize Rs.50/-
0164 1835 3520 4829 6013 7571 8909
0275 2003 3621 4847 6018 7687 8930
0346 2054 3668 4936 6037 7802 9053
0460 2113 3883 4999 6102 7864 9078
0501 2490 3922 5074 6369 7930 9461
0645 2572 4083 5114 6373 7939 9509
0712 2623 4103 5313 6417 8022 9541
0779 2720 4152 5333 6642 8043 9583
0980 2934 4205 5346 6941 8367 9662
1016 2989 4336 5549 7044 8397 9783
1064 3142 4379 5567 7120 8611
1187 3152 4490 5645 7147 8720
1280 3193 4591 5798 7157 8759
1373 3250 4633 5980 7183 8823
1606 3261 4766 5994 7485 8894

DAY - KUIL SERIES Dr No:192
1st Prize Rs.100000/- 127934
2nd Prize Rs.7000/- 00291
3rd Prize Rs.3500/-
03698 18517 25491 43966 65612
70195 73708 82384 82805 84600
4th Prize Rs.200/-
0426 0443 2147 2907 4120 5006 5182
7585 8208 9427
5th Prize Rs.100/-
0607 1047 1267 1277 1429 4122 5815
7084 7175 9055
6th Prize Rs.50/-
0220 2249 3524 4727 6379 7681 9488
0598 2303 3681 4752 6658 7737 9530
1237 2476 3756 4948 6709 8144 9549
1399 2660 3799 5067 6777 8210 9698
1400 2967 3916 5075 7016 8312 9750
1403 3083 4250 5212 7058 8465 9834
1462 3090 4315 5213 7122 8513 9859
1471 3100 4351 5214 7232 8536 9866
1586 3130 4491 5347 7249 8612 9937
1615 3185 4560 5614 7336 8823 9972
1741 3270 4574 5620 7402 9067
1753 3282 4581 5717 7509 9111
1795 3415 4582 6259 7514 9167
1929 3437 4647 6264 7543 9191
2129 3491 4652 6377 7637 9193

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:22/06/23

DAY - ROSA SERIES Dr No:192
1st Prize Rs.100000/- 862419
2nd Prize Rs.7000/- 19423
3rd Prize Rs.3500/-
07003 07462 20415 23979 24663
36259 57908 58764 63784 67138
4th Prize Rs.200/-
0594 0632 1578 2344 2622 3780 5702
7971 8717 9102
5th Prize Rs.100/-
1058 1782 2023 2179 3630 5600 7386
7836 8099 9605
6th Prize Rs.50/-
0052 1915 3470 5503 6208 7905 8825
0210 2026 3566 5510 6422 8041 8868
0341 2096 3638 5512 6637 8102 8951
0350 2269 3781 5615 6641 8123 9067
0772 2273 3820 5779 6781 8198 9399
0799 2312 3822 5819 6969 8316 9551
0829 2350 4079 5820 7087 8345 9719
0955 2503 4226 5879 7139 8411 9753
1015 2591 4579 5884 7164 8451 9762
1052 2652 4716 5919 7168 8547 9903
1203 2705 4803 5924 7299 8592
1385 2774 4958 5934 7466 8653
1438 2899 4971 6064 7555 8679
1769 3179 5381 6151 7731 8749
1883 3419 5486 6182 7874 8757

DAY - DEAR SERIES Dr No:192
1st Prize Rs.100000/- 593973
2nd Prize Rs.7000/- 74550
3rd Prize Rs.3500/-
05775 13118 33997 49234 50328
62674 65887 82013 92950 97637
4th Prize Rs.200/-
0000 0230 1462 1847 2671 4283 5477
5582 7420 9647
5th Prize Rs.100/-
2224 4556 5053 5157 5550 6282 7511
7777 8238 9827
6th Prize Rs.50/-
0054 1371 2194 4083 5629 6448 8964
0061 1428 2322 4136 5702 6593 9116
0063 1484 2341 4173 5712 6710 9218
0072 1517 2714 4388 5959 6864 9351
0140 1565 2817 4414 5969 7160 9427
0197 1579 2862 4555 6031 7275 9446
0199 1664 2963 4619 6082 7367 9587
0388 1697 2976 4635 6163 7442 9701
0630 1702 3301 5001 6179 7624 9727
0665 1724 3624 5009 6233 7976 9808
0806 1726 3649 5018 6283 8073
0824 1828 3685 5118 6307 8090
1133 1882 3803 5278 6316 8481
1185 1952 3916 5308 6395 8635
1197 2014 4039 5589 6437 8751

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:22/06/23

DAY - THANGAM SERIES Dr No:192
1st Prize Rs.100000/- 388468
2nd Prize Rs.7000/- 45108
3rd Prize Rs.3500/-
00805 03481 05429 07078 13450
31761 57396 61291 80621 86037
4th Prize Rs.200/-
0829 1800 2038 4996 5434 6469 6963
7200 7409 9245
5th Prize Rs.100/-
1517 2028 2153 3312 5213 6203 7220
7795 9043 9254
6th Prize Rs.50/-
0226 1620 3372 4836 6211 7789 8929
0406 1685 3497 4842 6345 7839 9028
0432 1828 3507 4855 6378 7841 9038
0502 1926 3599 5035 6520 7880 9148
0565 1967 3838 5041 6588 7964 9395
0628 2182 3847 5364 6625 8144 9424
0703 2286 3868 5377 6665 8257 9496
0705 2353 3944 5495 6766 8482 9596
0747 2386 4080 5524 7060 8537 9733
0768 2399 4328 5566 7133 8583 9990
0876 2558 4391 5705 7328 8650
1059 2635 4504 5746 7366 8730
1134 2978 4551 5843 7591 8788
1241 2985 4612 5882 7602 8803
1614 3320 4796 6019 7625 8843

DAY - VAIRAM SERIES Dr No:51
1st Prize Rs.50000/- 612187
2nd Prize Rs.7000/- 87532
3rd Prize Rs.3500/-
24633 27200 30487 61834 67589
74710 78892 81462 81752 92645
4th Prize Rs.200/-
0227 0738 1026 2008 6082 6124 7222
7424 8758 9687
5th Prize Rs.100/-
0156 0565 2163 2328 3109 3286 4760
5994 6933 9468
6th Prize Rs.50/-
0002 2052 3875 4905 6307 7645 9146
0085 2127 3896 4956 6466 7668 9258
0130 2155 3937 4964 6543 7953 9354
0519 2208 3967 4966 6564 7966 9581
0594 2232 4017 4970 6805 8010 9648
0597 2286 4038 5111 7026 8167 9662
0682 2333 4093 5230 7053 8194 9736
0698 2581 4096 5262 7085 8412 9794
0846 3137 4428 5265 7144 8437 9838
0896 3156 4448 5395 7257 8624 9921
1006 3247 4486 5661 7482 8697
1226 3507 4507 5815 7507 8857
1392 3596 4579 5900 7602 8907
1442 3772 4595 5941 7618 9083
2010 3856 4819 6112 7623 9102

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:22/06/23

DAY - NALLANERAM SERIES Dr No:192
1st Prize Rs.50000/- 926445
2nd Prize Rs.7000/- 28060
3rd Prize Rs.3500/-
09295 16526 25817 35750 38960
40235 53872 70214 80161 88331
4th Prize Rs.200/-
1173 2685 3414 4010 5759 7040 7053
7735 7862 8296
5th Prize Rs.100/-
0546 1622 1666 5328 5867 6450 6635
6986 8022 9485
6th Prize Rs.50/-
0037 2283 3331 4335 5655 7876 9317
0065 2352 3474 4390 5819 7917 9319
0087 2426 3537 4415 5962 8214 9342
0325 2450 3562 4460 5993 8281 9417
0362 2455 3604 4524 6066 8385 9512
0500 2572 3640 4604 6091 8602 9583
0568 2601 3677 4644 6138 8606 9684
0854 2751 3690 4777 6164 8644 9697
0904 2776 3781 4829 6500 8788 9796
0920 2806 3795 4861 6805 8861 9816
0955 2938 3920 4947 7271 8923
1592 3018 4004 5176 7409 9099
1807 3157 4225 5252 7644 9125
1817 3165 4252 5332 7647 9275
2061 3286 4313 5553 7803 9307

DAY - MANI SERIES Dr No:51
1st Prize Rs.50000/- 452805
2nd Prize Rs.7000/- 23079
3rd Prize Rs.3500/-
04785 04975 43940 67074 72525
73104 80547 84844 96604 99692
4th Prize Rs.200/-
0879 0905 3123 3373 3451 3901 3957
4567 5168 8965
5th Prize Rs.100/-
0642 1041 2257 4173 5220 5305 5908
6633 6834 9414
6th Prize Rs.50/-
0021 1637 3055 4724 6241 7548 8634
0242 1678 3077 4756 6256 7585 8775
0287 2045 3171 4781 6295 7589 8847
0337 2110 3632 5001 6521 7716 8939
0344 2221 3699 5003 6522 7801 9060
0609 2265 3808 5104 6674 7830 9181
0719 2280 3846 5174 6675 7850 9515
0774 2322 3910 5352 6863 7867 9693
0976 2370 3933 5557 6992 7964 9790
0990 2491 4044 5608 7106 8049 9947
1085 2505 4242 5634 7144 8051
1226 2508 4380 5697 7173 8267
1267 2514 4394 5709 7298 8278
1472 2562 4634 5968 7345 8386
1499 3049 4680 6232 7352 8584

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:22/06/23

DAY - KUMARAN SERIES Dr No:192
1st Prize Rs.50000/- 344199
2nd Prize Rs.7000/- 67937
3rd Prize Rs.3500/-
20177 26199 29206 34771 37281
45103 54625 60897 73000 78539
4th Prize Rs.200/-
0368 0715 1664 3813 4042 4331 4523
4969 7859 9651
5th Prize Rs.100/-
0025 1559 2326 2375 2607 3063 7638
7793 7841 9832
6th Prize Rs.50/-
0315 1089 2165 4564 6139 7823 9006
0344 1103 2410 4696 6162 7940 9077
0403 1229 2453 4698 6282 7990 9284
0421 1252 2643 4905 6501 8064 9376
0472 1270 2719 5211 6639 8429 9456
0521 1410 2739 5361 6648 8456 9669
0556 1415 2744 5399 6797 8497 9708
0569 1417 2885 5413 6846 8570 9808
0639 1587 2937 5428 6884 8604 9862
0646 1663 3205 5511 6992 8622 9943
0664 1684 3537 5520 7018 8673
0777 1799 3909 5536 7134 8730
0851 1944 4110 5963 7416 8741
0954 2130 4118 6069 7532 8746
1027 2144 4318 6127 7576 8894

DAY - VISHNU SERIES Dr No:192
1st Prize Rs.50000/- 936344
2nd Prize Rs.7000/- 54905
3rd Prize Rs.3500/-
10874 21198 23166 41562 52096
62898 79862 82027 83286 90830
4th Prize Rs.200/-
1351 1411 2862 3171 3763 4249 5486
8592 8823 8836
5th Prize Rs.100/-
0529 0700 4792 5302 5601 6635 7441
8849 9053 9260
6th Prize Rs.50/-
0003 1318 2589 4001 5944 7293 8892
0009 1539 2678 4512 5991 7418 9318
0071 1594 2750 4523 6063 7656 9346
0169 1675 2957 4547 6093 7936 9617
0226 1676 2970 4553 6157 8001 9632
0427 1866 3059 4809 6252 8140 9643
0496 1878 3084 5024 6389 8195 9679
0592 2005 3138 5033 6461 8200 9711
0662 2070 3177 5343 6667 8491 9723
0757 2149 3214 5375 6870 8584 9873
0806 2150 3271 5456 6887 8640
0851 2258 3585 5705 6900 8661
0889 2529 3607 5711 6995 8732
0910 2546 3640 5828 7155 8784
0986 2547 3985 5859 7191 8785

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:22/06/23

SWARNALAXMI SERIES Dr No:192
1st Prize Rs.50000/- 281891
2nd Prize Rs.7000/- 46332
3rd Prize Rs.3500/-
13541 24781 35550 35745 46804
57929 68116 79647 81206 92328
4th Prize Rs.200/-
1149 1774 2544 2702 3663 4209 4491
4833 5229 6978
5th Prize Rs.100/-
0097 1403 1424 1761 5378 6496 7888
7899 8346 9463
6th Prize Rs.50/-
0054 1037 2993 3843 6139 7568 8945
0160 1069 3015 3916 6246 7573 8956
0356 1183 3051 4079 6277 7756 9127
0385 1220 3077 4223 6283 7796 9135
0517 1503 3087 4329 6374 7846 9234
0563 1543 3093 4535 6461 7847 9301
0569 1645 3121 4661 6464 7878 9310
0618 1861 3141 4821 6527 7966 9334
0623 1998 3158 5231 6539 8000 9416
0714 2079 3266 5448 6649 8094 9586
0737 2359 3390 5606 6658 8348
0787 2394 3412 5894 6936 8389
0792 2550 3423 5907 7010 8630
0794 2617 3471 5936 7199 8739
1031 2663 3660 6022 7472 8902

DAY - LION SERIES Dr No:51
1st Prize Rs.50000/- 256906
2nd Prize Rs.7000/- 89127
3rd Prize Rs.3500/-
12746 23428 34321 45503 56404
67338 67832 78677 89912 91633
4th Prize Rs.200/-
0301 0712 1329 1533 3589 5192 6773
8101 8285 8749
5th Prize Rs.100/-
0568 1259 1663 2615 3249 3527 4218
7617 9684 9913
6th Prize Rs.50/-
0144 1524 2526 4425 5917 7195 8865
0310 1554 2617 4534 5996 7246 9027
0500 1638 2681 4547 6012 7281 9309
0572 1747 2685 4643 6117 7336 9506
0584 1829 2704 4728 6201 7413 9539
0590 2006 2822 4741 6300 7429 9630
0606 2007 2828 4752 6397 7607 9793
0844 2053 3082 4760 6481 7640 9988
0859 2069 3442 4791 6508 7770 9994
0909 2125 3539 5070 6580 7792 9996
0934 2214 3637 5259 6677 7819
1018 2255 3666 5650 6678 7912
1105 2310 4205 5746 6912 8163
1116 2488 4236 5776 6924 8316
1359 2503 4388 5869 7126 8388


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
23-6-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 143, పేజీలు : 12 వెల : 6.50

అసోంను కుదిపేస్తున్న భారీ వర్షాలు 9లో

జిఇ ఏరోస్పేస్‌తో హెచ్‌ఎఎల్ కీలక ఒప్పందం

# భారీ పెట్టుబడుల రాష్ట్రం ఎపి



గురువారం వర్చువల్‌గా ఒక పరిశ్రమను ప్రారంభించి, మూడు పరిశ్రమలకుశంకుస్థాపన చేస్తున్న సిఎం జగన్

## పారిశ్రామిక రంగంలో అత్యధిక పెట్టుబడులు సాధిస్తున్నాం

## గోద్రెజ్ లిమిటెడ్ సంస్థను వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం

## క్రిబ్‌కో గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్‌లిమిటెడ్, విశ్వసముద్ర బయో ఎనర్జీ, సిసిఎల్ ఫుడ్ అండ్ బెవరేజెస్ పరిశ్రమలకు శంకుస్థాపన

## సాకారమవుతున్న మరో రూ.1425 కోట్ల పెట్టుబడులు

**విజయవాడ, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** పారిశ్రామిక రంగంలో అత్యధిక పెట్టుబడులు సాధిస్తున్న రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ జాతీయ స్థాయిలో గుర్తింపును సాధిస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రాష్ట్రంలో మరో రూ.1425 కోట్ల పెట్టుబడులు సాకారమవుతున్నాయన్నారు. గురువారం సిఎం జగన్ తన వ్యక్తిగత కార్యాలయం నుంచి వర్చువల్ పద్ధతిలో గ్రోడెజ్ ఆ గ్రోవెట్ లిమిటెడ్ సంస్థను ప్రారంభించారు. క్రిబ్‌కో గ్రీనస్ ఎనర్జీ ప్రైవేటు లిమిటెడ్, విశ్వసముద్ర బయో ఎనర్జీ. సిసిఎల్ ఫుడ్ అండ్ బెవరేజెస్ పరిశ్రమలను సైతం వర్చువల్‌గా శిలాఫలకం ఆవిష్కరించి శంకు స్థాపన చేసారు. ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లా సర్వేపల్లిలో బయో ఇథనాల్ తయారీని క్రిబ్‌కో గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ నిర్మాణ పనులు నేటి నుంచి ప్రారంభమవుతున్నాయన్నారు. దీనికి రూ.610కోట్లు పెట్టుబడిని క్రిబ్‌కో పెడుతుంద న్నారు. దీని వలన రోజుకు 500 కీలో లీటర్లు బయోఇథనాల్ తయారీ అవుతుందన్నారు. ఉప ఉత్పత్తిగా ఏడాదికి 64వేలటన్నుల కార్బన్ దయాక్సైడ్, 4వేల టన్నుల డ్రైడ్ డిస్టిలరీ గ్రెయిన్స్ వస్తాయన్నారు. ఈ ఫ్యాక్టరీ ప్రారంభమమైతే 1000మంది ప్రత్యక్ష ఉద్యోగాలు లభిస్తాయన్నారు. విశ్వ సముద్ర బయో ఎనర్జీ లిమిటెడ్ పెడుతున్న ఇథనాల్ తయారీ కర్మాగారానికి శంకుస్థాపన చేసామన్నారు. దీనికి రూ.315 కోట్లు పెట్టుబడులు పెడుతున్నారన్నారు. 500మందికి ప్రత్యక్షంగా ఉద్యోగాలు లభిస్తాయ న్నారు, రోజుకు 200కిలో లీటర్లు బయో ఇథనాల్ తయారీఅవుతుందన్నారు. విరిగిన బియ్యం, రంగు మారిన బియ్యం, పాడై పోయిన బియ్యం నుంచి బయో ఇథనాల్‌ను తయారీ చేస్తారన్నారు. దీనివలన వరిసాగుదారులకు మంచి ప్రయోజనమన్నారు. అదే విధంగా మొక్క జొన్నను వినియోగించి రోజుకు మరో 160 డిస్టలరీ తయారీ బైప్రాడక్ట్‌గా డ్రైడ్ డిస్టిలరీస్ గ్రెయిన్స్‌ను ఉత్పత్తి చేస్తారన్నారు. తిరుపతి జిల్లా వరదాయి పాలెం కువ్వకొల్లి వద్ద కాంటినెంటల్ కాఫీ లిమిటెడ్ ఫుడ్, బెవరేజెస్ కంపెనీ వర్చువల్‌గా శంకుస్థాపన చేసినట్లు సిఎం జగన్ తెలిపారు. దీనికి రూ400 కోట్లు పెట్టుబడి అవుతుంద న్నారు. 400మందికి సంవత్స రానికి 400 టన్నుల ఎడిబుల్ ఆయిల్ ≫2



గురువారం వాషింగ్టన్‌లోని వైట్‌హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో ప్రధాని మోడీ

# శాంతి బాటలో భారత్, అమెరికా

## ప్రజాస్వామ్య పునాదులపైనే రెండు దేశాల నిర్మాణం

## అమెరికాలో నాకు దక్కిన గౌరవం అందరు భారతీయులది..

## మేం తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తుకు దారిదీపాలు: ప్రధాని మోడీ

## పేదరిక నిర్మూలన, ఆహార భద్రత, వాతావరణ మార్పులపై భారత్‌తో కలిసి పనిచేస్తా: బైడెన్

## ఉమ్మడి మీడియా గోష్ఠిలో ఉభయదేశాధి నేతలు

**వైట్‌హౌస్(అమెరికా), జూన్ 22:** ప్రజాప్రయోజనాలు కాపాడటమే లక్ష్యంగా భారత్, అమెరికా రెండుదేశాలు నిరంతర కృషిచేస్తున్నాయని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇరుదేశాల వ్యవస్థలు, సంస్థలు ప్రజాస్వామ్య పునాదులపై నిర్మించి ఉన్నాయని చెప్పారు. అమెరికాలో తనకు దక్కినగౌరవం 140 కోట్లమంది భారతీయులకు, నాలుగు మిలియన్ల భారతీయ అమెరికన్లకు లభించిన గౌరవమని మోడీ అన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న మోడీ వివిధ రాష్ట్రాల్లోపర్యటించి తిరిగి శ్వేతసౌధానికి చేరుకున్నారు. అమెరికా అధ్యక్ష దంపతులు ఘనస్వాగతం పలికారు. ఆయనకు గౌరవ సూచకంగా సైనికులు 19 రౌండ్లు గాలిలోకి కాల్పులుజరిపారు. అనంతరం ఇరువురు నేతలు సంయుక్తంగా మీడియా సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగామోడీ మాట్లాడుతూ మూడు దశాబ్దాలక్రితం సామాన్యుడిగా అమెరికా పర్యటనకు వచ్చానని గుర్తుచేసారు. ఆనాడు వైట్‌హౌస్‌ను బయటినుంచి చూసానని, ప్రధాని అయ్యాక పలుమార్లు అమెరికా పర్యటనకు వచ్చానని, తాజాగా పెద్ద ఎత్తున జననీరాజనాలతో తొలిసారి శ్వేతసౌధం ≫2



పవన్‌కల్యాణ్‌కు తమ సమస్యలపై దరఖాస్తులు సమర్పిస్తున్న విద్యార్థినులు

# అధికార దాహంతో వైఎస్సార్సీ అల్లర్ల కుట్ర

## జనసేన అధినేత పవన్ కల్యాణ్

**అమలాపురం, జూన్ 22, (ప్రభాతవార్త) :** జిల్లా పేరు మార్పు సందర్భంగా అమలాపురంలో తలెత్తిన అల్లర్లలో వైఎస్సార్సీదే కుట్ర అని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. వారాహి యాత్రలో భాగంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా అమలాపురంలో గురువారం పవన్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికార దాహంతో కులాల మధ్య చిచ్చు పెట్టారని వైఎస్సార్సీ పాతకులపై ధ్వజమెత్తారు. ముందుగా స్థానిక సత్యనారాయణ గార్డెన్లో గురువారం జరిగిన జనవాణి కార్యక్రమంలో ఆ అల్లర్లపై పెట్టిన పోలీసు కేసులపై కొందరు ఫిర్యాదు చేశారు. దీనిపై పవన్ కల్యాణ్ మాట్లాడారు. కోనసీమకు అంబేద్కర్ పేరు నామకరణం చేసే విషయంలో తలెత్తిన గోడవల్లో ఎంతో మంది అమాయకు ≫2

# రాష్ట్రాన్ని దోచుకుంటున్న గుజరాత్ సంస్థలు

## విజయ డెయిరీని పునరుద్ధరించకుండా అమూల్‌కు లీజ్ ఏమిటి?

## ఓడరేవులూ గుజరాత్ సంస్థలకే: గిడుగు ధ్వజం



విలేకరులతో మాట్లాడుతున్న పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

**చిత్తూరు, జూన్ 22 ప్రభాతవార్త:** గుజరాత్ రాష్ట్రంలోని సంస్థలు రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకొంటున్నాయని ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ధ్వజమెత్తారు. చిత్తూరులో గురువారం పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు విజయ డెయిరీని సొంతంగా పునరుద్ధరించకుండా గుజరాత్ రాష్ట్రానికి చెందిన ఆమూల్ సంస్థకు లీజుకు ఇవ్వడంలో ఉద్దేశమేమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలోని ఓడరేవులను గుజరాత్ సంస్థలకు ఇప్పటికే ప్రభుత్వం ధారదాత్తం చేసిందని ఆయన ఆరోపించారు.
సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గుజరాత్‌కు చెందిన పారిశ్రామిక వేత్త సూచన మేరకు ఒక రాజ్యసభ సభ్యత్వం కేటాయించడంతో సిఎం, బిజెకి మధ్య వున్న సంబంధం తెలుస్తోందన్నారు. దేశంలో బిజెపి ప్రభావం తగ్గుముఖం పట్టిందని ఈ విషయం కర్ణాటక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు తేల్చి చెప్పాయన్నారు. కొద్ది రోజుల్లో జరుగనున్న తెలంగాణ ఎన్నికల్లో సైతం అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టనున్నారన్నారు. గత నాలుగేళ్లుగా సిఎం వైఎస్ జగన్ మద్దతుతో రాజ్యసభలో పలు బిల్లులను ఆమోదించుకొన్న ప్రధాని మోడీ ఇప్పుడు ఎన్నికల సమయంలో దూరంపెట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగుసంవత్సరాలుగా దళితులు, మైనార్టీ వర్గాలమీద దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. మొన్నటికి మొన్న రేపల్లెలో 14 సంవత్సరాల బాలుడిపై గ్రామంలోని పెట్టుబడిదారులు సజీవ దహనం చేశారని ఆరోపించారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మృతి చెందిన బాలుడి కుటుంబ సభ్యులకు 50 వేల రూపాయల ఎక్స్‌గ్రేషియాతోపాటు కుటుంబసభ్యుల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రానికి పలు ప్రాజెక్టులు తీసుకురావడం జరిగిందని ఈ ప్రాజెక్టులను ప్రజల ఉపయో గర్థాం పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. చిత్తూరు ≫2

## కడప, తిరుపతి, మంగళగిరి, విశాఖపట్టణంలో

# క్రికెట్ అకాడెమీలు: సిఎం జగన్

**విజయవాడ, జూన్22, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో క్రికెట్ సహా ఇతర క్రీడల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు. "ఆడుదాం, ఆంధ్ర" పేరిట నిర్వహించనున్న క్రీడా సంబరాలపై క్యాంపు కార్యాలయంలో సిఎం జగన్ గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్టణంలో మరో అత్యాధునిక క్రికెట్ స్టేడియం దిశగా అడుగులు వేయాలన్నారు. ఇది సాకారం అయ్యాక ప్రస్తుతం విశాఖ పట్టణంలో ఉన్న వైఎస్సార్ స్టేడియంను, క్రీడలకు సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా తీర్చిదిద్దే దిశగా ముందడుగులు వేయాలన్నారు. ఈ ఆలోచనను ముందుకు తీసుకు వెళ్లాలని సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి చెన్నై సూపర్ కింగ్స్ ముందుకు వచ్చిందన్నారు. కడప, తిరుపతి, మంగళగిరి, విశాఖపట్టణంలో క్రికెట్ అకాడెమీల ఏర్పాటు దిశగా ముందుకు సాగాలన్నారు. కచ్చితంగా మన రాష్ట్రం నుంచి ఐపిఎల్ వంటి టోర్నమెంట్లుకు పంపేదిశలో ఒక క్రికెట్ టీమ్ సిద్ధం కావాలన్నారు. ఆడుదాం ఆంధ్ర గ్రామీణ క్రీడా పోటీలు మట్టిలో మాణిక్యాలు వంటి ఆటగాళ్లకు మంచి గుర్తింపు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో ఆయా సంప్రదాయ ఆటలతో పాటు జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న హాకీ, క్రికెట్, షెటిల్, కబడ్డీ ఆటల్లో సమర్థత ఉన్న ఆటగాళ్లు ఉన్నారన్నారు. కుస్తీపోటీలు, ఇతర వ్యక్తిగత ప్రతిభను కనబర్చే సాహస క్రీడాకారులున్నారన్నారు. వారందరిని గుర్తించి ప్రోత్సహించాలన్నారు. పోటీలకు వచ్చే క్రీడాకారులకు ≫2

# పోలవరం కాలువ తవ్వకాలపై హైకోర్టు విచారణ

**విజయవాడ, జూన్22, ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం కాలువ అక్రమ తవ్వకాలు జరిగాయనే ఆరోపణలపై హైకోర్టులో గురువారం విచారణ నిర్వహించారు. ఈ విచారణకు ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్, చీఫ ఇంజనీర్ నారాయణరెడ్డి కోర్టుకు హాజరయ్యారు. రూ.800కోట్లు అక్రమ మైనింగ్ జరిగిందంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, చీఫ్ ఇంజనీర్లను వ్యక్తిగతంగా హాజరు కావాలని గతంలో న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. హైకోర్టు ఆదేశాల మేరకు ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్, చీఫ్ ఇంజినీర్ నారాయణరెడ్డి నేడు న్యాయస్థానానికి వచ్చారు. పెద్ద ఎత్తున అక్రమ మైనింగ్ జరుగుతున్నప్పటికి సంబంధిఇత అధికారులు పట్టించుకోవడం లేదని పిటిషనర్ తరుపు న్యాయవాది పాలేటి మహేష్ హైకోర్టు దృష్టికి తీసుకుని వచ్చారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తదుపరి విచారణను హైకోర్టు మూడు వారాలకు వాయిదా వేసింది.



రైలు పట్టాలు విరిగిన దృశ్యం

# విరిగిన రైలుపట్టాలు

- బాపట్ల జిల్లా ఈపురుపాలెం రైల్వేస్టేషన్ వద్ద ఘటన
- సంఘమిత్ర సూపర్‌ఫాస్ట్ రైలుకు తప్పిన ప్రమాదం
- ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఎక్స్‌ప్రెస్‌కు ఎదురువెళ్లి ఆపిన స్థానికుడు హేమసుందర్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** సంఘమిత్ర సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు పెను ప్రమాదం తప్పింది. గురువారం ఉదయం 7గంటల సమయంలో బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపురుపలెం గ్రామంలో నివాసముండే 48 సంవత్సరాల వయస్సు గల గద్దె హేమ సుందర్ రైలు పట్టాల వైపు వెళ్లిన సమయంలో రైలు పట్టా విరిగినట్లు గమనించి వెంటనే అప్రమత్తమై ఆ ట్రాక్‌పై విజయవాడ వైపు నుండి రైళ్లు వస్తాయని గమనించిన అతను అటువైపు సుమారు అర కిలోమీటరు మేర పరిగెత్తుకుంటూ వెళ్లి విజయవాడ వైపు నుండి బెంగుళూరు వెళ్తున్న సంఘమిత్ర ఎక్స్ ≫2



ప్రమాదంనుంచి కాపాడిన గద్దె హేమసుందర్ బాబు

# మరో 9 చోట్ల జాబ్‌మేళా



వేదికపై మాట్లాడుతున్న ఎంపి విజయసాయి రెడ్డి

## ఎఎన్‌యుకు రూ.50లక్షలు ఎంపి నిధులు

## ఎంపి విజయసాయిరెడ్డి వెల్లడి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్22, ప్రభాతవార్త:** నేటియువత కమ్యూనికేషన్ స్కిల్స్‌ను అందిపుచ్చుకుంటే ఏరంగంలోనైనా రాణిస్తారని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో రెండు రోజుల మెగా జాబ్‌మేళాను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాబ్‌మేళాకు వచ్చిన అభ్యర్థులు ఇంటర్వ్యూల్లో అడిగే ప్రశ్నలకు ఎటువంటి బెరుకు లేకుండా ధైర్యంగా సమాధానాలు ఇవ్వాలని సూచించారు. ఇంటర్వ్యూలు చేసే వారిని మెప్పించేందుకు మీలో ఉన్న కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రదర్శించాలన్నారు. ఎక్కువ భాషలపై పట్టు సాధించాలని అప్పుడే ఎక్కడైనా రాణించవచ్చునన్నారు. ఉద్యోగాలు రాలేదని బాధపడకుండా మరొక సారి మీప్రయత్నాలను చేపట్టాల న్నారు. గతేడాది వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించి దాదాపు 40వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరో 9చోట్ల జాబ్‌మేళాలను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు.
దానిని స్ఫూర్తిగా తీసుకుని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆ ఒరవడిని కొనసాగిస్తూ జాబ్‌మేళాను నిర్వహించడం అభినందనీయం అన్నారు. వీసి రాజశేఖర్ పట్టుదలగల వ్యక్తి అని అనుకున్నది సాధించేందుకు నిరంతరం శ్రమిస్తాడని కొనియాడారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చాక వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను ఏర్పాటుచేసి లక్షల్లో ఉద్యోగాలు ఇచ్చారన్నారు. నాగార్జున యూనివర్సిటీలో ఏర్పాటుచేయనున్న ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మిషెన్ లెర్నింగ్, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో అధిక సంఖ్యలో ఉద్యోగాలు వస్తాయన్నారు. యూనివర్సిటీలో ఏర్పాటుచేయనున్న ఇంకుబేషన్ సెంటర్ అభివృద్ధికి ఎంపి నిధుల నుండి రూ.50లక్షలు మంజూరు చేస్తున్నట్లు విజయసాయిరెడ్డి ప్రకటించారు. వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లా డుతూ ఏఎన్‌యులో నిర్వహిస్తున్న జాబ్‌మేళాకు వర్సిటీ విద్యార్థులతో పాటు అనుబంధకళాశాలలు, రాష్ట్రంలోఎక్కడినుండైనా పాల్గొన వచ్చునన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి నాయ కత్వం సహకారంతో వర్సిటీలో ప్రపంచస్థాయి వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నామని వాటిని మరింత అభివృద్ధి చేసి గ్లోబల్ యూనివర్సిటీగా తీర్చిదిద్దుతా మన్నారు.

## జో బైడెన్ దంపతులకు వజ్రాల కానుకలు అందించిన ప్రధాని

వైట్‌హౌస్ విందులో బహూకరణ 2లో

## రావత్‌పై మండిపడిన హైకోర్టు

బెయిలబుల్ వారంటు జారీ 2లో

వార్త

రాజకీయంగా రూపొందించే పథకాలు చాలావరకు హాస్యాస్పదమైనవే.

-శామ్యూల్ జాన్సన్

# 'విద్యా' పాపంలో ఎవరిపాలెంత?

'చెట్టుకు మడికట్టి ఉందికదా! చెట్టు ఎలా ఎక్కుతారు? కాయలు ఎటుపోతాయి? అన్నట్లుగా ఉంది విద్యారంగం విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. చట్టాలు చేశాం, నిబంధనలు విధించాం, అధికారులను నియమించాం ఇక అక్రమాలకు అవకతవకలకు ఆస్కారమే లేదనుకొంటే ఎలా? ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతి, గుర్తింపు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు ఈ ప్రైవేట్ వ్యాపారానికి మరింత ప్రోత్సాహాన్ని ఇస్తుందని చెప్పక తప్పదు. తెలుగు రాష్ట్రాల్లో వేలాది ప్రైవేట్ పాఠశాలలు గుర్తింపు లేకుండా నడుస్తున్నాయని, పిల్లల భవిష్యత్‌తో ఆటలాడుకుంటున్నాయని ఎన్నోసార్లు ఫిర్యాదులు అందినా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఎలాంటి అనుమతి, గుర్తింపు లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చేర్చవద్దని పత్రికాప్రకటనలు ఇచ్చాం కదా, ఇంకేవరూ మోసపోరనుకుంటూ చేతులు ముడుచుకొని కూర్చోడం అత్యంత దురదృష్టకరం. ప్రైవేట్ విద్యావ్యాపారం విషయంలో అధికారులు ఎంత ఉదాసీనంగా బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారో జరిగిన, జరుగుతున్న సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి. ఎంతోకాలంగా ప్రభుత్వ గుర్తింపు లేకుండా కనీస వసతులు కల్పించకుండా ఎన్నో పాఠశాలలు తెలుగు రాష్ట్రాల్లో నిరాటంకంగా నడుస్తుండడం దక్షిణలతోనో, పైరవీలు, ఒత్తిళ్లతోనో అధికారగణం కళ్లుమూసుకుంటుందనే ఆరోపణలను కొట్టివేయలేం. కొత్త విద్యాసంవత్సరం ఆరంభమైంది. కనీసం ఈ యేడాది అయినా అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణలోనూ ప్రభుత్వాలు ఈ విషయంలో శ్రద్ధతీసుకొని గుర్తింపు, అనుమతి లేని పాఠశాలల్లో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కొన్ని పాఠశాలలకు ఐదోతరగతి వరకు అనుమతి ఉన్నా ఎనిమిది, పది తరగతుల వరకు బోధన చేస్తున్నారు. సమగ్రంగా రెండు రాష్ట్రాల్లో తనిఖీ చేయించి ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విద్యాబోధన ప్రామాణికాలకు ఆధారంగా, వాటికి గుర్తింపు ఇవ్వడమో, లేక వాటిని మూసివేయించడమో చేయాలి. అసలు ఈ గుర్తింపులేని పాఠశాలలు ఎవరికీ తెలియకుండా రహస్యంగా ఏమీ నడవడంలేదు. వాటి యాజమాన్యాలు పెద్ద పెద్ద బోర్డులు, కరపత్రాలు, ప్రకటనలతో పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటున్నాయి. ఇదంతా విద్యాశాఖ అధికారులకు తెలియకుండా జరుగుతుందని అనుకోలేం. ఇలా అక్రమంగా నడిచే పాఠశాలలు తనిఖీలకు వివిధ స్థాయిల్లో ఎందరో అధికారులు ఉన్నారు. ఈ పాఠశాలలు అధికార యంత్రాంగం వెళ్లలేనంత దూరంలో మారుమూల గ్రామాల్లో లేవు. నగరాలు, పట్టణాల్లో, చివరకు గ్రామాలకు సైతం విస్తరించి పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. అంతెందుకు మంత్రులు, ముఖ్యమంత్రితోపాటు ఉన్నతాధికారులు అందరూ ఉండే హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాల్లో వెయ్యికిపైగా గుర్తింపు లేని పాఠశాలలు ఉన్నట్లు చెప్తున్నారు. ఈ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు లక్షలాది మంది విద్యార్థులు చదువుతున్నారు. విద్యాసంవత్సరం ఆరంభమైన రెండు, మూడు నెలల తర్వాత గుర్తింపు లేని పాఠశాలల్లో పిల్లలను చదివించవద్దని ప్రకటనలు ఇస్తున్నారు. కానీ ఈ ప్రకటనలు విద్యార్థుల తల్లిదండ్రులను గందరగోళంలో పడేస్తున్నాయి. ఆ పిల్లల భవిష్యత్ ఏంకావాలి? ఆ పాఠశాలలు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికేట్ ఇచ్చినా అవి చెల్లవు. ఆ పరిస్థితుల్లో తల్లిదండ్రులు ఏం చేయాలి? విద్యాసంవత్సరం ఆరంభమైన రెండు, మూడు నెలల తర్వాత అలాంటి ప్రకటనలు ఇవ్వడంలోని ఆంతర్యమేమిటి? పోనీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించుదామనుకుంటే వాటి పరిస్థితి ఎలా ఉందో వేరే చెప్పక్కర్లేదు. మధ్యాహ్న భోజనం పెడతాం, ఉచితంగా పుస్తకాలు ఇస్తాం, ఫీజులు అక్కర్లేదంటూ ఎన్నో ఆశలు చూపినా పేదలు సైతం ఆ వైపు కన్నెత్తి చూడడం లేదు. రోజూ కూలి చేసేవారు సైతం అప్పోసప్పో చేసి తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లోనే చేరుస్తున్నారే తప్ప సర్కారు బడులవైపు పోవడం లేదు. ఏ అవకాశం లేనివారు మరో దారిలేని వారు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేరుస్తున్నారు. దీనికితగ్గట్టు ప్రభుత్వ పాఠశాలల్లో మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్లు లాంటివి లేవు. ఎన్నో పాఠశాలలకు ప్రహరీగోడలు లేవు. క్రీడామైదానాల సంగతి చెప్పక్కర్లేదు. కనీస వసతులు లేని ప్రైవేట్ పాఠశాలల గుర్తింపులు రద్దు చేస్తామని ప్రకటనలు ఇచ్చే ప్రభుత్వ పెద్దలు, ప్రభుత్వరంగంలో నడుస్తున్న పాఠశాలల్లో నిబంధనలు పాటించకుండా ఇతరులు పాటించాల్సిందేనని ఆదేశించే నైతిక హక్కు ఎలా ఉంటుంది? అలాని ప్రభుత్వరంగంలో విద్యావిభాగానికి నిధులు వెచ్చించడం లేదని చెప్పడం లేదు. యేటా వేలాది కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారు. వీటికితోడు కేంద్రప్రభుత్వం మరెన్నో నిధులు సమకూరుస్తున్నది. అందరికి విద్య అన్నది జాతీయ లక్ష్యం. ఇందుకోసం సర్వశిక్ష అభియాన్ లాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టారు. పెద్దఎత్తున నిధులు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు రావడం లేదు. మొత్తం మీద ప్రభుత్వరంగంలో నాణ్యమైన విద్య రోజురోజుకు పేదలకు దూరమైపోతున్నది. లక్ష్మీప్రసన్నులకు మాత్రమే సరస్వతీ కటాక్షం లభిస్తున్నది. స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా పరిస్థితుల్లో మార్పురాకపోవడం దురదృష్టకరం. ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి. మంచి అయినా, చెడు అయినా దాన్ని చేసినవారు, చేయించినవారు, ప్రోత్సహించినవారు చేస్తుంటే చూస్తూ మౌనంగా ఉన్నవారు అందరూ భాగస్వాములే. మంచిపని అయితే పుణ్యాన్ని, చెడ్డపని అయితే పాపాన్ని అంతాకలిసి పంచుకోవాల్సిందే.

ఒక జాతిని అది ఉన్న స్థితి నుంచి, అది ఉండవలసిన స్థితికి మార్చేందుకు పోరాడేవారే నిజమైన రాజనీతిజ్ఞులు.



డబ్ల్యు.ఆర్. ఆల్జర్

అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతి శాస్త్రం.



ఐజక్ గోల్డ్‌బర్గ్

## ప్రజావాక్కు

### ముద్రగడ రాజకీయాల్లో ఉన్నారా?

ముద్రగడ పద్మనాభం గారు జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను తప్పుపడుతూ బహిరంగ లేఖ రాయడం సబబు కాదు. రాజకీయాల్లో దూషణలపర్వం ఎప్పటినుంచో కొనసాగుతున్న వైనం ముద్రగడగారికి తెలియదా? వైకాపా నేతలు పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు నిత్యం చేస్తున్నారు. వాటిపై ముద్రగడఏనాడైనా స్పందించారా? కాపులకోసం పోరాడుతున్నానని చెప్పిన ముద్రగడ గత నాలుగు సంవత్సరాలుగా కాపుల సమస్యలపై ఏనాడైనా స్పందించారా? కాపుల రిజర్వేషన్స్‌పై ఎందుకు మౌనంగా ఉంటున్నారు? మీ రహస్య ఎజెండా ఏమిటి? మీ రాజకీయాలకు కాపు కులాన్ని వాడుకోవడం దుర్మార్గం కాదా? ముద్రగడ అతితెలివిమాని తనవైఖరిని సమీక్షించుకోవాలి. అంత నిఖార్సయిన పెద్ద మనిషి అయితే సొంతంగా పార్టీ పెట్టి విమర్శలకు దిగాలి. సంకుచిత చౌకబారు ఆలోచనలతో ఉన్న గౌరవం పోగొట్టుకుంటున్న వైనం ముద్రగడ గుర్తెరగాలి. కుల రాజకీయాలకు కాలం చెల్లింది. ప్రజలు నేతల ముసుగు రాజకీయాలను గమనిస్తున్నారు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### యువతకు ఉపాధి కల్పించండి!

ఏ రాజకీయ పార్టీ అయినా హామీలు ఇచ్చేముందు దేశ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, అన్ని కోణాల్లో ఆలోచించి ఒక నిర్ణయం తీసుకోవాలి. ఇచ్చే హామీలు ఆచరణ యోగ్యమా? కాదా? అందుకు తగిన వనరులున్నాయా? ప్రత్యామ్నాయమార్గాలుఏమిటి? తదితర అంశాలను నిపుణులతో చర్చించి హామీలివ్వాలి. అంతేకాని తమ స్వార్థం కోసం ఉచితపథకాలు ప్రకటించి దేశాన్నిఅప్పుల ఊబిలోకి నెట్టేయ్యడం భావ్యంకాదు. ఉచితాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వస్తే, ఆతరువాత దేశ ఆర్థిక పరిస్థితి, దేశ భవిష్యత్తును కాపాడేదెవరు? నేతలందరూ బాగా ఆలోచించి యువతకు ఉపాధి కల్పించడంలో శ్రద్ధ చూపాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### భవిష్యత్తు అంధకారమే!

రాష్ట్రాభివృద్ధి, తలసరి ఆదాయం గణనీయంగా పెరిగాయని పాలకులు చేస్తున్న వాదనలో నిజం లేదు. వివిధ కారణాలతో పరిశ్రమలు మూతబడుతున్నాయి. కొత్తగా పరిశ్రమలు రావడం లేదు. ఉపాధికోసంప్రజలు గతంలో ఎన్నడూలేనివిధంగా ఇతర రాష్ట్రాలకుతరలి వెళుతున్నారు. కనీసం పెట్టిన పెట్టుబడులు రాక రైతులు రుణాల ఊబిలో కూరుకుపోతున్నారు. పెరిగిన ధరలతో మధ్యతరగతి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.

-ఎన్.రఘురామ్, హైదరాబాద్

### మీకు చిత్తశుద్ధి లేదు!

అమరావతే రాజధాని అని రాష్ట్ర, కేంద్ర బిజెపి నేతలు చిలక పలుకులు పలుకుతున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఒక క్రమ పద్ధతిలో అమరావతిని విధ్వంసం చేస్తుంటే వినోదం చూస్తున్నారు? రాష్ట్ర పాలకులు కేంద్రానికి చెప్పే నిర్ణయం చేశాం అంటున్నారు. గత ప్రభుత్వంలో బిజెపి కూడా భాగస్వామ్య పార్టీగా అధికారం పంచుకున్నారు. అమరావతి బృహత్తర ప్రణాళికకు అప్పటి కేబినెట్ ఆమోదంతెలిపింది. ఆ బృహత్తర ప్రణాళిక అమలు చేయించవలసిన బాధ్యత కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిదికాదా? కేంద్రప్రభుత్వ కార్యాలయాలకు సంస్థలకు అమరావతిలో భూములు కేటాయించినా నిర్మాణాలు ఎందుకు చేపట్టలేదు. ఈ దుస్థితికి అమరావతి రాజధానిగా భూమిపూజ చేసిన ప్రధాని సిగ్గుపడాలి. మీ దొంగ నాటకాలు రాష్ట్ర ప్రజలు గమనిస్తూనే ఉన్నారు. మీకు ఇక్కడ ఒక్క శాతం ఓట్లు కూడా రాని పరిస్థితి ఉంది. ఇదే నిజం.

-జి.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### మంటల్లో మణిపూర్

మణిపూర్‌లో నిత్యావసరాలధరలు ఆకాశాన్ని అంటడంతో ప్రజలు అల్లాడిపోతున్నారు. దేశమంతటా ఉన్న ఎండలకు తోడు, అక్కడ అల్లర్ల వల్ల ప్రజలు వీధుల్లోకి రాలేక, ఇళ్లల్లో ఉండలేక మాడిపోతున్నారు. నిత్యావసరాల ధరలు ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. గ్యాస్ సిలిండర్, పెట్రోల్, కూరగాయలు, మాంసం, చేపల ధరలు ఆకాశానంటుతున్నాయి. జరుగుతున్న ఘటనలు చూస్తుంటే అసలు మణిపూర్‌లో ప్రజాప్రభుత్వం ఉందా అన్న ప్రశ్న ఇప్పుడు తలెత్తుతోంది. ఆందోళనకారులను చర్చలకు పిలిచి సముదాయించే ప్రయత్నం జరగడం లేదు. కుకీలకు సాయంగా నాగా తీవ్రవాదులు కూడా ఆందోళనల్లో పాల్గొంటున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తేనే ఈ పరిస్థితులు అదుపులోకి వస్తాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### సంక్షేమ హాస్టల్లో సీట్లు

తెలంగాణరాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీబిసి వికలాంగులసంక్షేమ హాస్టల్లో కొన్ని హాస్టల్లో సీట్లు చాలా మిగిలి ఉంటున్నాయి. విద్యార్థులు హాస్టల్లో చేరడంలేదు. వాటిని మినీ గురుకులాలుగా తీర్చిదిద్దాలి. హాస్టల్లో విద్యార్థులు ఉండడానికి తగిన సౌకర్యాలు మెరుగుపరచాలి. మేను ప్రకారం ప్రతిరోజు వంటలు వడ్డించాలి. ఉదయం, సాయంత్రం విద్యార్థులకు ట్యూటర్‌ల చేత ట్యూషన్ చెప్పించాలి. పాఠశాలలకు దూర ప్రాంతాల నుండి వచ్చిపోయే విద్యార్థులకు హాస్టల్లో తప్పనిసరిగా వసతి కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అడవి బిడ్డలకు దక్కని న్యాయం!

**పోడుపట్టాల ఎంపికలో రాజకీయ జోక్యాన్ని నివారించాలి. పోడు సేద్యం చేసుకొంటున్న రైతులను ఇబ్బందులు పెట్టకుండా ఫారెస్టు వారికి ఖచ్చితమైన ఆదేశాలివ్వాలి. పట్టాలతో నిమిత్తం లేకుండా సేద్యంలో ఉన్న పోడు రైతులందరికీ రైతుబంధు, బ్యాంకురుణాలు, పంట నష్టపరిహారం లాంటి సదుపాయాలను వర్తింపచేయాలి. ఇష్టానుసారంగా కొద్ది మందికి పట్టాలిచ్చి మెజారిటీ పోడు రైతులకు అన్యాయం చేయడాన్ని అన్నివర్గాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలి.**



గౌని ఐలయ్య

అటవీ హక్కుల చట్టం ప్రకారం 2005 నాటికి పోడు సేద్యం చేస్తున్న రైతులందరికీ పట్టా హక్కులు కల్పించాల్సి ఉండగా కొద్ది మందికి మాత్రమే తూతూ మంత్రంగా పట్టాలిచ్చి గత పాలకులు చేతులు దులుపుకొన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి పోడు రైతులకు జరిగిన అన్యాయాన్ని సరిచేస్తామని 2014 జూన్ 2 తెలంగాణ ఆవిర్భావం నాటికి పోడు సేద్యం చేసుకొంటున్న వారందరికీ పట్టాలిస్తామని హామీ ఇచ్చారు. ప్రతి ఎన్నికల సందర్భంగా పోడు రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, త్వరలోనే పోడు సమస్యను పరిష్కరిస్తామని ప్రకటనలు చేశారు. పోడు రైతులకిచ్చిన మాటను నిలబెట్టుకోకపోగా గత పాలకులను తలదన్నే విధంగా పోడు రైతులను ఇబ్బందులకు గురిచేశారు. ఫారెస్టువారిని ఉసిగొలిపి ఆదివాసీల పోడు భూములలో కందకాలు తవ్వటం, పంటబోర్లను, కరెంటు లైన్లను పీకేయడం, వారి పంటలను యంత్రాలతో ధ్వంసం చేయడం, వారిని బలవంతంగా భూముల నుండి వెళ్లగొట్టి ఆ భూములలో హరితహారం మొక్కలు పెట్టించడం లాంటి విధ్వంసకర చర్యలకు పాల్పడ్డారు. ఒకవైపు పట్టాలిస్తామంటూనే వేలాది ఎకరాల సాగు భూములను ఫారెస్టు వారు గుంజుకొన్నారు. జీవనాధారాన్ని కోల్పోయిన అనేకమంది ఆదివాసీ పోడు రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. తెలంగాణలో ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల పరిధిలో పోడు రైతుల పరిస్థితి జీవన్మరణ సమస్యగా మారింది. దీనిపై పోడు రైతులు, విప్లవ సంస్థలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేసిన ఫలితంగా ఇరకాటంలో పడిన రాష్ట్ర ప్రభుత్వం 2021 నవంబర్ 8 నుండి పోడు రైతుల నుండి అప్లికేషన్లు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం పెట్టిన నెల రోజుల వ్యవధిలో రాష్ట్రవ్యాప్తంగా 2845గ్రామాల నుండి 4లక్షల 14వేల 353 మందిపోడు రైతులు 12లక్షల 46వేల 846 ఎకరాల పోడు భూమిపై పట్టా హక్కుల కోసం అప్లికేషన్లు పెట్టుకొన్నారు. దరఖాస్తుల స్వీకరణ తర్వాత వాటిని మూలనపడేసి పోడురైతులపై దమనకాండను యధావిధిగా కొనసాగించారు. దీనిపై ఇప్పటిదాకా తేల్చకుండా పరిస్థితి తీవ్రరూపం దాల్చినప్పుడు చల్లబరచడానికి ఇదిగో ఇస్తాం, అదిగో ఇస్తాం అంటూ ముహూర్తాలు పెడుతూ సాగదీశారు. ఈ సంవత్సరం ఫిబ్రవరిలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా 11.50 లక్షల ఎకరాలకు పోడు పట్టాలిస్తామని అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటించారు. ఆ సందర్భంగా ఇకనుండి అడవి నరకబోమని లబ్దిదారులు, ప్రజాప్రతినిధులు రాతపూర్వకంగా హామీ ఇవ్వాలని కూడా మాట్లాడారు. అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ఎప్పుడెప్పుడు అమలులోకి వస్తుందా పోడు రైతులు కళ్లల్లో ఒత్తులు వేసుకొని ఎదురు చూస్తుండగా తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఇప్పుడు ఎన్నికల కోసం ప్రకటిస్తున్న తాయిలాలలో భాగంగా జూన్ 24 నుండి 30 వరకు పోడుపట్టాలు పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఇప్పటిదాకా ఊరించి ఉసూరు మనిపించినట్లుగా అదికూడా ఒక లక్షా 55వేల393 మందికి నాలుగు లక్షల 93 ఎకరాల భూమికి మాత్రమే పట్టాలిస్తామని చెపుతున్నారు. దీనివలన అప్లికేషన్లు పెట్టుకొన్నవారిలో ఒకవంతు మందికి



పట్టాలు లభిస్తే రెండొంతుల మందికి పట్టాలు రాని పరిస్థితి ఏర్పడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం పోడు రైతుల నుండి పట్టాల కోసం దరఖాస్తులు తీసుకొన్న తర్వాత కూడా పోడు రైతులపై ఫారెస్టు వారి దాడులు ఆగలేదు. దరఖాస్తులు పెట్టుకొన్న వారి భూములలో కూడా కందకాలు తవ్వి, పైర్ల విధ్వంసానికి పాల్పడ్డారు. ఇప్పుడు కొద్దిమందికి పట్టాలిచ్చిన తర్వాత మిగిలిన 8,46,000 ఎకరాల్లో సేద్యం చేసుకొంటున్న పోడు రైతుల భవిష్యత్తు అగమ్యగోచరంగా మారనున్నది. పట్టాల ప్రక్రియ నడుస్తున్నందున కొంత కాలం తర్వాత ఫారెస్టు అధికారులు ఇక నుండి వారిని భూముల దరిదాపులకు రానివ్వకుండా తరుముతారనటంలో సందేహం లేదు. పోడు జీవనాధారంగా బతుకుతున్న వీరికి భరోసా ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికుంది. కానీ వీరిని ఏనాడు పట్టించుకొన్న పాపానపోలేదు. అప్పుడప్పుడు ఊరడింపు మాటలు తప్ప ఇప్పటిదాకా చేసిందేమీ లేదు. చెపుతున్న మాటలకు చేస్తున్న పనులకు పొంతన ఉండటం లేదు. అటవీ హక్కుల చట్టాన్ని పక్కన పెట్టిపోడు భూములపై పూటకో మాట మాట్లాడుతున్నారు. పట్టాలిచ్చినా అటవీభూములపై ఫలసాయం అనుభవించడం తప్ప వారికి ఎలాంటి హక్కులు ఉండబోవని, ఆ భూములపై ప్రభుత్వానికే అన్ని హక్కులుంటాయని మాట్లాడుతున్నారు. పట్టాలు పొందడానికి అటవీ హక్కుల చట్టం నిర్దేశించిన మార్గదర్శకాలను నిబంధనలను పక్కన పెట్టి ఫారెస్టు శాఖవారికి అధికారాలు కట్టబెట్టారు. అటవీహక్కుల గుర్తింపు చట్టంలో ఎక్కడా అవకాశం లేకపోయినా తమ పార్టీ ప్రజాప్రతినిధుల పట్టాల పంపిణీలో స్థానం కల్పించారు. దీని వలన పోడు పట్టాల ఎంపికలో రాజకీయ జోక్యానికి అవకాశం కలిగింది. గ్రామాలలో అధికార పార్టీ కార్యకర్తలు పోడు రైతులను భయపెట్టి లొంగదీసుకోవడం, ప్రలోభాలకు గురిచేయడంతోపాటు పట్టాలిప్పిస్తామని వారివద్ద చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు. అటవీ హక్కుల చట్టం నిర్దేశించిన నిబంధనలను ప్రభుత్వం పాటించడం లేదు. చట్టంప్రకారం పట్టాలిస్తున్న వారి లిస్టును గ్రామసభ ముందు పెట్టడం, తిరస్కరించిన వారి క్లెయిమ్‌లను దరఖాస్తుదారులకు తెలియచేయడం లాంటివేమీ అధికారులు చేయడం లేదు. ప్రభుత్వ ఆదేశాల వల్లనే వారు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున పట్టాలు రాని వారిని ఊరడించడానికి ఇది మొదటి దఫా మాత్రమేనని మిగతా వాటికి కూడా తర్వాత పట్టాలిస్తామని నమ్మబలుకుతున్నారు. ఈ మాటల్లో ఎంతమాత్రం నిజాయితీ లేదు. అసలు గిరిజనులకు, ఆదివాసీలకున్న రాజ్యాంగ రక్షణలను, హక్కులను కూడా ఆయన గుర్తించ నిరాకరిస్తున్నారు. మొదటి నుండి పోడు రైతులు, కౌలు రైతుల ఎడల ప్రభుత్వపెద్దలు వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్నారు. వారిని రైతులుగా గుర్తించడానికే ఆయన సిద్ధంగా లేరు. రాష్ట్రంలో పోడు వ్యవసాయం గణనీయమైన సంఖ్యలో సాగుతుందనేది వాస్తవం. పోడు పట్టాల కోసం దరఖాస్తులే దానికి నిదర్శనం. అది నిన్నమొన్న ప్రారంభమైనదికాదు. ఆదివాసీల జీవన విధానంలో అదొకభాగం. దానిని ప్రభుత్వం గుర్తించాలి. పోడు రైతులపై జాలి చూపి కొందరికి పట్టాలివ్వడం సమస్యకు పరిష్కారం చూపదు. పోడువ్యవసాయాన్ని గుర్తించి దానికి రక్షణ, చట్టబద్ధత కల్పించాల్సిన అవసరం ఉంది. జీవనాధారంగా పోడు వ్యవసాయం చేస్తున్న వారందరికీ పట్టా హక్కులు కల్పించాలి. కెసిఆర్ ప్రభుత్వం పోడు రైతుల పట్టాల విషయంలో పారదర్శకత పాటించాలి. పోడుపట్టాల ఎంపికలో రాజకీయ జోక్యాన్ని నివారించాలి. పోడు సేద్యం చేసుకొంటున్న రైతులను ఇబ్బందులు పెట్టకుండా ఫారెస్టు వారికి ఖచ్చితమైన ఆదేశాలివ్వాలి. పట్టాలతో నిమిత్తం లేకుండా సేద్యంలో ఉన్న పోడు రైతులందరికీ రైతుబంధు, బ్యాంకురుణాలు, పంట నష్టపరిహారం లాంటి సదుపాయాలను వర్తింపచేయాలి. ఇష్టానుసారంగా కొద్ది మందికి పట్టాలిచ్చి మెజారిటీ పోడు రైతులకు అన్యాయం చేయడాన్ని అన్నివర్గాల ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలి. ●

# పతకాల పంట తగ్గిన మన 'ఆటలు'

బుర్ర మధుసూదన్ రెడ్డి

జూన్ 23, 1894న కెనడా, ఆస్ట్రియా, యుకె, బెల్జియం, గ్రీస్, పోర్చుగల్, స్విట్జర్లాండ్, ఉరుగ్వే, వెనిజులా అనబడే తొమ్మిది దేశాల నేషనల్ ఒలింపిక్ కమిటీ సారథ్యంలో అంతర్జాతీయ ఒలింపిక్ దినోత్సవం నిర్వహించడం ప్రారంభించారు. వయసు, కులమతాలు, ప్రాంతాలు, లింగ భేదాలు లేకుండా క్రీడల పట్ల ఆసక్తిని, అభిరుచుని పెంపొందించే సదుద్దేశ్యంతో ప్రతియేటా 23 జూన్ రోజున ప్రపంచ దేశాలన్నీ ఒలింపిక్ దినోత్సవాన్ని పాటించడం జరుగుతున్నది. ప్రతి ఒక్కరు క్రీడల ప్రాముఖ్యతను గ్రహించి శారీరక, మానసిక వికాసం కోసం దైనందిన జీవితంలో అవుట్‌డోర్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ పట్ల ఆసక్తి చూపాలి. శారీరక చురుకుదనం, మానసిక దృఢత్వం వేటలో క్రీడలకు కొంత చోటు ఇవ్వడం ద్వారా వ్యాధి నిరోధకశక్తిని పోగు చేసుకోవాలి. అంతర్జాతీయ ఒలింపిక్‌కమిటీ, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఒలింపిక్ దినం-2023 నినాదంగా 'లెటజ్ మువ్' అంశాన్ని తీసుకొని కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. క్రీడల ద్వారా అంతర్జాతీయ సమైక్యత, మానవాళి ఏకీకరణ, శారీరక క్రియాశీలత, మానసిక పటుత్వం సాధించేవేదికల్లో క్రీడలు అతి ముఖ్యమైనవని గమనించాలి. అంతర్జాతీయ ఆధునిక ఒలింపిక్ కమిటీ తొలి అధ్యక్షుడు 'చార్లెస్ పెరీ డి ఫ్రైడీ'ని నియమించడంతో ఆయనను 'ఆధునిక ఒలింపిక్ క్రీడల పితామహుడి'గా పిలుస్తున్నాం. అంతర్జాతీయ క్రీడా సంబరంగా స్ఫూర్తిని కలిగించే ప్రయత్నంలో భాగంగా 23 జూన్ 1987 నుంచి 150 దేశాల జాతీయ ఒలింపిక్ కమిటీలకు చెందిన పురుష, మహిళ, పిల్లల్ని ఒక చోటికి చేర్చే వేదికగా ప్రతి యేటా అంతర్జాతీయ ఒలింపిక్ దినం సందర్భంగా 'ఒలింపిక్ డే రన్' నిర్వహించుట ఆనవాయితీగా వస్తున్నది. అంతర్జాతీయ ఒలింపిక్ దినం వేదికగా క్రీడా, సాంస్కృతిక వేడుకలతోపాటుగా సెమినార్లు నిర్వహించడం జరుగుతుంది. ఒలింపిక్ డే నినాదాలుగా క్రియాశీలత, నేర్చుకోవడం, కనుగొనుట, అనుబడే మూడు ముఖ్య అంశాలు చేర్చబడ్డాయి. క్రియాశీలతలో శారీరక పటుత్వం కలుగుతుంది. నేర్చుకోవడంలో అనే అంశంలో మానవీయత, అంటువ్యాధుల కట్టడి, విద్య, మానవ అక్రమ రవాణా, మహిళా సాధికారత, ఆరోగ్య పరిరక్షణ, పర్యావరణ పరిరక్షణ, శాంతిస్థాపన, సమాజాభివృద్ధి,




స్నేహవిస్తరణ, మానవాళిని గౌరవించడం అనే భావనలు ఇమిడి ఉంటాయి. కనుగొనడం అనే అంశంలో భాగంగా క్రీడా వ్యాప్తికి కంకణబద్ధులు కావడం, లింగ వివక్షకు తావులేకుండా చూసుకోవడం, అన్ని వయసులు వర్గాల వారిని ప్రోత్సహించడం లాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అమెరికాలో 60-5శాతం(దాదాపు 160 మిలియన్లు) ప్రజలు స్థులకాయ సమస్యలతో బాధపడుతున్నారు. సబ్‌సహారా ఆఫ్రికన్ ప్రాంతంలో 237 మిలియన్ల ప్రజలు పోషకాహార లోపంతో నరకం అనుభవిస్తున్నారు. ఒలింపిక్ డే వేదికలో క్రీడలు మాత్రమే కాకుండా సామాజికాభివృద్ధి అంశాలు కూడా చర్చించడం జరుగుతుంది. రెండవ ప్రపంచ యుద్ధం కారణంగా 1940, 1944లో ఒలింపిక్ క్రీడలు నిర్వహించలేదు. 1900 పారిస్ ఒలింపిక్స్ నుంచి ఇండియా ఒలింపిక్ క్రీడల్లో పాలుపంచుకుంటూ అథ్లెటిక్స్‌లో ఏకైక క్రీడాకారుడు నార్మన్ ప్రిచ్చర్డ్ ఆసియాలోనే తొలిసారి రెండు వెండి పతకాలు గెలవడం జరిగింది. ఇప్పటి వరకు భారత క్రీడాకారులు 9 బంగారు, 7 వెండి, 12 రజత పతకాలు గెలవడం జరిగింది. 1920 నుంచి సమ్మర్ ఒలింపిక్స్, 1964 నుంచి వింటర్ ఒలింపిక్ క్రీడల్లో భారత జట్టు పాల్గొంటున్నాయి. సర్ దొరాబ్జీ టాటా చొరవతో 1923-24లో ఏర్పడిన ఇండియన్ ఒలింపిక్ కమిటీ నేతృత్వంలో 140 కోట్లకుపైగా దేశ జనాభా కలిగి ఉన్నప్పటికీ గత శతాబ్దకాలంలో 35 ఒలింపిక్ పతకాలు మాత్రమే గెలవడం అత్యంత విచారకరం. అదే క్రమంలో 33.3 కోట్ల జనాభా మాత్రమే కలిగిన అమెరికా 2,633 ఒలింపిక్ పతకాలు గెలుపొందడం గమనించాలి. 2048లో భారతదేశం ఒలింపిక్, పారా ఒలింపిక్ క్రీడలు నిర్వహించేందుకు సంసిద్ధతను వ్యక్తం చేస్తూ తన గట్టి ప్రయత్నాలను ప్రారంభించింది. మనదేశంలో 34 రాష్ట్ర ఒలింపిక్ సంఘాలు, రైల్వే, సర్వీసెస్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డులు ఉన్నాయి. ప్రస్తుతం 38 జాతీయ క్రీడా ఫెడరేషన్లు సభ్యులుగా ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ పనిచేస్తున్నది. రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ పరిధిలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్లు చురుకైన బాధ్యతలు నిర్వహిస్తున్నాయి. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన ఇండియాలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం, వసతుల లేమి, మౌలిక వనరుల కొరత, ప్రోత్సాహం కొరవడడం, మితిమీరిన రాజకీయ జోక్యంలాంటి కారణాలతో ఒలింపిక్స్‌లో పూర్తిజట్లు పాల్గొంటున్నప్పటికీ పతకాల పంట పండకపోవడం అత్యంత బాధాకరం. ప్రపంచంలోనే అతిపెద్ద యువశక్తి కలిగిన యంగ్ఇండియాలో యువత క్రీడలపట్ల ఆసక్తి కనబర్చి అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరుకుందాం. ఈలక్ష్యంతో ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ భారతదేశ కీర్తిని, క్రీడా వేదికల మీద ఇనుమడింప చేయాలి. ●

# మణిపూర్‌లో క్షీణిస్తున్న శాంతిభద్రతలు!

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

మైయితీ, కుకీ తెగల మధ్య ప్రభుత్వం రగిల్చిన కారుచిచ్చు నేడు మణిపూర్‌ను నిలువునా అగ్నిగుండంగా మార్చివేసింది. ఇప్పటికే 50 రోజులు గడుస్తున్నా విద్వేషపు మంటలు చల్లారడం లేదు. ఆర్మీ ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, అసాం రైఫుల్స్ దళాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నా సాధారణ శాంతియుత పరిస్థితి నెలకొనలేదు. కాగా రోజురోజుకీ అక్కడ హింసాకాండతో పరిస్థితులు మరింతగా దిగజారిపోతున్నాయి. ఇప్పటికే కేంద్ర విదేశాంగ శాఖ సహాయమంత్రి రాజ్‌కుమార్ రంజన్ సింగ్ ఇంటికి నిప్పు పెట్టారు. ఇద్దరు ఎమ్మెల్యేల ఇళ్లను కూడా దుండగులు తగలబెట్టారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు వీరేంద్ర సింగ్ కేబినెట్లో రెండవ ర్యాంక్‌గా ఉన్న వ్యక్తి. ఆయన ఇంటికి కూడా విధ్వంసకారులు నిప్పుపెట్టే ప్రయత్నం చేశారు. మణిపూర్‌లో శాంతిభద్రతలు ఎంతగా క్షీణించాయో ఈ సంఘటనలు రుజువు చేస్తున్నాయి. ప్రభుత్వ అంచనాల ప్రకారం ఈ మతం మారణహోమంలో ఇంతవరకు 120 మంది దివంగతులయ్యారు. నాలుగువేలకుపైగా నివాస ప్రాంతాలు అగ్నికి ఆహుతయ్యాయి. 60వేల మందికి గూడు చెదిరింది. ఏ క్షణాల్లో ఏమూల నుండి ఎలా దాడి జరుగుతుందోనని ప్రాణభయంతో ప్రజలు బిక్కుబిక్కుమంటున్నారు. బతుకుజీవుడా అంటూ వేలాది మంది గిరిజనులు పొరుగు రాష్ట్రాలకు తలదాచుకునేందుకు శరణార్థులుగా, ప్రాణభయంతో వలసపోతున్నారు. తిండిగింజలు, కనీస నిత్యవసర వస్తువులు బజారులో దొరకడం లేదు. ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. వైద్యసేవలు అందక అనేక మంది ప్రాణాలు కోల్పోవడం నిత్యకృత్యం అయింది. ప్రధాని చెప్పే డబుల్ ఇంజన్ ప్రభుత్వాలు వస్తే జరిగేది వికాస్ కాదు విధ్వంసమే అనడానికి మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండే ఒక ఉదంతంగా చెప్పుకోవచ్చు. మణిపూర్ సంక్షోభానికి ఒక పరిష్కార మార్గం చూపండని కేంద్రాన్ని కోరేందుకు ఆ రాష్ట్రం నుంచి వెళ్లిన ప్రతిపక్షాల నేతల బృందం ఢిల్లీలో పది రోజులుగా పడిగాపులు కాస్తున్నా ప్రధాన మంత్రి అపాయింట్మెంట్ వారికి దొరకలేదు. మణిపూర్‌మంటల్లో భగభగా మండుతూ ఉంటే దానికిపరిష్కారం చూపకుండా ప్రధాని ఎన్నికల ప్రచారంలో తలమునకలై వారిని పట్టించుకోలేదు. ఇప్పటికే ఈ మారణకాండ గృహదహనాలతో 50 రోజులుగా మండిపోతున్నా ఈ సీరియస్ విషయాన్ని పట్టించుకోకుండా ప్రధాని అమెరికా యాత్రకు వెళ్లడం పలువుని విమర్శలకుదారి తీసింది. పక్షపాతరహితంగా పాలనసాగిస్తామంటూ ప్రమాణం చేసిన బిజెపి పాలక పార్టీలు రాజకీయ ప్రయోజనాలే ఆధారంగా మతతత్వ విద్వేషాలను రెచ్చకొడుతూ జాతుల మధ్య కలహాలను పెంచి



పోషించడం శోచనీయం. ఈ వివక్షతాపాలన ఫలితంగానే మణిపూర్‌లో చోటు చేసుకున్న అంతులేని హింసాకాండకు తార్కాణం. మణిపూర్‌లో మైయితే ఓటు బ్యాంకును కాపాడుకోవడం కోసం హిందూమతత్వాన్ని పెంచి పోషించడానికి అక్కడ బీరేన్‌సింగ్ ప్రభుత్వం పనిచేస్తుంది. ప్రజల మధ్య మత విభజనను ప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కూడా పోటీపడి వ్యవహరిస్తున్నాయి. అందుకే రాష్ట్రంలోని మెజార్టీ వర్గమైన మైయితేలకు ఎస్టీ రిజర్వేషన్లు కల్పించేందుకు శతవిధాల బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేసింది. మైయితీలను ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియపై నివేదిక ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. వారికి రిజర్వేషన్ ఇస్తే కొండ ప్రాంతాల్లో తమ భూములు కోల్పోతే, తమ ఉద్యోగాలు ఎగరేసుకుపోతే తమ గతేమిటని గళమెత్తిన కుకీలపై బీరన్ సింగ్ సర్కారు మద్దతు ఇస్తున్నట్లు భావిస్తున్న తరుణంలో గుర్తు తెలియని దుండగులు కాల్పులు జరపడంతో మొదలైన హింసాకాండ రావణకాష్టంగా నేటికీ మండుతూనే ఉంది. మైయితీలు అధికంగా ఉండే ఇంఫాల్ లోయ నుంచి కుకీలు, నాగాలు తదితర ఆదివాసీలు ఇతర ప్రాంతాలకు వలసపోతున్నారు. కొండ ప్రాంతాల నుంచి మైయితేలు కూడా కొందరు ఇదే వలస బాటపడుతున్నారు. అయితే మైయితీలలో అత్యధికులు హిందువులు. కుకీ తదితర గిరిజన తెగల్లో అత్యధికులు క్రైస్తవులు. అయితే ప్రభుత్వ స్థలాల ఆక్రమణ పేరుతో ఇంఫాల్‌లో అనేక క్రైస్తవ చర్చిలను అక్కడి ప్రభుత్వం కూల్చివేసింది. పరస్పర దాడుల్లో వందల కోట్ల విలువ చేసే ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు తగలబడిపోతున్నాయి. ఈ విద్వేష విషంఎంతగా పాకిందంటే తమ ప్రత్యర్థులకు తినడానికి కనీసం తిండి, తాగడానికి నీరు సైతం అందకుండా చేసేంత దశకు వెళ్లింది. మణిపూర్ రైఫిల్స్ దళం నుంచి పోలీసుల నుంచి ఎత్తికెళ్లిన ఆయుధాల్లో ఎక్కువ భాగం మెజార్టీ తెగ అయిన మైయితీల వద్దే ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆ ఆయుధాలను దయవుంచి తిరిగి ఇచ్చేయండి అంటూ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దీనంగా చేస్తున్న విజ్ఞప్తులు చూస్తే ప్రభుత్వ అసమర్థ పరిపాలనకు ఒక మచ్చుతునకగా చెప్పుకోవచ్చు. అయినా అల్లరిమూకలు విధ్వంసకాండను ఆపడం లేదు. మంటలు చెలరేగిన 25 రోజుల తర్వాత తీరిగ్గా అక్కడికి వెళ్లిన కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా గారు వచ్చే 15 రోజులో పరిస్థితులన్నీ చక్కపడతాయని కేవలం హామీ ఇచ్చి వచ్చారు. కానీ ఆయన పర్యటన తర్వాత మణిపూర్‌లో హింస మరింత చెలరే గిందే తప్ప ఇప్పటికీ చల్లారలేదు. మైయితీలకు బీరేన్‌సింగ్ ప్రభు త్వం కొమ్ము కాస్తూ ఉండడంతో గవర్నర్‌నేతృత్వంలోని శాంతి కమిటీకి సహకరించేందుకు కుకీలు ముందుకు రావడం లేదు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న సంకుచిత మత్తతత్వ ధోరణే ఈ సమస్యకు మూలకారణంగా కనపడుతుంది. ఎంతో కీలకమైన ఈశాన్య ప్రాంతంలో అశాంతి చెలరేగడం, శాంతి భద్రతలు లోపించడం దేశ సమైక్యత, సమగ్రతలకు ముప్పుగా మారక ముందే మణిపూర్ సమస్యకు ఒక పరిష్కార మార్గాన్ని

# వచ్చే 7,8 నెలల్లో మరో 9 చోట్ల జాబ్‌మేళా

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్22, ప్రభాతవార్త: నేటియువత కమ్యూనికేషన్ స్కిల్స్‌ను అందిపుచ్చుకుంటే ఏరంగంలోనైనా రాణిస్తారని రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో రెండు రోజుల మెగా జాబ్‌మేళాను గురువారం

**- ఏఎన్‌యుకు రూ.50లక్షలు ఎంపి నిధులు కేటాయింపు: - ఎంపి విజయసాయిరెడ్డి**
**- వర్సిటీలో అట్టహాసంగా ప్రారంభమైన జాబ్‌మేళా**
**- 3,500 మంది హాజరు: నేడు కూడా 100 కంపెనీల్లో ఇంటర్వ్యూలు**



ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాబ్‌మేళాకు వచ్చిన అభ్యర్థులు ఇంటర్వ్యూల్లో అడిగే ప్రశ్నలకు ఎటువంటి బెరుకు లేకుండా ధైర్యంగా సమాదానాలు ఇవ్వాలని సూచించారు. ఇంటర్వ్యూలు చేసే వారిని మెప్పించేందుకు మీలో ఉన్న కమ్యూనికేషన్ స్కిల్స్ ప్రదర్శించాలన్నారు. ఎక్కువ భాషలపై పట్టు సాధించాలని అప్పుడే ఎక్కడైనా రాణించవచ్చునన్నారు. ఉద్యోగాలు రాలేదని బాదపడకుండా మరొక సారి మీప్రయత్నాలను చేపట్టాలన్నారు. గతేడాది వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించి దాదాపు 40వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరో 9చోట్ల జాబ్‌మేళాలను నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు వివరించారు. దానిని స్ఫూర్తిగా తీసుకుని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆ ఒరవడిని కొనసాగిస్తూ జాబ్‌మేళాను నిర్వహించడం అభినందనీయం అన్నారు. వీసి రాజశేఖర్ పట్టుదల గల వ్యక్తి అని అనుకున్నది సాధించేందుకు నిరంతరం శ్రమిస్తాడని కొనియాడారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చాక వాలంటీర్, సచివాలయ వ్యవస్థలను ఏర్పాటుచేసి లక్షల్లో ఉద్యోగాలు ఇచ్చారన్నారు.

పూర్తివివరాలు మెయిన్‌లో

## మేడికొండూరు తహసీల్దార్‌గా శ్రీనివాసశర్మ



**మేడికొండూరు, జూన్ 22, ప్రభాతవార్త :** మేడికొండూరు తహసీల్దార్‌గా శ్రీనివాసశర్మ మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు.పల్నాడు జిల్లా గురజాల మండలంలో తహసీల్దార్‌గా పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా మేడికొండూరు కు బదిలీపై వచ్చారు.శ్రీనివాసశర్మ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తన వంతు కృషిచేస్తానని,ముఖ్యంగా మండలంలో ప్రజలు ధరఖాస్తు చేసుకున్న అర్జీలు అనేకంగా ఉన్నాయని తొలుత వాటిని త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## 23 నుంచి ఏపి స్టేట్ అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీలు

**గుంటూరు స్పోర్ట్స్, జూన్ 22, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ బాస్కెట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం ఈనెల 23-25వరకు స్థానిక బి.ఆర్.స్టేడియంలో 1వ అంతర్ జిల్లాల జూనియర్ (అండర్ -18) బాస్కెట్‌బాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా సంఘం అధ్యక్షులు న్యాయవాది జివిఎస్ కృష్ణారెడ్డి గురువారం స్థానికంగా ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో తెలిపారు.రాష్ట్రంలో తొలిసారిగా 26జిల్లాలు పాల్గొంటున్నాయని, దాదాపు 350మంది క్రీడాకారులు కోచ్‌లు, టెక్నికల్ ఆఫీషియల్స్ పాలొ ్గంటున్నారని తెలిపారు.ఈ పోటీలను ఈనెల 23వ తేది సాయంత్రం 6గంటలకు శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి,ఎమ్మెల్యే ముస్తాఫాలు పోటీలను ప్రారంభిస్తారని తెలిపారు.ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత వసతి,భోజన సదుపాయాలను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు.ఈ పోటీలు 25వ తేది వరకు జరుగుతాయని తెలిపారు.విలేకర్ల సమావేశంలో ఏపి బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి రాజేంద్రప్రసాద్,జిల్లా బాస్కెట్ బాల్ సంఘం కార్యదర్శి యరగాని శ్రీకృష్ణ,టెక్నికల్ చైర్మన్ టి.వెంకటేశ్‌లు పాల్గొన్నారు.



## యార్డుకు 34వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు, జూన్ 22,ప్రభాతవార్త :** గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 34,421 బస్తాల మిర్చి గురువారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 31,617 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 16,039 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.9,000నుంచి 24,000వరకు,ఐదవ నంబర్ రకం రూ.11,000నుంచి 19,600 వరకు, 273 నంబర్ రకం రూ.13,000 నుంచి రూ.13,000 వరకు, 341 నంబర్ రకం రూ.9,000 నుంచి 22,000 వరకు, తేజ రకం రూ.9,800నుంచి రూ.24,000వరకు, బాడిగి రూ.9,000 నుంచి 25,000వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.14,000 వరకు ధరపలికింది.

విజయవాడ వార్త

## యోగాచార్యులు కొండయ్య గురూజీ,శివనాదం సాయిబాబాలకు ఘన సత్కారం

**గుంటూరు కల్చరల్, జూన్ 22, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని రెండోరోజు గురువారం ఉదయం అవగాహన సంస్థ కార్యాలయంలో యోగాగురువులు కొండయ్య గురుజీ,శివనాదం సాయిబాబాలను సత్కరించారు.అనంతరం అచ్యుత ఇందుశేఖర్ మాట్లాడుతూ గురుజీ,శివనాదం సాయిబాబాలు అంకితభావంతో పట్టుదలగా యోగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వమిస్తూ అందరి అభిమానాన్ని పొందుతున్నారన్నారు.యోగా శిక్షణ చాలామందికి ఉపాధి కల్పించడం మంచి పరిణామమేనని డాక్టర్లకు లక్షలు ఖర్చుపెట్టకుండా యోగా క్లాసుల్లో పాలొ ్గంటూ తమ ఇళ్ళ వద్దనే శిక్షకుల సహకారంతో యోగా ప్రాక్టీసు చేయడం చాలా మంచి విషయమన్నారు.86సంవత ్సరాల యోగా గురువు తపోధన్ గురూజీ మాట్లాడుతూ భారతదేశ సంస్కృతికి ప్రతిబింభమైన యెగా అంతర్జాతీయ స్థాయిలో ప్రాముఖ్యత పొంది ప్రపంచ దేశాల్లో కొనియాడబడడం భారతీయులందరూ గర్వించదగ్గ విషయమన్నారు.కార్యక్రమంలో యోగాగురువు శ్రీలక్ష్మీ,యోగా ప్రచారకులు బసవగుప్తా తదితరులు ప్రసంగించారు.

# తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి

**అమరావతి, జూన్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:**
వైకాపాప్రభుత్వంపై కొన్ని మీడియా సంస్థలు, పత్రికలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టేందుకు పార్టీ న్యా విభాగం క్రియాశీలకంగా వ్యవహరించాలని రాష్ట్ర వైకాపా కోఆర్డినేటర్, అనుబంధ విభాగాలఇన్‌చార్జి, ఎంపి విజయసాయిరెడ్డి కోరారు. తాడేపల్లిలోని వైకాపా కేంద్రకార్యాలయంలో గురువారం పార్టీ పంచాయతీరాజ, న్యాయవిభాగాల అధ ్యక్షులు, జోనల్ ఇన్‌చార్జిలు, జిల్లా అధ ్యక్షులు, రీజనల్, పార్లమెంటరీ పోలింగ్ బూత్ ఇన్‌చార్జిలతో వేర్వేరుగా ఆయన సమావేశాలు నిర్వహించారు.

**-పార్టీ న్యాయవిభాగం క్రియాశీలకంగా వ్యవహరించాలి**
**-ఎంపి విజయసాయిరెడ్డి**

ఈసందర్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడారు..
కొన్నిపత్రికలు, మీడియా సంస్థలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేస్తూ అబద్ధాలను నిజాలుగా ప్రచారం



చేస్తున్నాయని అన్నారు. ప్రజల దృష్టిలో పార్టీని బలహీనపరిచే ప్రయత్నం జరుగుతోందనానరు. న్యాయపరంగా దీన్ని సమర్ధవంతంగా తిప్పికొట్టాలని విజయసాయి పిలుపునిచ్చారు.. గతంలో మాదిరిగానే ఎన్నికల సమయంలో పార్టీ అభ్యర్థుల నామినేషన్ దాఖలు చేసేపత్రాలు నుంచి ప్రతి విషయంలోనూ న్యాయవిభాగం సహాయ సహకారాలు అందించాలని కోరారు. వైకాపా లా నేస్తం పేరిట జూనియర్ న్యాయవాదులకు ప్రభుత్వం నెలకు రూ.5వేలు స్టైఫండ్ ఇస్తుందని, అలాగే ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. వివిధ విభాగాలకు సంబంధించి కమిటీల నియామకం త్వరగా పూర్తిచేయాలని ఆయన కోరారు. పార్టీన్యాయ విభాగ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి నేతృత్వంలో న్యాయవిభాగ సమావేశంజరిగింది.

## ఘనంగా చిరంజీవి మదని రస్మే ఖత్నా..

**ఎ కొండూరు, జూన్ 22, ప్రభాతవార్త :**
అలుపెరుగని నిరతాన్నదాత, సూఫీ మహాత్మ శాంతి ప్రదాత నఖీబుల్ ఔలియా బాబా హాజరత్ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బొగ్దాది బాబా దివ్య ఆశీస్సులతో వారి మనుమడు బర్‌ఖుర్దార్ మొహమ్మద్ అతా మొహమ్మద్ మదని అతావుల్లా షరీఫ్‌షా ఖాదరీ రస్మెఖత్నా కార్యక్రమాన్ని ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ షరీఫ్‌లో పీఠాధిపతి పీర్‌జాదా మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి కులమతాలకతీతంగా వచ్చిన బాబా వారి భక్తులకు మటన్ బిర్యాని (డిన్నర్) నిర్వహించారు. హజరత్ అతావుల్లా బాబా తనయుడు చిరంజీవి మదనిని ఈ రస్మెఖత్నా కార్యక్రమం సందర్భంగా పలువురు దీవించారు. ఆశీర్వదించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ప్రముఖ వాస్తుశిల్పి, దైవజ్ఞ మొహమ్మద్ జాఫర్ సాధిక్, విజయనగర్ హజరత్ ఖాదర్ వలీ బాబా దర్గా అండ్ దర్బార్ పీఠాధిపతి డాక్టర్ ఎండి ఖలీల్ బాబు, బొగ్దాద్, మచిలీపట్నం పెదరకర అగ్రహారంలోని హజరత్ ఫరీద్ మస్తాన్ ఔలియా దర్గాకు చెందిన ధర్మకర్త, కృష్ణాజిల్లా అంగలూరు తాజ్ ఔలియా ధర్మకర్త నాగమోహన్, పర్వేజ్, అబ్దుల్ ఖాదర్ పలువురు రాజకీయ ప్రముఖులు, ఆధ్యాత్మిక ధార్మిక సేవరంగంలో నిష్ణాతులు పాల్గొన్నారు.



## ఘనంగా హిందూ ఫార్మసీ కళాశాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య, జూన్ 22, ప్రభాతవార్త :**
స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లో 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినట్లు కళాశాల ప్రిని ్సపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలిపారు.40స ంవత్సరాల క్రితం విజయవాడలోని సిరిస్ ఫార్మా కంపెనీ సీఈఓ రాజు ఉద్యోగస్తులతో ప్రతిరోజు ఒక గంట యోగాసానాలు చేయించి తమ సంస్థ ఉత్పాదక శక్ి్తని పెంపొందించారని కళాశాల పాలకమండలి చైర్మన్ జూపూడి రంగరాజు పేర్కొన్నారు.ముఖ్యఅతిథిగా విచ్చేసిన యోగాచార్యులు ఆర్.ఎ.అప్పారావు,సెయింట్ ఆన్స్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ మాట్లాడుతూ యోగా అనేది ఒక సనాతన ధర్మమని యోగా చేయడం వలన శారీరక,మానసిక,ఆధ్యాత్మిక ఆనందాన్ని పెంపొదించ వచ్చని సూర్య నమస్కారాలు యోగాసనాలు చేయించి వాటి వల్లకలిగే ఉపయోగాలను గురించి తెలిపారు.ముఖ్యఅతిథి ఆర్.ఎ.అప్పారావును కళాశాల యాజమాన్యం దుశ్శాలువా,జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో అధ్యాపక,అధ్యాపకేతర,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు నెల్లూరులో లలితా జ్యూయలరీ 50వ షోరూమ్

**విజయవాడ, జూన్ 22, ప్రభాతవార్త :**
ఒకేరోజు మూడు షోరూమ్‌లు ప్రారంభంతో స్వర్ణచరిత్రను లిఖిస్తున్న లలితా జ్యూయలరీ శుక్రవారం నెల్లూరు, గూడురు, సూళ్లూరుపేటలో మూడు షోరూమ్‌లను ప్రారంబించనున్నట్లు లలితా జ్యూయలరీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. గురువారం ఒక ప్రముఖ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 15ఏళ్లలో పట్టుదలతో మొదలైన నా బంగారుబాట.. ఎన్నెన్నో అనుభవాలను పాఠాలను నేర్పుతూ 50వ షోరూమ్ అనే గొప్ప మైలురాయికి చేర్చిందన్నారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలైన విశేష ఆధరణను పొంది వైజాగ్, విజయవాడ, తిరుపతి తదితర ప్రాంతాలు, హైదరబాద్‌లోని కూకట్‌పల్లి, సోమాజిగూడ, దిల్‌షుఖ్‌నగర్, చందానగర్ షోరూమ్‌లతో పాటు నేను పెరిగిన నెల్లూరులో 50వ షోరూమ్‌ను నా కుమార్తెలు భక్తి కిరణ్, భవ్య కిరణ్'లు ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందని, ఈ విశేష ఆదరణ ఇలాగే కొనసాగాలని కోరారు.




## వడ్డీ లేకుండా పన్ను చెల్లించడానికి ఈ నెలాఖరు వరకే గడువు

**: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్,జూన్ 22,ప్రభాతవార్త**
2023,24 ఆర్ధిక సంవత్సరానికి సంబంధించి ఆస్థి పన్ను వడ్డీ లేకుండా చెల్లించడానికి ఈ నెలాఖరు అనగా జూన్ 30 వరకు మాత్రమే అవకాశం ఉన్నందున పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పన్నులను సకాలరంలో చెల్లించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం నగరపాలక సంస్థ సర్కిల్స్ పరిధి లోని అన్ని క్యాష్ కౌంటర్లు ఈ ఆదివారం అనగా ఈ నెల 25 తేదీ ఉదయం 10.30 నుండి 5 గంటల వరకు పనిచేస్తాయని పేర్కొన్నారు. పన్ను చెల్లింపు దారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పన్నులు చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు.

## అంబేద్కర్ పార్క్‌లో గ్రానైట్ డిజైన్స్ ఆకర్షణీయంగా ఉండేలా ఏర్పాటు చేయాలి

**: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్,జూన్ 22,ప్రభాతవార్త**
కృష్ణలంక జాతీయ రహదారి పక్కన గల అంబేద్కర్ పార్క్‌లో వేసిన గ్రానైట్ డిజైన్స్ ఆకర్షణీయంగా ఉండేలా ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. గ్రీనరీని పరిశీలించి పార్కులో పచ్చదనం పెంపుపై ఏడిహెచ్ మరింత దృష్టి సారించాలన్నారు. పార్క్‌లో చిన్నారుల నుండి పెద్ద వాళ్ళ వరకు ప్రతి ఒక్కరికి ఆహ్లాదాన్ని అందించేలా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పార్క్‌లో ఆకర్షణీయంగా ఉండేలా ఏర్పాటు చేయనున్న కళాకృతులను మరింత సుందరంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలన్నారు. వెంటనే నిర్ధేశిత గడువు మేరకు కాంట్రాక్టర్‌లు చేసేలా,అవసరమైతే షిఫ్ట్‌ల వారీగా పనులు జరిగేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా కెనాల్ బండ్ లోకి దిగకుండా ఏర్పాటు చేసిన పెన్సింగ్‌ను పరిశీలించి వాటి వివరాలను,కెనాల్ బండ్‌లో చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పార్కులో ఎటువంటి ఇబ్బందులున్నాయో అధికారులనడిగి తెలుసుకొని మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్) కెవి సత్యవతి,ఎస్ఇ రామ్మోహనరావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏఎస్ఎన్ ప్రసాద్,ఏడిహెచ శ్రీనివాసు,శానిటరీ ఇనస్పెక్టర్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## వర్షాల వలన ప్రజలకు అసౌకర్యం లేకుండా చూడాలి

**విజయవాడ కార్పొరేషన్, జూన్ 22,ప్రభాతవార్త**
నగరంలో కురుస్తున్న వర్షాల వలన ప్రజలు అసౌకర్యానికి గురి కాకుండా ఎక్కడా నీరు నిలువ లేకుండా చూడాలని డ్రైయిన్‌లలో ఆటంకాలు తొలగించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆయా శాఖాధిపతులకు ఆదేశాలు జారీ చేశారు. నగర పర్యటనలో భాగంగా ఆయన గురువారం ఆయన సర్కిల్-3 పరిధి లోని 18వ డివిజన్,రాణీగారితోట,108 పార్కు పక్కన నూతనంగా వేస్తున్న పేవర్ బ్లాక్ రోడ్డును పరిశీలించి పలు సూచనలు చేశారు. వర్షం వచ్చినపుడు జాతీయ రహదారిపై నుండి వచ్చే వర్షపు నీరు సర్వీస్ రోడ్డుపై నిల్చిఉన్న కారణంఅ ప్రజలు ఇబ్బందులు పడటం గమనించి ఆ వర్షపు నీటిని వెంటనే అవుట్‌పాల్ డ్రెయిన్లకు పరిశీలించి అడ్డుగా ఉన్న సిల్ట్ తొలగించి వర్షపు నీరు,మురుగునీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా చేయాలన్నారు. ఈ పర్యటనలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరీముల్లా,శానిటరీ ఇనస్పెక్టరుల ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# స్వర్ణ చరిత్రను లిఖిస్తున్న లలితా జ్యువెల్లరి


విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త : ఈ ప్రయాణం ఎంతో మహత్తరమైనది. 15 ఏళ్ళలో పట్టుదలతో మొదలైన నా బంగారుబాట...ఎన్నెన్నో అనుభవాలను, పాఠాలను నేర్పుతూ ఈరోజు 50వ షోరూం అనే గొప్ప మైలురాయికి చేర్చింది. ఈ ప్రయాణంలో అడుగడుగునా నన్ను ప్రోత్సహిస్తూ ఈ స్థాయికి చేరి ్చన నా విలువైన కస్టమర్లకు మనసారా కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నానని డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. 39 సంవత్సరాలకు పైగా సేవలందిస్తూ దక్షిణ భారతదేశంలో అగ్రగామిగా గుర్తింపు తెచ్చుకున్న లలితా జ్యువెల్లరి ఇప్పుడు ఎంతో



ప్రతిష్టాత్మకమైన 50వ షోరూంను నెల్లూరులో ప్రారంభిస్తుంది. అంతేకాకుండా ఒకేరోజు నెల్లూరు, సూళ్ళురుపేట, గూడూరులో ఒకేసారి మూడు షోరూంలను ఈనెల 24న ప్రారంభిస్తుండడం విశేషం. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో విశేష ఆదరణను పొందింది.లలితా జ్యువెల్లరి .అని ్న ప్రాంతాల వారికి తక్కువ తరుగు, తక్కువ ధరలో నగలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో, వినియోగదారుల ఆశీస్సులతో ముందుకెళ్తోంది. వైజాగ్, విజయవాడ, తిరుపతి రాజమహేంద్రవరం భీమవరం, కాకినాడ, చిత్తూరు గుంటూరు, శ్రీకాకుళం, గోపాలపట్నం, గాజువాక, విజయనగరం, అనకాపల్లి, అనంతపురం, ఒంగోలు, నరసారావుపేట, నిజామాబద్, హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, సోమాజిగూడ, దిల్‌షుఖ్‌నగర్ చందానగర్ షోరూంలకు ప్రజల నుంచి దక్కిన విశేష ఆదరణ మోఘమైనది. అందువల్లే ఇప్పుడు

**- నెల్లూరులో 50వ షోరూం మైలురాయిని తాకుతున్న 'కిరణ్ సామ్రాజ్యం**
**- ఒకేరోజు నెల్లూరు, సూళ్లూరుపేట, గూడూరులో మూడు షోరూంలు ప్రారంభం**
**- తయారీ ధరకే బంగారం, వజ్రాభరణాలు**

గూడురు, సూళ్ళురుపేటతోపాటు నేను పెరిగిన నెల్లూరులో 50వ షోరూంను ప్రారంభిస్తుండడం ఎంతో ఆనందంగా ఉంది. నెల్లూరుషోరూంన నా కుమార్తెలు భక్తికిరన్, భవ్యకిరణ్‌లచే ప్రారంభించుకుంటున్నాను. మీ ఆశీస్సులు ఎప్పటికీ నాపై ఇలాగే ఉండాలని కోరుకుంటూ ఆహ్వానం పలుకుతున్నా అని చెబుతున్నారు


చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.కిరణ్‌కుమార్.

**లలితా జ్యువెల్లరి అందిస్తోంది సరికొత్త..'ధన వందనం'**

వినియోగదారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, వారు కష్టపడి సంపాదించిన డబ్బు మరింత ఆదా అవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ సరికొత్త నగల కొనుగోలు పథకాన్ని ప్రారంభించాం. ఇందులో విశేషం ఏంటంటే మీరు నెలనెలా కట్టే బంగారంను ఆదా చేసుకోవచ్చు. డబ్బును ఆదా చేసుకోవచ్చు..ఏ నగ అయినప్పటికి 50 శాతం తరుగే లేదు. అలాగే ఒకనెల ఇన్‌స్టాల్‌మెంట్‌లో 50 శాతం బోనస్ కలదు. కస్టమర్లు వెయి ్య నుంచి వివిధ వాయిదాలలో ఈ పథకంలో చేరి లబ్దిపొందవచ్చు. లలితా జ్యువెల్లరి కొత్తషోరూంలలో మార్కెట్‌కంటే తక్కువ తరుగులో బంగారు నగలను అందచేస్తాం. ఇలాంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని డబ్బును ఆదా చేయాలని కోరుతున్నాం. న్యాయమైన విక్రయాలు, విస్తృతమైన నగల కలెక్షన్లతోపాటు కస్టమర్లకు అవగాహన కల్పించి వారిలో సాధికారతను నింపాలని భావిస్తున్నామ. నాకు షో బిజినెస్‌పై ఆసక్తిలేదు...కాని కొనుగోలుదారులతో నేరుగా కనెక్ట్ అవ్వాలని అనుకుంటున్నా. అందుకే నా ప్రకటనలన్నీ కస్టమర్లకు మరింత అవగాహన కల్పించే విధంగానే ఉంటుంది. సాధారణంగా నగల విక్రయరంగంలో పారదర్శకత, ఫెయిర్‌నెస్ ఉండదు. కానీ వాటిని మార్చాలని భావిస్తున్నా అని చెబుతున్నారు చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.కిరణ్‌కుమార్.

**చైర్మన్ మార్గనిర్దేశంతో...** నేను చాలా పేద కుటుంబంలో జన్మించా.. అంతేకాకుండా సాధారణ వ్యక్తికి సరైన ధరలో నగలు కొనడమనేది ఓ పెద్ద ఛాలెంజ్ అనే విషయం నాకు బాగా తెలుసు. నగల రంగంలో ఉచితాలు, బహుమతులు, డిస్కౌంట్లు పేరుతో కస్టమర్లను కన్‌ఫ్యూజ్ చేస్తుంటారు. ప్రజలు కష్టపడి సంపా దించిన డబ్బు విలువ నాకు బాగా తెలుసు. అందుకే కస్టమర్లకు నేను అవగాహన కల్పిస్తుంటాను. మళీ ్ళ చెప్పాల నిపిస్తోంది.. ఇన్ని చాలెంజ్‌లు ఎదుర్కొని వచ్చిన నేను పెరిగిన నెల్లూరులో 50వ షోరూం ప్రారంభిస్తుండడం చెప్పలేనంత ఆనందంగా ఉంది అని డాక్టర్ కిరణ్‌కుమార్ పేర్కొన్నారు.

# తాడేపల్లిలో అట్టహాసంగా ప్రారంభమైన "మంగళగిరి వాలీబాల్ లీగ్-2" పోటీలు

**తాడేపల్లి, జూన్ 22, ప్రభాతవార్త :** నియోజకవర్గ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జాతీయ,అంతర్జాతీయ ప్రమాణాలతో పలు క్రీడాపోటీలను నిర్వహిస్తున్నారని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య,నక్కా ఆనంద్‌బాబు లు అన్నారు.నారా లోకేష్ సారధ్యంలో మంగళగిరి వాలీబాల్ లీగ్-2 పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి.తాడేపల్లి బైపాస్‌రోడ్డు వెంబడి ఏర్పాటుచేసిన నారా లోకేష్ క్రీడా ప్రాంగణంలో ఈ పోటీలను వర్ల



రామయ్య,నక్కా ఆనంద్‌బాబులు స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు.తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.సరదాగా వాలీబాల్ ఆడుతూ క్రీడాకారులను ఉత్సాహపరిచారు.వాలీబాల్ టోర్నమెంట్ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులందరూ క్రీడాస్ఫూర్తిని కలిగి అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించాలని ఆకాంక్షించారు.క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి,భవిష్యత్తులోఉత్తమ క్రీడాకారులుగా రాణించాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా పోలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మాట్లాడుతూ యువత చెడు మార్గాల వైపు పయనించకుండా నారా లోకేష్ క్రీడలను ప్రోత్సహిస్తున్నారని చెప్పారు.నియోజకవర్గానికి లోకేష్ రాకతో దశ తిరిగిందని వ్యాఖ్యానించారు.స్థానిక ఎమ్మెల్యే ఆర్కే అభివృద్ధిని గాలికి వదిలేయడంతో మంగళగిరి నియోజకవర్గం అభివృద్ధి,సంక్షేమానికి దూరంగా ఉందని ఆరోపించారు.స్థానిక ఎమ్మెల్యే ఆళ్ళ ప్రజా సమస్యలను పక్కనబెట్టి కాలయాపన చేస్తుంటే,అధికారంలో లేకపోయినా లోకేష్ నియోజకవర్గంలో ప్రజల అవసరాలను తీరుస్తున్నారని చెప్పారు.పోలిట్‌బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు.నారా లోకేష్ 134రోజులుగా అలుపెరగని పోరాటం చేస్తున్నట్లు చెప్పారు.జగన్ రాష్ట్ర యువశక్తిని సర్వనాశనం చేశారని విమర్శించారు.వైసీపీ ప్రభుత్వంలో యువత గంజాయికి అలవాటు పడి తమ బంగారు భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.నాడు పట్టణాలకే పరిమితమైన గంజాయి భూతం నేడు గ్రామాలకు పాకిందన్నారు.రాబోయే రోజుల్లో లోకేష్ సారధ్యంలో మంగళగిరి స్వర్ణయుగం చూడబోతోందని అందుకు ప్రజలందరి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య,గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు,దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేశంనేని శ్రీఅనిత,మంగళగిరి నియోజకవర్గ ముఖ్యనాయకులు,కార్యకర్తలు,పార్టీ శ్రేణులు,క్రీడాకారులు,ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రానికి రోల్ మోడల్‌గా "మంగళగిరి చేనేత"కు కృషి

**-ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి**

**మంగళగిరి, జూన్ 22, ప్రభాతవార్త :** రాష్ట్రానికి మంగళగిరి చేనేతను రోల్ మోడల్‌గా తీసుకురావాలని వైఎస్సార్ చేనేత సముదాయాన్ని నిర్మాణం చేయడం జరిగిందని ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి అన్నారు.మంగళగిరి ఆటోనగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో గురువారం రాజీవ్ గృహకల్పలో నిర్మాణం జరుగుతున్న వైఎస్సార్ చేనేత సముదాయానికి సంబంధించిన చేనేత మగ్గాల లబ్ధిదారుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావుతోకలసి హాజరయ్యారు.ఈ



సందర్భంగా ఎమ్మెల్యే ఆర్కే మాట్లాడుతూ దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణించిన అనంతరం రాజీవ్ గృహకల్పలో నివాసం ఉండే చేనేత కార్మికుల కోసం కేటాయించిన స్థలంలో మగ్గాల షెడ్లు నిర్మాణం నిలిచిపోయిందన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలతో సుమారు రూ.2కోట్లు కార్పొరేషన్ నిధులు,కోటి 20లక్షల రూపాయలు కేంద్రం నిధులతో మగ్గాల షెడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.ఏక రూపంలో నిర్మాణం జరుగుతున్న ఆరు మగ్గాల షెడ్లలో 146మంది లబ్దిదారులకు గుంట,స్టాండ్ మగ్గాలు ఏర్పాటుచేసుకునే విధంగా నిర్మాణం జరిగిందన్నారు.అద్దె నివాస గృహాల్లో ఉండి మగ్గాలు ఏర్పాటుచేసుకోలేని చేనేత కార్మికులకు చేనేత సముదాయంలో పొందే విధంగా చేయడంతో జరుగుతుందన్నారు.వైఎస్సార్ నేతన్న నేస్తం,రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులకు ఇచ్చే సబ్సిడీలు అందే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో హ్యాండ్లూమ్ ఏడి వనిజ,వైఎస్సార్‌సీపీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా కుప్పాకుల కృష్ణారావు చౌదరి

**తాడేపల్లి, జూన్ 22, ప్రభాతవార్త :** మంగళగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కుప్పాకుల కృష్ణారావు చౌదరి నూతనంగా ఎంపికయ్యారు.ఈమేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు షేక్ సలీం మాట్లాడుతూ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ కాం గ్రెస్ పార్టీని గెలిపించుకునేందుకు శాయిశక్తుల కృషిచేయాలన్నారు.అలాగే రాహుల్‌గాంధీ ని ప్రధానిగా చేసుకునే విధంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి సాంబశివరావు,గుడిపాటి అర్జున్‌రావు,తదితరులు పాల్గొన్నారు.

# మనస్సును,తనువును ఏకం చేసే ప్రక్రియ 'యోగ'

**-ఎస్ఆర్ఎం లో ముగిసిన యోగా సాధన వర్క్‌షాప్**

**మంగళగిరి, జూన్ 22, ప్రభాతవార్త :** మనస్సును,తనువును ఏకం చేసే గొప్ప ప్రక్రియ యోగ సాధననీ,దీనివల్ల ఆరోగ్యం పదిలంగా ఉంటుందని ఏపి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మనోజ్‌కుమార్ ఆరోరా పేర్కొన్నారు.అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో యోగా సాధన వర్క్ షాప్ జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నా విసి మనోజ్‌కుమార్ ఉద్యోగులు, విద్యార్థులనుద్దేశించి



ప్రసంగించారు.శారీరక,మానసిక ఆరోగ్యాన్ని దృఢపరిచేందుకు యోగ సాధన ఎంతో ఉపకరిస్తుందని విసి పునరుద్ఘాటించారు.ఈ సందర్భంగా నిత్యం యోగ సాధన చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి,యూనివర్సిటీలో యోగా క్లబ్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.అనంతరం యూనివర్సిటీ అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అబ్దుల్ మోహిమిన యోగా సాధన ప్రక్రియల గురించి ఉద్యోగులకు వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు పలువురు యోగ సాధన ప్రదర్శన నిర్వహించారు.బిటెక్ విద్యార్థినులు యోగా వల్ల కలగే ప్రయోజనాలను నృత్యప్రదర్శన ద్వారా వివరించారు.కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్‌కుమార్,డీన్ డాక్టర్ విష్ణు,డైరెక్టర్లు డాక్టర్ మోహన్,డాక్టర్ విజయ్‌కుమార్,పంకజ్ బల్వేరియా,సిఎఫ్ ఏవో సుమ,ప్రొఫెసర్లు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి మోపిదేవి ఆర్థిక సహాయం

**రేపల్లెరూరల్, జూన్ 21, ప్రభాతవార్త :** నియోజకవర్గంలోని నగరం మండలం శిరిపుడి గ్రామంలో వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త గృహ సారధి ఉప్పలపాటి భూపతి మృతి చెందారు. గురువారం నగరం ఎంపిపి చింతల శ్రీకృష్ణయ్య రాజ్యసభ సభ్యులు



మోపిదేవి వెంకటరమణారావు ఆదేశాల మేరకు మృతదేహానికి నివాళులర్పించి మోపిదేవి ఇచ్చిన రూ.10వేలను కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలి



**పొన్నూరు, జూన్ 22, ప్రభాతవార్త:** పొన్నూరు నియోజకవర్గ పరిధిలో పలు గ్రామాల్లో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ సీడిపిఓ ఎస్.వెంకటరమణ చెప్పారు. స్థానిక కార్యాలయంలో అందుకు సంబంధించిన వివరాలను గురువారం ఆమె వెల్లడించారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 27వ తేదీ సాయంత్రం 5గంటల లోపు అందజేయాలన్నారు. పెదకాకాని మండల పరిధిలోని పెదకాకాని(సగరపాలెం) సెంటర్‌లో ఒక అంగన్‌వాడీ కార్యకర్త పోస్టును భర్తీ చేయనుననట్లు చెప్పారు. పొన్నూరు మునిసిపాలిటీ పరిధిలో భావనారాయణస్వామి పేట సెంటర్‌లో ఒక అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినట్లు చెప్పారు. అర్హులైన వారు సంబంధిత పత్రాలను జతపరచి దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సమర్పించాలన్నారు. వివరాలకు కార్యాలయంలో సంప్రదించవచ్చన్నారు.

# అయకట్టు భూములకు సాగునీరు అందించేలా అధికారులు ప్రణాళికతో పనిచేయాలి

**బాపట్ల.జూన్22,ప్రభాతవార్త :** రైతులకుమేరు జరిగే విధంగా సాగునీటి కాలువల మరమత్తు పనులు యుద్ద ప్రాతిపదిక అధికారులు చెపట్టాలని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు.స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో గురువారం జల వనరుల సలహా మండలి సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ అయకట్టు భూములకు సాగునీరు అందించేలా అధికారులు ప్రణాళికతో పనిచేయాలన్నారు. రైతులకు అనుకూలంగానే అధికారులు పనిచేయాలన్నారు. గతంలో ఎదురైన సమస్యలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ఒక నెల ముందుగానే సాగునీటిని



జలవనరుల సలహా మండలి సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున

విడుదల చేసిందన్నారు. పంటల సాగు కోసం రైతులు సమాయత్తమవుతున్నారన్నారు. ఈ నేపద్యంలో పంట కాలువలు ,చెరువుల గట్లు బలోపేతం చేయాలని అధికారులను అదేశించారు.పంటల సాగుకు రైఉతులు సిద్ధం అవుతున్నా మరమ్మత్తు పనులు పూర్తి చేయకపొవడం ఏమిటన్నారు. సకాలంలో పనులుచేయకపో తే రైతులకు ప్రయోజనం కలగటం కంటే నష్టం అపారంగా ఉంటుందన్నారు. ఉపాది హామీ పదకం కింద పనులను అనుసందినిస్తూ కాల్వల మరమత్తు పనులు చేస్తే మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. వ్యవసాయ రంగానికి రా ష్ట్ర ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని గుర్తించి అదికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రైతులకు నష్టాన్ని తగ్గించే విధంగా అదికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. కాలువల పూడికతీత,తూగి కాడ,గుర్రపు డెక్క తొలగింపు,కాల్వల మరమత్తులు పనులు నేటికి ప్రారంబించకపోతే కా ంట్రాక్టర్‌లపై వత్తిడి తీసుకురావాలన్నారు .క్షేత్రస్థాయిలో లస్కర్లు లేని విషయాన్ని అధికారులు గుర్తించి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. అధికారిక ,అనదికారిక అయకట్టు భూములకు జిల్లాలో నీటి తీరువా పనులు వసూలు చేస్తేనే కాల్వల నిర్వహాణకు నిధులు ఉంటాయన్నారు. ఎత్తిపోతల పధకాల నిర్వహణ,పర్యవేక్షణకు అధికారులు విస్మరించారన్నారు. ఇప్పటికైనా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సాగునీటి కాలువల మరమత్తు పనులను అధికారులు శరవేగంగా పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌భాషా అన్నారు. జులై నెలలో నారుమడులు వేసుకోవడానికి రైతులు సిద్దంగా ఉన్నారనే విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు. వర్షాలు వరదలు రాకముందే జిల్లాలో చూపట్టిన పనులన్ని పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన 700 క్యూసెక్కుల నీటితో ముందుగా సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను నింపిన తరువాత తాగునీటి అవసరాలకు వినియోగించాలన్నారు. జిల్లాలో 3,79 ఏకరాల అయకట్టు భూములలో పంటలు సాగుఅవతున్నాయనన్నరు. 40 చిన్న సాగు నీటి ట్యాంకులు ఉండగా 8.381.52 ఎకరాల సాగవుతున్నాయన్నారు. రేపల్లే డివిజన్ పరిదిలో రూ. 4.83 కోట్లతో 54 పనులు చేపట్టామన్నారు. పచ్చిమ కృష్ణా డెల్టా కింద 66 పనులను రూ. 4.60 కోట్లతో చేపట్టగా ,నాగార్జున సాగర్ కాలువ మరమత్తు కోసం రూ.66 లక్షలతో ఏడు పనులు చేపట్టామన్నారు. మరమత్తు పనులలో జాప్యం లేకుండా వచ్చే సంవత్సరం నుంచి అక్టోబర్ నాటికి ప్రతిపాధనలు పంపాలని ఆయన అదేశించారు. తక్షణమే పనులు ప్రారంబిస్తే రైతులకు మేలు జరుగుతుందన్నారు. అ దిశగా అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. వర్షాలురానున్న నేపద్యంలో రైతులకు నష్టం జరగకుండా సాగునీటి కాలువల గట్టు బలోపేతానికి అదికారులు తక్షణమే చర్యలు తీసుకో వాలని బాపట్ల శాసన సభ్యులు కోనా రఘుపతి అన్నారు. అధికారులలో సమన్వయం లోపించడంతోనే సాగునీటి కాలువల మరమత్తు పనులలో కొంత జాప్యం జరుగుతుందన్నారు. వ్యవసాయ రంగంలో సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రణాళికబద్దంగా పనిచేయాలని సూచించారు.ముఖ్యంగా కాలువల పూడికతీత పనులు గుర్రపు డెక్క తూటికాడ తొలగింపు పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు.అయకట్టు భూములన్నిటికి నీరు అందేలా చూడాలని చీరాల శాసన సభ్యులు బలరామమూర్తి తెలిపారు. దెబ్బతిన్న కాల్వల గట్టు గేట్లు తక్షణమే మరమత్తులు చేయాలన్నారు. వర్షా కాలం ప్రారంబం కావడంతో రైతులు పంటల సాగుకు సిద్దమవుతున్నారన్నారు. వారికి అవసరమైన విత్తనాలు,ఎరువులు సిద్ధంగా ఉంచాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్,డిఆర్ఓ కె.లక్ష్మిశివజ్యోతి,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ దశరధ మహారాజు,జలవనరులు,నీటి పారుదల కాలువల నిర్వహాణ,వ్యవసాయ శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పదవుల కోసం బిసిల హక్కులను తాకట్టుపెట్టిన బిసి నాయకులకు బుద్ధి చెబుతాం

**చెరుకుపల్లి, జూన్ 22, ప్రభాతవార్త:** పదవుల కోసం బిసిల హక్కులను తాకట్టుపెట్టిన బిసి నాయకులపై రానున్న రోజులలో రాష్ట్రంలోని బిసిలు తగిన బుద్ధి చెబుతామని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బిసి విభాగం ఉపాధ్యక్షుడు దివి రాంబాబు అన్నారు. గురువారం చెరుకుపల్లిలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 26 మంది బిసిలను వైకాపా రౌడీలు అత్యంత పాశవికంగా, దారుణంగా హత్య చేశారని వందలాది మందిపై తప్పుడు



కేసులు పెట్టారని వేలాది మందిపై దాడులు చేశారన్నారు. బిసిలు అనుభవిస్తున్న రిజర్వేషన్లు రద్దుచేసి రాజకీయంగా అణగద్రొక్కారన్నారు. బిసి సబ్ ప్లాన్‌కు వినియోగించాల్సిన రూ.75వేలకోట్ల సబ్ ప్లాన్ నిధులను దారి మళ్ళించారన్నారు. బిసిలకు చెందిన 30కిపైగా సంక్షేమ పథకాలను రద్దు చేశారన్నారు. పల్నాడు జిల్లాలో తోట చంద్రయ్య గుండెలపై కూర్చుని కర్కశంగా గొంతుకోసి చంపారని, కంచర్ల జాలయ్యను నరికి చంపారని, పొద్దుటూరులో నందం సుబ్బయ్యను రాళ్ళతో తలపగలకొట్టి చంపారని, ప్రకాశం జిల్లా చినగంజాంలో పద్మ అనే బిసి మహిళను వివస్త్రను చేసి ఆమె ఆత్మహత్యకు దారితీశారన్నారు. చెరుకుపల్లి మండలంలో అక్కను వేధిస్తున్నారని అడిగినందుకు 15 సంవత్సరాల బిసి విద్యార్థిని పెట్రోల్ పోసి తగులబెట్టరన్నారు. రాష్ట్రంలో ఇన్ని దాడులు జరుగుతుంటే సిఎం జగన్ ఏనాడు స్పందించలేదన్నారు. జగన్‌రెడ్డికి బిసి నాయకులు ఆర్ కృష్ణయ్య, జస్టిస్ ఈశ్వరయ్యలు బిసిల హక్కులను తాకట్టుపెట్టారన్నారు. సొంతరాష్ట్రంలో బిసిలపై నమ్మకంలేక పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చి అమ్ముడుపోయిన ఆర్ కృష్ణయ్య, జస్టిస్ ఈశ్వరయ్యలకు ఎపిలోని బిసిలు తగిన బుద్ధి చెప్పక తప్పదని ఆయన అన్నారు. ఈ దాడులకు నైతిన బాధ్యత వహిస్తూ బిసి నాయకులు వెంటనే వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ, తెలుగు యువత అధ్యక్షుడు కాటూరి నాగేశ్వరరావు, బాపట్లపార్లమెంట్ అధికార ప్రతినిధి కందుల వెంకటేశ్వరరావు, క్లస్టర్ ఇన్‌చార్జి ఉయ్యూరు శివకృష్ణ, ఎంఆర్‌కె మూర్తి, పున్నారావు, పలువురు బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమరనాథ్ మృతికేసు ఫాస్ట్‌ట్రాక్ కోర్టుకు అప్పగించాలి

**చెరుకుపల్లి, జూన్ 22, ప్రభాతవార్త:** ఉప్పాల అమరనాథ్ మృతి కేసును తక్షణమే ఫాస్ట్‌ట్రాక్ కోర్టుకు అప్పగించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు గురువారం డిమాండ్ చేశారు. అమరనాథ్ హత్యకు సంతాపంగా గురువారం మండలంలోని పలువురు విద్యార్థులు చెరుకుపల్లి అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి తహాశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ బాపట్ల జిల్లా అధ్యక్షుడు పి మనోజ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ



తహాశీల్దార్ నిరంజనరావుకు, ఎఎస్ఐ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి అమరనాథ్ మృతి క్షమించరాని నేరమని బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం జరగాలంటే జస్టిస్ వర్మ కమీషన్ సిఫారుసు ప్రకారం 45 రోజులలో నిందితులకు శిక్షపడేలా ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టుద్వారా విచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో విద్యార్థులు, మహిళలపై ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక కమీషన్ ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షుడు మణిలాల్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబ సభ్యులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని చెరుకుపల్లి సిఐటియు నాయకుడు కె శరత్ అన్నారు.

# ఉపాధిహామీ పథకాన్ని పేద ప్రజలు సద్వినియోగించుకోవాలి

**కొల్లివర, జూన్ 22 ప్రభాతవార్త:** ఉపాధిహామీ పథకాన్ని పేద ప్రజలు సద్వినియోగించుకోవాలని డ్వామా ఏపిడి బాలమ్మ అన్నారు.గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఫీల్డ్ అసిస్టెంటులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బాలమ్మ మాట్లాడుతూ ఉపాధిపనుల్లో కొలతలను బట్టి కూలీలకు వేతనం ఇవ్వబడుతుందన్నారు. ఉపాదిహామీ పనులకు వచ్చే కూలీలు



సమయపాలన పాటించే విధంగా చూడాలన్నారు.ఉపాధి హామీ పథకం ద్వారా పేద ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉంటుందన్నారు.ఉపాధి హామీ పనుల్లో పాల్గొనే కూలీలకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తుందన్నారు.ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ వికలాంగులకు ఉపాధిహామీ పథకం ద్వారా పనులను కల్పించాలన్నారు.ఉపాధి పనుల్లో పాల్గొనే కూలీలందరికీ రోజుకు రూ.265 లు వచ్చే విధంగా పని కల్పించాలన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లకు ఇరువైపుల మొక్కలను నాటించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రమోహన్,ఏపిఓ లక్ష్మీపతి,ఏపిఓ ఉప్పాల నాగరాజు,టెక్నికల్ అసిస్టెంట్ రవి,ఫీల్డ్ అసిస్టెంట్లు సురేష్,ధర్మారావు,సునీల్,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ విద్యార్థికి పీహెచ్‌డీ

**పొన్నూరు, జూన్ 22, ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్టుమెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన షేక్ సాయిబాబు అనే విద్యార్థికి విజ్ఞాన్స్ యూనివర్సిటీ గురువారం పీహెచ్‌డీ పట్టా అందజేసిందని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ



సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మినరాలజీ అండ్ జియోకెమిస్ట్రీ ఆఫ్ ద సెడిమెంట్స్ ఇన్ రివర్స్ అండ్ యాష్యురీస్ అలాంగ్ ద ఈస్ట్ కోస్ట్ ఆఫ్ ఇండియా అనే అంశంపై విద్యార్థి పరిశోధన చేశారని తెలియజేశారు. యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ కెమిస్ట్రీ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎన్.సత్యశ్రీ, సివిల్ విభాగానికి చెందిన సీనియర్ సైంటిస్ట్ వి.పూర్ణచంద్రరావులు సంయుక్త గైడ్‌లుగా వ్యవహరించారని వెల్లడించారు. విద్యార్థి తన పరిశోధనలో భాగంగా మొత్తం 3ఎస్‌సీఐఈ పేపర్లు పబ్లిష్ చేశారని తెలియజేసింది. పీహెచ్‌డీ పట్టా పొందిన షేక్ సాయిబాబును వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు

# మంచి పాత్రికేయుడిని కోల్పోవడం చాలా బాధాకరం

**- అర్బన్ సిఐ మాతంగి బాబి**

**పొన్నూరు, జూన్ 22, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తన లేఖిని ద్వారా లిఖించి పరిష్కారానికి కృషి చేసిన మహనీయుడు షేక్ కరీముల్లా అని అర్బన్ సిఐ మాతంగి బాబి అన్నారు. స్థానిక అబ్దుల్ కలాం షాదీఖానాలో గురువారం సీనియర్ పాత్రికేయుడు



షేక్ కరీముల్లా సంస్మరణ సభ జరిగింది. ఈ సందర్భంగా సిఐ బాబి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి ప్రజా సమస్యలపై కథాలను ప్రచురిస్తూ ఎన్నో సమస్యలు పరిష్కారానికి విలేకర్లు చేస్తున్న సేవలు మరువరానివన్నారు. కరీముల్లా సుదీర్ఘకాలం పాత్రికేయుడిగా ఉండి ఈ ప్రాంత ప్రజల మన్ననలు పొందడం అంటే ఆయన చేసిన సేవలే నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు తోట రాంబాబు మాట్లాడుతూ షేక్ కరీముల్లా మృతి పాత్రికేయరంగానికి తీరనిలోటన్నారు. తన తోటి విలేకర్లను ఆప్యాయంగా పలకరిస్తూ ఒక మంచి స్నేహితుడిగా, హితుడిగా కలిసిపోయేవారన్నారు. వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సీనియర్ అయినప్పటికీ ఇతర విలేకర్ల వద్ద ఎప్పుడూ తాను సీనియర్ అనే అహంబావాన్ని ప్రదర్శించిన మంచి మనసున్న వ్యక్తి కరీముల్లా అని కొనియాడారు. తన కథనాలను ద్వారా అధికారులు ప్రజాప్రతినిధులను స్పందించే విధంగా చేశారన్నారు. తొలుత కరీముల్లా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు, న్యాయవాది షేక్ బాజిసాహెబ్, సిపిఐ నాయకుడు ఆరేటి రామారావు, టిడిపి నాయకుడు పఠాన్ అహ్మద్‌ఖాన్, ఆంధ్ర ముస్లింలీగ్ పార్టీ వ్యవస్థాపకులు మౌలానా అల్తాఫ్ రెహమాన్ మురాది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

# ఇంటినిర్మాణాలు నూరుశాతం చేపట్టాల్సిందే

**- గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్**

**పొన్నూరు, జూన్ 22, ప్రభాతవార్త:** జగనన్న కాలనీలలో నూరుశాతం ఇంటి నిర్మాణాలు చేపట్టేందుకు అవసరమైన మౌళిక వసతులను కల్పించాలని గృహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వేణుగోపాల్ కింది స్థాయి అధికారులను ఆదేశించారు. నిడుబ్రోలు జగనన్న కాలనీల వద్ద గ్రామీణ ప్రాంతాల వారికి వచ్చిన సుమారు 9ఎకరాల స్థలాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఇంటి నిర్మాణాలు చేసుకొనేందుకు రోడ్లు, విద్యుత్, నీటి వసతి కల్పించాలని



ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చే విధంగా అధికారులు అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసినప్పుడే లక్ష్యం చేరుకోవడం సాధ్యమవుతుందన్నారు. ఇంటి నిర్మాణాలను స్థలాన్ని కొనుగోలు చేసి లబ్దిదారులకు ఇచ్చినప్పుడు అందులో వారు ఇంటి నిర్మాణాలు చేపట్టకపోతే ప్రభుత్వ లక్ష్యం ఎలా నెరవేరుతుందని ప్రశ్నించారు. విద్యుత్, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇతర శాఖల అధికారులు ఈ లేఅవుట్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి లబ్దిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టే విధంగా చూడాలన్నారు. అదే విధంగా మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలోని లేఅవుట్‌ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్, పంచాయితీరాజ్ డిఇ కేశవరావు, గృహనిర్మాణశాఖ ఎఈ రాజశేఖరరెడ్డి తదితరులున్నారు.

## బాధితులకు అండగా ఎమ్మెల్యే శంకరరావు

**అచ్చంపేట, జూన్ 22 ప్రభాతవార్త** : అగ్ని ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అండగా నిలిచారు. మండలంలోని పెదపాలెం గ్రామంలో అగ్ని ప్రమాదం జరగడంతో స్థానికులు నష్టపోయారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమాచారం తెలుసుకొని వారికి వ్యక్తిగతంగా సహాయం అందజేశారు. అదే విధంగా ప్రభుత్వపరంగా చేయూతనిచ్చారు. కొన్ని స్వచ్ఛంధ సంస్థల సహకారంతో మరింత సహాయం చేస్తానని తెలిపారు. గతంలో రూ.50 వేలు వ్యక్తిగతంగా అందజేయడం జరిగిందన్నారు. గృహ నిర్మాణశాఖ, రెవిన్యూశాఖ సహకారంతో ఇంటి స్థలం ఇచ్చామన్నారు. వైకాపా సోషల్ మీడియా టీం రూ.లక్ష నగదును అందించడం జరిగిందన్నారు. అదే విధంగా నిత్యావసరాలు, దుప్పట్లు, బియ్యం ఇచ్చామని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకరరావు వెంట ఆయన సతీమణి వసంతకుమారి, స్థానిక పార్టీ నాయకులు ఉన్నారు.



## వైకాపా కుటుంబానికి ఎమ్మెల్యే శంకరరావు పరామర్శ

**క్రోసూరు, జూన్ 22 ప్రభాతవార్త** : మండలంలోని క్రోసూరు గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కుటుంబాన్ని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గురువారం పరామర్శించారు. గ్రామానికి చెందిన మర్రి పాపిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో కనుమూశారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వారి ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఆయన మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చారు

**కారంపూడి, జూన్ 22 ప్రభాతవార్తః** కొన్ని సంవత్సరాలుగా పాఠశాలలో విద్యార్థులకు విద్యనందించి ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చారని వైసీపీ మండల కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం మండలంలోని పేటసన్నిగండ్ల గ్రామ పరిధిలోని బాలచంద్రానగర్ పరిధిలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ప్రభుత్వం ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహించడంతో బదిలీపై వెళ్తున్న బి విజయలక్ష్మి, పి రాధాకృష్ణమూర్తి, ఎంవి వసంతకుమార్, బాలాజీనాయక్‌లను ఘనంగా సన్మానించారు. పాఠశాలలో అభివృద్ధి చేసి ఉత్తమ సేవలందించారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటి చైర్మన్ శ్యాంసోన్, వైసీపీ నేతలు ఉన్నం గిరి, అంజి, గుండాల నరసింహారావు, హెచ్‌ఎం రాఘవరావు, ఉపాధ్యాయులు శివకుమార్, శ్రీరాములు, హనుమాయమ్మ, విజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్త స్వరాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## గుంతలు పూడ్చండి మహా ప్రభో

### సీపీఐ మండల కార్యదర్శి సైదా

**కారంపూడి, జూన్ 22 ప్రభాతవార్తః** ఎటు చూసినా గుంతలమయం, వాహనదారులు, ప్రజలు ఇబ్బందులను గుర్తించి ఆర్అండ్‌బి అధికారులు గుంతలు పూడ్చండి మహాప్రభో అని సీపీఐ మండల కార్యదర్శి షేక్ సైదా అన్నారు. కారంపూడిలోని బస్టాండ్ సెంటర్లో భారీగా గుంతలు పడి వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వినుకొండ రోడ్డులోని ఎన్ఎస్‌పీ బ్రిడ్జి, మాచర్ల రహదారిలోని బ్యాంకు సెంటర్ వద్ద రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పది రోజులపాటు కారంపూడిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించినా ఆర్అండ్‌బి అధికారులు గుంతలు పూడ్చిన పాపాన పోలేదన్నారు. గుంతల కారణంగా ట్రాఫిక్ సమస్య, ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వర్షాలు ప్రారంభమయ్యాయని, వర్షపు నీరు గుంతల్లో చేరి పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆర్అండ్‌బి అధికారులు గుంతలు పూడ్చాలని కోరారు. ఆయన వెంట సీపీఐ నాయకులు సూరె హనుమంతురావు, వెంకటశివయ్య, ఇందూరి శ్రీను, మేకపోతు చినకోటిరెడ్డి, గాలం శ్రీను తదితరులు ఉన్నారు.



## ఇంటి పన్ను నిధులు స్వాహా..?

### మా నిధులు మా ఇష్టం ః నిర్లక్ష్యంగా సమాధానమిచ్చిన పంచాయతీ కార్యదర్శి

**కారంపూడి, జూన్ 22 ప్రభాతవార్తః** ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేడు అన్న చందానా గ్రామ పంచాయతీలో ఇంటి పన్ను నిధులు స్వాహా జరిగిన వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండలంలోని గాదెవారిపల్లె గ్రామంలో 2021-22 ఆర్థిక సంవత్సరంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన పాండురంగారావు రూ. 1.50 లక్షలు ఇంటి పన్ను నిధులు స్వాహా చేసినట్లు తెలుస్తోంది. ఇంటి పన్ను వసూలు చేయాలని అప్పటి కార్యదర్శి పాండురంగారావు వాలంటీర్లను ఆదేశించారు. పన్ను వసూలు చేసి వాలంటీర్లు కార్యదర్శికి అప్పగించారు. పంచాయతీ గుమ్మస్తా, కార్యదర్శి ఆ నిధులను స్వాహా చేశారు. ప్రజల సొమ్మును దారాదత్తంగా వినియోగించుకొని గ్రామ పంచాయతీకి మొండిచేయి చూపారు. ఆ సమయంలో పేటసన్నిగండ్ల గ్రామానికి కార్యదర్శిగా కొనసాగుతూ గాదెవారిపల్లెకు ఇన్‌చార్జి కార్యదర్శి బాధ్యతలు తీసుకున్నారు. కార్యదర్శుల బదిలీలో భాగంగా మాచవరం మండలం పిల్లుట్లకు బదిలీపై వెళ్లారు. నిధులు స్వాహా విషయం బయటకు రాదనుకున్న కార్యదర్శి పాండురంగారావు ఎట్టకేలకు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నిధులు వెంటనే గ్రామ పంచాయతీకి అప్పగించాలని ఒత్తిడి రావడంతో గురువారం లెక్కలు చూసేందుకు మండల పరిషత్ కార్యాలయానికి వచ్చారు. నిధులు స్వాహా విషయం బట్టబయలు కావడంతో ఏమీ జరగనట్లు బుకాయిస్తూ నిర్లక్ష్యంగా సమాధానమిస్తూ వెళ్లిపోయారు. పంచాయతీ జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఇంటి పన్ను నిధులు స్వాహా విషయంపై పూర్తిస్థాయిలో విచారించి పాండురంగారావు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రోటరీ క్లబ్ సేవలను విస్తృత పరచాలి

### క్లబ్ గవర్నర్లు

**మాచర్ల, జూన్ 22ః**

రోటరీ క్లబ్ సేవలను మరింత విస్తృత పరచాలని ఆ క్లబ్ గవర్నర్లు సూచించారు. నూతనంగా క్లబ్ డైరెక్టర్లుగా ఎన్నికైన వారికి పట్టణంలోని రింగురోడ్డు వద్ద గల వైభవ్ రెసిడెన్సీ లో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి క్లబ్ అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి అధ్యక్షత వహించారు. జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమావేశానికి హాజరైన క్లబ్ గవర్నర్లు పలు సలహాలు, సూచనలను అందించారు. ఈ సమావేశంలో గవర్నర్లు తాళ్ల రాజశేఖరరెడ్డి, బూసిరెడ్డి శంకర్‌రెడ్డి, శంకర్‌రావు, ట్రైనర్ మామిడి సుబ్బారావు, డాక్టర్ రామకోటయ్య, తిర్లిక శ్రీనివాసరావు, కాలంగి నాగేశ్వరరావు, డాక్టర్ మురహరిరావు, శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.




# పల్నాడు జిల్లా వార్త



**పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,**

## టిడ్కో ఇళ్ళకు రూ.4 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్

**నరసరావుపేట, జూన్ 22 ప్రభాతవార్త** : టిడ్కో ఇళ్ళకు రూ.4 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం విద్యుత్ సబ్‌స్టేషన్‌కు శంఖుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడ్కో గృహాలలో నివసించే వారి కి ఇప్పటికే డ్రైయినేజీ వ్యవస్థ, మంచినీరు ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా ప్రత్యేకంగా రూ.4 కోట్లతో సబ్‌స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా కల్వర్టును నిర్మించడం జరిగిందని, మెయిన్‌రోడ్డు వరకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సి.సి.రోడ్డు నిర్మాణం చేశామన్నారు. అదే విధంగా మంచినీటిని సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను నిర్మించనున్నట్లు తెలిపారు. 625 మందికి ఫస్ట్ ఫేజ్‌లో పూర్తిగా అర్హులైన వారికి ఇళ్లు ఇవ్వడం జరిగిందన్నారు. మిగిలిన 900 మందికి అన్ని అర్హతలు ఉన్నవారికి ఉన్నవారికి మాత్రమే ఇళ్ళు కేటాయిస్తామన్నారు. టిడిపి హయాంలో ఇతర గ్రామాలలో ఉన్నవారు, పొలాలు ఉన్నవారికి, ఇల్లు ఉన్నవారికి టిడ్కో ఇళ్ళను కేటాయించారని, ఆ లిస్ట్ మొత్తం అధికారులు ప్రకటిస్తారని అట్టివారు అనరు ్హలన్నారు. కోర్టు సమస్యలు లేని 625 మందికి నేరుగా ఇళ్ళు ఇవ్వడం జరిగిందన్నారు. ఇష్టమొచ్చినట్లు నోటితో మాట్లాడటం టిడిపి నాయకులకు తగదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో పూడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, విద్యుత్‌శాఖ అధికారులు, లబ్దిదారులు పాల్గొన్నారు.



## ఉప్పలపాడు వద్ద చోరీ కేసును ఛేధించిన పోలీసులు

**నరసరావుపేట, జూన్ 22 ప్రభాతవార్త** : మండలంలోని ఉప్పలపాడు గ్రామం వద్ద జరిగిన చోరీ సంఘటన మిస్టరీని గ్రామీణ పోలీసులు ఛేధించారు. వివరాలను డిఎస్పీ కార్యాలయంలో గురువారం తెలియజేశారు. డిఎస్పీ కె.వి.మహేష్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఉప్పలపాడు గ్రామ శివారులోని ఏఎంరెడ్డి కళాశాల వద్ద సంఘటన జరిగిందన్నారు. రోడ్డుపై బొప్పాయి కాయలు అమ్మే ప్రాంతంలో దారి కాచి నిందితులు చోరీకి పాల్పడ్డారని తెలిపారు. నరసరావుపేటకు చెందిన పవన్, మహేష్, వెంకటేశ్వర్లుతో పాటు వారికి చోరీ సంఘటనలో శ్రీనివాసరావు సహకరించారని తెలిపారు. మహేష్‌పై గతంలోనూ చోరీ కేసులు ఉన్నాయన్నారు. బాధితుడు ఎన్.వెంకటేశ్వరరెడ్డి బైక్‌పై వెళ్తుండగా అతనిని అడ్డగించి అతని వద్ద ఉన్న రూ.26 వేలు నగదు, సెల్‌ఫోన్, ద్విచక్ర వాహనాన్ని చోరీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా మరో ప్రాంతంలోనూ ఇదే విధమైన చోరీకి నిందితులు పాల్పడ్డారని డిఎస్పీ కె.వి.మహేష్ పేర్కొన్నారు. ఈ సంఘటనలో నిందితులను అరెస్ట్ చేయడంలో కీలకపాత్ర పోషించిన సి.ఐ. భక్తవత్సలరెడ్డి, ఎస్.ఐ.లు బాలనాగిరెడ్డి, హజరత్తయ్య, వారి సిబ్బందిని డిఎస్పీ కె.వి.మహేష్ అభినందించారు.



## రొంపిచర్లలో డాక్టర్ అరవింద్‌బాబు పర్యటన

**రొంపిచర్ల, జూన్ 22 ప్రభాతవార్త** : మండలంలోని అలవాల గ్రామంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెన్నా నాగేంద్రమ్మకు ప్రాణహాని ఉందని తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు నాగేంద్రమ్మకు రక్షణగా నిలవాలని సూచించారు. వారి కుటుంబానికి పార్టీతో పాటు తాను వ్యక్తిగతంగా అండగా నిలుస్తానన్నారు. 2024లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. పోలీసులు పద్ధతి మార్చుకోవాలన్నారు. బాలకోటిరెడ్డి హత్యతో సంబంధం ఉన్నవారిని వదిలిపెట్టబోమని డాక్టర్ అరవింద్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## గడువులోగా ఆస్తి పన్ను చెల్లిస్తే వడ్డీ రాయితీ

**నరసరావుపేట, జూన్ 22 ప్రభాతవార్త** : గడువులోగా ఆస్తి పన్ను చెల్లిస్తే వడ్డీ రాయితీ ఇస్తామని మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్‌రావు గురువారం తెలియజేశారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2023-2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చెల్లించాల్సిన ఆస్తిపన్నుపై వడ్డీ లేకుండా ఈ నెలాఖరు వరకు గడువు ఇస్తున్నట్లు తెలిపారు. బకాయిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆస్తి పన్ను, ఖాళీ స్థలం పన్ను ఈ నెలాఖరులోగా చెల్లించాలన్నారు. జూలై 1 నుండి పన్ను బకాయిలపై రూ.100లకు రెండు శాతం వంతున వడ్డీ కలిపి చెల్లించాల్సి వస్తుందని కమిషనర్ రామ్మోహన్‌రావు ఈ సందర్భంగా తెలియజేశారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం

### ఎమ్మెల్యే పీఆర్కే

**మాచర్ల, జూన్ 22 ప్రభాతవార్తః** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని వీవీఎస్ గార్డెన్స్‌లో గురువారం జరిగిన ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాచర్ల నియోజకవర్గంలో పర్యటించనున్నారని, ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు బాధ్యతయుతంగా వ్యవహరించినప్పుడే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేరుతాయన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ మాట్లాడుతూ త్వరలోనే చేపట్టనున్న జగనన్న సురక్ష పథకంపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. బాధ్యతయుతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే పీఆర్కే, కలెక్టర్ శివశంకర్‌ను గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి, గురజాల ఆర్డీవో అద్దెయ్య, జిల్లా వ్యవసాయ సలహ మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చిరుజల్లులోనే గడపగడపకు మనప్రభుత్వం

**గురజాల, జూన్ 22 ప్రభాతవార్తః** మండలంలోని మాడుగుల గ్రామంలో గురువారం సాయంత్రం స్థానిక శాసనసభ్యుడు కాసు మహేష్‌రెడ్డి చిరుజల్లు లోనే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. గ్రామంలో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానన్నారు. అనంతరం నూతన సచివాలయ బిల్డింగ్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి మురళీధరరెడ్డి, మండల కన్వీనర్ గాంధీ, గురజాల నగర పంచాయతీ వైస్ చైర్మన్ బడేజాని, మార్కెట్‌యార్డు చైర్మన్ ఆంధ్రయ్య, నాగుల్‌మేస్త్రి తదితరులు పాల్గొన్నారు.



## ప్రగతిపథంలో వినుకొండ పుస్తక పంపిణీ

**బొల్లావల్లి, జూన్ 22, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి సహాయ, సహకారాలతో వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నాయకత్వంలో వినుకొండ నియోజకవర్గంలో గత నాలుగేళ్ళలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని మండల వైకాపా నాయకులు అన్నారు. ఈ మేరకు వినుకొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రగతి పథంలో వినుకొండ అనే పుస్తకాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నాలుగేళ్ళ ఆనర్స్ డిగ్రీ పై అవగాహన కార్యక్రమం......

**వినుకొండ, జూన్22, ప్రభాతవార్త:** స్థానిక కొత్తపేటలోని కృష్ణవేని డిగ్రీ కాలేజి నందు ఈ నెల 24వ తేది ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు నాలుగేళ్ళ ఆనర్స్ డిగ్రీ కోర్సుపై ఉచిత అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ప్రిన్సిపల్ ఆర్. యోగయ్య తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## లెప్రసీపై అవగాహన కార్యక్రమం

**వినుకొండ, జూన్22, ప్రభాతవార్త:**

స్థానిక ఎన్ఎస్‌పి కాలనీలోని ఆరోగ్య కేంద్రం నందు ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు, వాలంటీర్లకు లెప్రసీ కేసు డిటెక్షన్ క్యాంపెయిన్‌పై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన డిప్యూటి పారా మెడికల్ ఆఫీసర్ పి. ప్రభాకర్ లెప్రసీ వ్యాధి లక్షణాలు గుర్ ్తంచే విధంగా అనేక అంశాలపై మాట్లాడి అవగాహన కల్పించారు. ఈ నెల 26 నుంచి వచ్చే నెల 16 తేది వరకు ప్రతి ఆశా కార్యకర్త ప్రతి ఇంటిని సందర్శించి వ్యాది లక్షనాలు ఉన్న వారిని గుర్తించి నమోదు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ పర్వీన్ బేగం, డాక్టర్ కౌషిక్, పి. ప్రభాకర్‌రెడ్డి, హెచ్‌వి రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.




## వైకాపా పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**వినుకొండ, జూన్22, ప్రభాతవార్త:**

మండలంలోని పెదకంచర్ల గ్రామంలో రెండవ రోజు గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ గ్రామస్తులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైకాపా పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు వాటి ద్వారా పొందిన లబ్దిని తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిసు ్తన్న ప్రభుత్వం సీఎం జగనన్నది అని చెప్పారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి మంత్రి అంబటి పరామర్శ

**సత్తెనపల్లి, జూన్ 22 ప్రభాతవార్త** : పట్టణంలోని 20వ వార్డుకు చెందిన వైకాపా నాయకుని కుటుంబాన్ని గురువారం రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు పరామర్శించారు. వార్డు నాయకులు దాసరి తిరుపతిరావు తండ్రి వెంకటసుబ్బయ్య సంవత్సరిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సుబ్బయ్య చిత్రపటాని కి మంత్రి అంబటి రాంబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి అంబటితో పాటు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు ఉన్నారు.

## మండలంలో మాజీమంత్రి కన్నా పర్యటన

**సత్తెనపల్లి, జూన్ 22 ప్రభాతవార్త** : మండలంలో మాజీమంత్రి కన్నా లక్ష్మీనారాయణ గురువారం పర్యటించారు. నవ్యాంధ్ర ప్రజలకు భరోసా కల్పించి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. భృగుబండ గ్రామంలో గ్రామస్తులను కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. అన్నివర్గాలకు మంచి చేసే భరోసాను ఆయన తన మినీ మేనిఫెస్టో ద్వారా ప్రకటించారని తెలియజేశారు. కన్నా లక్ష్మీనారాయణ వెంట నాయకులు ఆళ్ళ అమరేశ్వరరావు, మాజీ సర్పంచ్ వెంకటరామయ్య, చిన్నబాబు, శ్రీనివాస యాదవ్, వెంకటేశ్వర్లు, కాశయ్య, బాబూరావు, కట్టా రమేష్ పాల్గొన్నారు.

**పట్టణంలో కన్నా పర్యటన...**పట్టణంలోని 4, 7 వార్డులలో భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు జానకిరామయ్య తన అనుచరులతో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రజలకు భరోసాను ఇస్తూ చంద్రబాబు ముందుకు వెళ్తున్నారని, ఆయనకు అండగా నిలవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఎల్లినేడి రామస్వామి, నాయకులు చౌట శ్రీనివాసరావు, కటకం రామకృష్ణ, చిన్నబాబు, నరేష్, షేక్.బాబు, సుధాకర్, కంభాల వెంకటేశ్వర్లు, జె.శ్రీనివాసరావు, ఎల్.రవి పాల్గొన్నారు.




## విద్యుత్ తీగలు తగిలి జీవాలు మృతి

**క్రోసూరు, జూన్ 22 ప్రభాతవార్త** : మండలంలోని అనంతవరం గ్రామంలో కొజ్జా వేణు కు చెందిన మూడు మేకలు విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే చనిపోయాయి. ఎస్.టి.సామాజిక వర్గానికి చెందిన వేణు మేకలే జీవన ఆధారంగా బ్రతుకుతున్నాడు. విద్యుత్‌శాఖ నిర్లక్ష్యం వలన ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. మేకల విలువ సుమారు రూ.60 వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు. ప్రభుత్వం తనకు న్యాయం చేయాలని వేణు కోరారు.

## జలమయమైన తహశీల్దార్ కార్యాలయం

**సత్తెనపల్లి, జూన్ 22 ప్రభాతవార్త** : పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం భారీ వర్షానికి నీటితో నిండిపోయింది. కార్యాలయ సిబ్బంది కనీసం కూర్చునేందుకు సైతం అవకాశం లేకుండా పోయింది. మినీ స్విమ్మింగ్ ఫూల్‌గా కార్యాలయం మారడంపై కార్యాలయ సిబ్బందితో పాటు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. నూతన భవనాన్ని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు. ప్రజలకు, సిబ్బందికి వర్షం వస్తే ఇబ్బంది లేకుండా చూడాలని, నూతన బిల్డింగ్‌ను త్వరగా ప్రారంభించాలని కోరుతున్నారు.



## జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం

**పెదకూరపాడు, జూన్ 22 ప్రభాతవార్త** : మండలంలోని గారెపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం జరిగింది. 2023 ఏప్రిల్‌లో జరిగిన 10వ తరగతి పరీక్షల్లో మొదటి ర్యాంక్ సాధించిన నూర్‌బాషా సాధ్వికాకు రూ.3వేలు, స్వర్ణ పతకం, సర్టిఫికెట్ అందించారు. రెండవ ర్యాంక్ సాధించిన డి.మూర్తి అశోక్‌కు రూ.2 వేలు నగదు, వెండి పతకం, సర్టిఫికెట్ అందించారు. మూడవ ర్యాంక్ సాధించిన ఎ.లిఖిత శాంభవికి రూ.1000లు నగదు, కాంస్య పతకం, సర్టిఫికెట్‌ను జెడ్పీటీసీ కంకణాల స్వర్ణకుమారి శివాజీ ప్రధానం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి చేసిన కృషిని వారు తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు 200 స్టీల్ ప్లేట్లను కంకణాల చంద్రయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణేష్ మాధవరావు, ఎంపిటిసి గోలి యల్లమందయ్య, కె.వెంకటేశ్వరరావు, హెచ్‌ఎం శివనాగేశ్వరరావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# 'భోళాశంకర్' నుంచి మరో గిఫ్ట్ !

మెగాస్టార్ చిరంజీవి, స్టైలిష్ ఫిల్మ్ మేకర్ మెహర్‌రమేష్ కాంబినేషన్‌లో వస్తున్న మొదటిసినిమా భోళాశంకర్.. ఇటీవల బోళా మ్యూజిక్ మానియా మొదలైంది..సినిమాలో మొదటిపాట విడుదల చేయగా అద్భుతమైన స్పందన వచ్చింది. సినిమా నుంచి విడుదలచేసిన పోస్టర్లు అభిమానుల్లో, ఆడియెన్స్‌లో సినిమాపై హైప్ పెంచాయి.. ఇపుడు భోళాశంకర్ నుంచి మరో గిఫ్ట్ రెడీ



అయ్యింది.. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. .ఈచిత్రం టీజర్ జూన్ 24న విడుదల కానుంది.. ఈసందర్భంగా విడుదల చేసిన చిరంజీవి కొత్త స్టిల్ సూపర్‌గా ఉంది.. బ్లాక్ జీన్స్, బ్లాక్ టీ షర్ట్ పై చెక్ షర్ట్ వేసిన మెగాస్టార్ వాకింగ్ స్టైల్, ఆ లుక్‌లో ఇంటెన్సిటీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి.. మహతిస్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. లిరికల్ వీడియోలో కొన్ని స్టెప్స్ చూపించినా, అవి వైరల్ అయ్యాయి. టీజర్ రిలీజ్ కోసం మెగాఫ్యాన్స్, ఆడియెన్స్ వెయిట్ చేస్తున్నారు. అనిల్ సుంకర ఎకెఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో తమన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.కీర్తిసురేష్ చిరంజీవికి సిస్టర్‌గా కన్పించబోతోంది.. సుశాంత్ లవర్ బాయ్ తరహా పాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# విజయ్ 'లియో' ఫస్ట్‌లుక్, లిరికల్ వీడియో

దళపతి విజయ్, లోకేష్ కనగరాజ్ క్రేజీ ప్రాజెక్టు లియో కోసం దేశవ్యాప్తంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఈసినిమా టైటిల్ పోస్టర్ పవర్‌ఫుల్ వీడియోలోవిజయ్ రగ్గడ్‌గా కన్పించారు. గురువారం విజయ్ పుట్టినరోజు సందర భంగా మేకర్స్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. పోస్టర్‌లో విజయ్ ఎవరినో స్లెడ్జ్‌హామర్‌తో కొడుతున్నట్టు వైల్డ్ అండ్ ఇంటెన్స్ అవతార్‌లో కన్పించారు.



దెబ్బ పడిన తర్వాత రక్తం, పళ్లు గాలిలో ఎగరటం చూడవచ్చు.. విజయ్ పక్కన హైనాను గమనించవచ్చు.. మొత్తం మీద పోస్టర్ లియో యాక్షన్‌లో ఎక్కువగా ఉంటుందని సూచిస్తోంది. విజయ్ బర్త్‌డే సందర్భంగా టీం ఫస్ట్‌సింగిల్ 'నా రెడీ' లిరికల్ వీడియోను కూడ విడుదల చేశారు. ఫుల్ బీట్స్‌తో ఉన్న ఈ పాట ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గామారింది.. 7స్క్రీన్‌స్టూడియోస్‌పై ఎస్‌ఎస్ లలిత్ కుమార్‌నిర్మిస్తున్నారు. జగదీష్ పళనిసామి సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రంలో భారీతారాగణం కన్పించనుంది.. విజయ్ సరసన త్రిష కృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. సంజయ్ దత్, ప్రియా ఆనంద్, అర్జున్ ఫరా , గౌతమ్ మీనన్, మిస్కిన్, మన్సూర్ ఆలీఖాన్,మాధ్యూ థామస్, శాండీ మాస్టర్ తదితరులు నటిస్తున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 19న ఈచిత్రం విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.

# శివ కార్తికేయన్ 'మహావీరుడు' సెకండ్ సింగిల్



హీరో శివకార్తికేయన్, 'మండేలా' ఫేం మనోన్ అశ్విన్ దర్శకత్వంలో చేస్తున్న ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మహావీరుడు. శాంతి టాకీస్ పతాకంపై అరుణ్ విశ్వ నిర్మిస్తున్నారు.. స్టార్‌డైరెక్టర్ శంకర్ కూతురు ఆదితి శంకర్ ఈసినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది.. భరత్ శంకర్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా రెండో సింగిల్ 'బంగారుపేటలోన..'ను విడుదల చేశారు. బంగారుపేటలోన పాట బ్యూటిఫుల్ కంపోజిషన్ తో ఇన్‌స్టెంట్‌గా కనెక్ట్ అవుతుంది. భరత్ ఈ పాటకు హై బీట్‌లను అందించి ఆదితిశంకర్‌తో కలిసి ఎనర్జిటిక్‌గా ఆలపించారు. ఈ పాటలో శివకార్తికేయన్, ఆదితి బ్యూటి ఫుల్ కెమిస్ట్రీనిపంచుకున్నారు. ప్రముఖ నిర్మాణ, పంపిణీ సంస్థ ఏషియన్ సినిమాస్ ఈచిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో గ్రాండ్‌గా రిలీజ్ చేయనుంది.. జూలై 14న ఈచిత్రంప్రేక్షకుల ముందుకు రాబోతోంది..

# 'నటరత్నాలు' పాటలు విడుదల

సుదర్శన్, రంగస్థలం మహేష్, అర్జున్ తేజ్ కీలకపాత్రలుగా నర్రా శివనాగు దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'నటరత్నాలు'.. ఇనయా సుల్తాన హీరోయిన్... మర్డర్ మిస్టరీ క్రైం థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈచిత్రానిన ఎవరెస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డాక్టర్ దివ్య నిర్మిస్తున్నారు.. ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌నుహైదరాబాద్‌లఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తెదేపా మాజీఎమ్మెల్యే సీనియర్‌నేత యరపతినేని శ్రీనివాసరావు ఆడియో సిడిలను ఆవిష్కరించారు. దివ్యవాణి, డాక్టర్ పద్మ,



చికోటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. యరపతినేని మాట్లాడుతూ, గతంలో నేనుకొన్ని ఆడియో వేడుకలకు వచ్చానని, కర్నూలులో జరిగిన ఇంట్లో ఇల్లాలు వంటింట్లో ప్రియురాలు చిత్రం వేడుక జరిగినపుడు లక్షమందికి పైగా హాజరయ్యారని, కానీ ఆసినిమాకు నాకు నచ్చలేదన్నారు. సమరసింహారెడ్డి, నరసింహనాయుడు,మిర్చి తరహా చిత్రాలంటే నాకు ఇష్టం అన్నారు. ఈచిత్రం బాగా నడుస్తుందని భావిస్తున్నానని అన్నారు. యూనిట్‌కు శుభాకాంక్షలు అంటూ తెలిపారు. నా బయోపిక్ ఎన్నికల ముందు కాదు తర్వాత రావాలని చెప్పానని, బాహుబలి బడ్జెట్ రేంజ్‌లో ఆసినిమా ఉంటుందన్నారు. కార్యక్రమంలోచికోటి ప్రవీణ్, డాక్టర్ పద్మ, సుప్రీంబాబు, రవికుమార్ చౌదరి, దర్శకుడు శివనాగు,నిర్మాత దివ్య, తదితరులు మాట్లాడారు.



# మేనేజర్‌తో విభేదాలు లేవు, ఇకపై విడిగా కెరీర్ సాగిస్తాం: రష్మిక మందన్న

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న తన మేనేజర్‌తోఇక కలిసి పనిచేయటం లేదనే విషయంపై మీడియాలోపలు కథనాలు వస్తున్నాయి. మేనేజర్‌తో విభేదాల కారణంగానే రష్మిక ఆయనతో వర్క్ చేయటం లేదంటూ టాక్ విన్పిస్తోంది. ఈనేపథ్యంలో రూమర్స్ పై రష్మిక స్పందించారు. తాము విడిగా పనిచేయాలని నిర్ణయించుకోవటం వెనుక ఎలాంటి గొడవలు లేవని తెలిపారామె.. ఆరోగ్యకర వాతావరణంలో కలిసి పనిచేశాం... పరస్పన ఒప్పందంతో విడిగా కెరీర్‌లో ముందుకు సాగాలని నిర్ణయించుకున్నామన్నారు. ప్రొఫెషనల్‌గా ఉండే వాళ్లం కాబట్టి కలిసి వర్క్‌చేశామన్నారు. ఇపుడు అంతే హుందాగా విడిగా పనిచేయాలని అనుకుంటున్నామని రష్మిక, ఆమె మేనేజర్ తాజాగా విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

**యంగ్ హీరో శివ కందుకూరి హీరోగా నటించిన తాజా చిత్రం 'మనుచరిత్ర'... ఇంటెన్స్ లవ్‌స్టోరీగా రూపొందిన ఈచిత్రంలో మేఘా ఆకాష్ ప్రియా వడ్లమాని, ప్రగతి శ్రీవాత్సవ్ కథనాయికలు. ప్రొద్దుటూరు టాకీస్ పతాకంపై ఎన్.శ్రీనివాసరెడ్డి నిర్మించారు.. భరత్ పెదగాని దర్శకుడిగా పరిచయంఅవుతున్నారు.. జూన్ 23న ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈసందర్భంగా హీరో శివ కందుకూరి మీడియాతో మాట్లాడారు.**

# 'మనుచరిత్ర' కథలో భాగంగా ఫైట్స్, సీన్స్

**'మనుచరిత్ర' టైటిల్ వెనుక కథేంటి? మీ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?**

నేను టైటిల్ రోల్ ప్లే చేశా... నా పాత్ర పేరు మను.. అతడి ఏడెనిమిదేళ్ల జీవితాన్ని సినిమాలో చూపిస్తున్నాం..అందుకే మనుచరిత్ర అనే టైటిల్ యాప్ట్ అన్పించింది. ట్రైలర్‌లో చూపించినట్టు మను క్యారెక్టర్‌లో డిఫరెంట్ షేడ్స్ ఉంటాయి. ఒక కాలేజీ స్టూడెంట్ ఎందుకుఅలా అయ్యాడనేది మేం చెబుతున్నాం.. అందులో బ్యూటిఫుల్ లవ్‌స్టోరీ చెప్పే ప్రయత్నం చేశాం.. మనం కొత్తగా ఏ



ప్రేమకథను చెప్పలేం,, నేపథ్యమే కథను కొత్తగా మారుస్తుంది. వరంగల్ గూండాయిజం నేపథ్యంలో దర్శకుడు కథ రాశారు.. అందరూ రిలేట్ చేసుకునేలా క్యారెక్టర్ ఉంటుంది. అలాగే చాలా షేడ్స్ ఉంటాయి.

**మీరు ఇప్పటి వరకు చేసినవి సాఫ్ట్ క్యారెక్టర్లు.. ఇందులో రఫ్ క్యారెక్టర్ చేశారు, ప్రిపరేషన్ ఏమైనా?**

క్రెడిట్ అంతా దృకుడు భరత్‌గారికి ఇవ్వాలి.. నాకు ఫస్ట్‌టైమ్ స్టోరీ నెరేట్ చేసినపుడు మూడు గంటలు చెప్పారు.. ప్రతిదీ డిటైలింగ్‌గా నేరేట్ చేశారు.. షాట్ మేకింగ్, కెమెరా యాంగిల్స్ మంచి క్లియర్‌గా చెప్పారు.. దర్శకుడిగా ఆ క్లారిటీ ఉన్నపుడు యాక్టర్స్ వర్క్ ఈజీ అవుతుంది.. ఆయన అంత వర్క్‌చేసినా, ఏ రోజూ మీరు ఇలాగే చేయాలని చెప్పలేదు.. నాకు ఫ్రీడమ్ ఇచ్చారు. షూటింగ్‌స్టార్ట్ చేయటానికి 30 రోజుల ముందు మేనరిజమ్, యాస విషయాల్లో ఓ డెసిషన్ తీసుకున్నాం.. వర్క్‌షాప్ చేశాం.

**మీ ముందు సినిమాల్లో ఇంత మది హీరోయిన్లు లేరు.. ఈసినిమా బడ్జెట్ కూడ ఎక్కువ అయిందనుకుంటా?**

అవును. ఇంతకుముందు సినిమాల్లో ఇంత మంది లేరు. .క్యారెక్టర్ పరంగా మేం వెళ్లాం.. బడ్జెట్ అంటే శ్రీనివాసరెడ్డిగారు ఇంతలో సినిమా తీయమని ఎపుడూ చెప్పలేదు.. కథకు అవసరం అంటేఎపుడూ నో చెప్పలేదు.. దర్శకుడికి ఫ్రీ హ్యాండ్ ఇవ్వటంతో బాగా తీశారు.. ఎక్కడా ఓవర్‌ద టాప్ తీయలేదు..ఇంత మంది అమ్మాయిలు ఉన్నా గ్లామర్ యాడ్ చేయాలని ఎవరిని పెట్టలేదు.. డబుల్‌మీనింగ్ డైలాగులు లేవు.. ఫ్యామిలీతో కలిసి సినిమాచూడొచు .. నేను అది బలంగా చెబుతా..

**ముగ్గురు హీరోయిన్లను తీసుకోవటానికి గల కారణం?**

సినిమాలో క్రైమ్ ఎలిమెంట్ కూడ ఉంది. ఆ బ్యాక్‌డ్రాప్ చెప్పటానికి ఒక లవ్‌స్టోరీ ఉపయోగపడింది.. ఒక అమ్మాయితో సినిమాచేస్తే ఆ ఇంట్రెస్ట్ వచ్చేది కాదేమో.. ఒక్క ప్రేమకథతో అంత ఇంటెన్స్ రాదేమో.

**సినిమా చూసి మీ నాన్నగారు ఏమన్నారు?**

కంఫర్ట్‌జోన్ నుంచి బయటకు వచ్చి పనిచేశానని అన్నారు. అది కాంప్లిమెంట్.. కొత్త హీరోకి ఇలాంటి చాన్స్ రావటం అరుదు

**ఈచిత్రాన్ని గత ఏడాదే రిలీజ్ చేయాలని అనుకున్నారట కదా?**

సెప్టెంబర్ 9న అనుకున్నాం.. విడుదలకు రెండు వారాల ముదు పది రోజుల ఫుటేజ్ మిస్ అయ్యిందని గుర్తించాం.. ఫుటేజ్ స్టోరేజ్ థర్డ్‌పార్టీ వాళ్లకు ఇచ్చాం.. అప్పటికీ నేను వేరే సినిమా షూటింగ్ చేస్తున్నా... అందువల్ల లేట్ అయ్యింది... ఫారిన్ పంపిస్తే కొంత రికవర్ చేశారు.. తర్వాత మళ్లీ షూట్ చేశాం. మధ్యలో భూతద్ధం భాస్కర్ నారాయణ చేశా.. అదికూడ విడుదలకు రెడీ అయ్యింది. ఈసినిమాను శ్రీ విజయ ఫిల్మ్స్ నవీన్‌గారు, టేకోవర్ చేశారు.ఆయన జూన్29న రిలీజ్ చేయాలనుకున్నారు.. ఇపుడు ఇద్దరు నిర్మాతలనుకూర్చొబెట్టి మాట్లాడా... అందరం కలిసి ముందు ఈసినిమా రిలీజ్ చేయాలనుకున్నాం.

**మీ తదుపరి ప్రాజెక్టులు?**

భూతద్ధం భాస్కర్..రెడీగా ఉంది.. మార్చి 31న విడుదల చేయనున్నాం.. సీజీ వర్క్ వల్ల డిలే అయ్యింది. త్వరలో ఆ సినిమా వస్తుంది.

# 'సుందరం మాస్టర్' ఫస్ట్‌లుక్

హర్ష చెముడు, దివ్య శ్రీపాద తారాగణంగా ఆర్‌టిటీమ్ వర్క్స్, గోల్ డెన్ మీడియా బ్యానర్లపై కల్యాణ్ సంతోష్ దర్శకత్వంలో రవితేజ, సుధీర్ కుమార్ కుర్రు నిర్మాతలుగా రూపొందుతున్న చిత్రం సుందరం మాస్టార్.. సుందరం అనే టీచర్ చుట్టూ నడిచే కథ ఇది. తను గవర్నమెంట్



టీచర్,.సోషల్ స్టడీస్ బోధిస్తుంటాడు.. అయితే మిర్యాల మెట్ట అనే మార్మూల పల్లెలోఇంగ్లీషు టీచర్‌గా వెళ్లాల్సి న పరిస్థితి వస్తుంది.. అందులో అన్నీ వయసులవారు, ఇంగ్లీషు నేర్చుకోవటానికి విద్యార్థులుగా వస్తారు. మరి సుందరం మాస్టార్ వారికెలా ఇంగ్లీషును బోధించారు. అనేవిషయం తెలియాలంటే సినిమా రిలీజ్ వరకు వెయిట్ చేయాల్సి ందే మరి.. సుధీర్‌కుమార్ కుర్రుతో కలిసి మాస్ మహారాజా రవితేజ ఈచిత్రాన్నినిర్మించటం విశేషం.. గురువారం ఈసినిమా ఫస్ట్‌లుక్‌ను రవితేజ విడుదల చేశారు. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నారు.. త్వరలో మరిన్ని అప్‌డేట్స్ నుమేకర్స్ తెలియజేయనున్నారు.

# 'అశ్విన్స్'తో ఆడియెన్స్‌కు డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్: బివిఎస్‌ఎన్ ప్రసాద్

శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై డిఫరెంట్ సినిమాలన ప్రేక్షకులకు అందిస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న సీనియర్ ప్రొడ్యూసర్ బివిఎస్‌ఎన్ ప్రసాద్.. ఈ ఏడాది విరూపాక్ష వంటి మిస్టికల్ థ్రిలర్‌తో బ్లాక్‌బస్టర్‌అందుకున్నారు. ఇపుడు జూన్ 23న మరో హారర్ థ్రిల్లర్ అశ్విన్స్ అనే చిత్రాన్ని అందిస్తున్నారు.. వెర్సటైల్ యాక్టర్ వసంత్ రవి హీరోగా నటిస్తున్నారు. సైకలాజికల్ హారర్ థ్రిల్లర్ అశ్విన్స్ కు తరుణ్ తేజ దర్శకత్వం వహించారు. విమలారామన్ కీలకపాత్రలో నటించారు. ఈసందర్భంగా మీడియాతో మేకర్స్ మాట్లాడారు. నిర్మాత ప్రసాద్ మాట్లాడుతూ, హారర్ జోనర్‌లో



తరుణ్ తేజ్‌తో కలిసి మా అబ్బాయి బాపినీడు అశ్విన్స్ సినిమాను చేశారన్నారు.. విమలారామన్‌తో మా బ్యారన్‌కు మంచి అనుబంధం ఉందన్నారు. వసంత్‌రవి చాలా బాగా చేశాడని అన్నారు. విజువల్స్ వండర్‌ఫుల్‌గా ఉన్నాయని,జూన్23న రిలీజ్ అవుతుందన్నారు. ఆడియెన్స్‌కు డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందన్నారు. దర్శకుడు తరుణ్ తేజ్ మాట్లాడుతూ, ప్రసాద్‌గారికి ముందుగా ధన్యవాదాలు అనానరు. ఈసినిమా కాన్సెప్ట్‌తో ముందుగా ఓ షార్ట్‌ఫిల్మ్‌ను లాక్‌డౌన్‌టైంలో చేశానని తెలిపారు. దాన్ని చూసిన బాపినీడుగారు ఫోన్‌చేసిఅదే కాన్సెప్ట్‌ను సినిమాగా చేద్దామని అడిగారని అన్నారు. వీరిద్దరి సహకారంతో అశ్విన్స్‌సినిమాను అనుకున్నట్టుగా అనుకున్న సమయంలో పూర్తిచేశానని తెలిపారు. ప్రేక్షకులకు డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్‌ను ఇస్తుందన్నారు. కార్యక్రమంలో నటి విమలారామన్,వసంత్‌రవి తదితరులు మాట్లాడారు.

# నిఖిల్ 'స్పై' పవర్ ప్యాక్డ్ ట్రైలర్

పాన్‌ఇండియా హీరో నిఖిల్ సిద్దార్థ్, ఐశ్వర్యమీనన్ జంటగా నటించిన పాన్‌ఇండియా సినిమా 'స్పై'..ఈచిత్రం ట్రైలర్‌ను గురువారం యూనిట్ విడుదల చేసింది.. యూట్యూబ్‌లో ట్రెండింగ్ అవుతోంది.. స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాస్ చంద్రబోస్ మరణం వెనుక ఉన్న మిస్టరీ నేపథ్యంలో ఈసినిమా రాబోతోంది..ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆసక్తిని రేకెత్తిస్తోంది.. ఇప్పటికే విడుదలైన ప్రచార కార్యక్రమాలకు అనూహ్య స్పందన వచ్చింది..సత్యం మాల్‌లోని ఏషియన్ అల్లు



అర్జున్ సినిమాస్‌లో జరిగిన కార్యక్రమంలో హీరో నిఖిల్ సిద్ధార్థ్‌మాట్లాడారు.. ఉదయం రిలీజ్ అవ్వాల్సి న ట్రైలర్ సాయంత్రం విడుదలైనందుకు క్షమించాలని అన్నారు.. 20 రోజుల నుంచి మా టీంనిద్రలేకుండా పనిచేస్తోందని అన్నారు.. అనుకున్న కథను అనుకున్నట్టుగా చాలాబాగా తీశామన్నారు. సినిమా బాగుంటుందనే నమ్మకంతో బయ్యర్లంతా హ్యాపీగా ముందుకొచ్చారన్నారు.. కార్యక్రమంలో ఐశ్వర్యమీనన్, నటి సానియా, సిఇఒ చరణ్‌తేజ్, సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల,నటుడు అభినవ్ గోమటం తదితరులు మాట్లాడారు.

# 'మా'తో చేతులు కలిపిన బాలీవుడ్ ఆర్టిస్ట్స్ అసోసియేషన్

మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) ఇపడు సరికొత్త మైలురాయిని చేరుకుంది. అన్ని చిత్ర పరిశ్రమలను ఏకం చేసే మిషన్‌ను అధ్యక్షుడు విష్ణు మంచు ప్రారంభించారు.. అందులో భాగంగా మా అధ్యక్షుడు విష్ణు మంచు , కోశాధికారి శివబాలాజీ కలిసి జూన్ 17న ముంబై




వెళ్లి బాలీవుడ్ ఆర్టిస్ట్ అసోసియేషన్‌ను కలిసి రెండు అసోసియేషన్‌లు కలిసికట్టుగా ఉండాలి అనే ప్రతిపాదనను ఉంచారు.. దానికి హిందీ పరిశ్రమ అంగీకారం తెలిపింది.. మా, 'సినిటా' (హిందీ చలనచిత్ర మరియు టివి అసోసియేషన్) ఒక ఒప్పందపై సంకాలు చేశాయి.. ఈ ఒప్పందం తెలుగు చిత్ర పరిశ్రమలోని కళాకారులు, బాలీవుడ్ సోదరుల మధ్య సోదరభావానికి నాంది పలకనుందని అంఉటన్నారు.

# యూత్‌ఫుల్ ఫన్ ఓరియెంటెడ్‌గా 'మా ఆవారా జిందగీ'

ఆవారా కుర్రోళ్లు ప్రేక్షకులను ఎలా ఎంటర్‌టైన్ చేశారనే కథాంశంతో తెరకెక్కినచిత్రమే ' మా ఆవారా జిందగీ'.. బిగ్‌బాస్‌శ్రీహాన్, ముక్కు అజయ్, డీ చెర్రీ, జస్వంత్, షియాజీ షిండే నటీనటులుగా దేపా శ్రీకాంత్‌రెడ్డి దర్శకత్వంలో విభా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నిర్మాత నంద్యాల మధుసూధన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్న 100శాతం ఫన్ 0శాతం లాజిక్ మూవీ . ఈచిత్రానికి కంభంపాటి విజయ్‌ుమార్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రతీక్‌నాగ్ సంగీతం అందిస్తున్నారు. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని ఈనెల 23న గ్రాండ్‌గా విడుదల కానుంది.. ఈసందర్భంగా యూనిట్ మీడియాతో మాట్లాడింది. చిత్ర దర్శకుడు దేపా శ్రీకాంత్‌రెడ్డి




మాట్లాడుతూ, హైదరాబాద్‌లో నలుగురు ఆవారా కుర్రాళ్లు పనులు ఎలా ఉండబోతున్నాయి. ఆ పనులకు కామెడీ ఎలా లింక్ చేశారు. అనేఫన్ ఒరియెంటెడ్ యూత్‌ఫుల్ కథాంశంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రమన్నారు. నేటితరం ఆడియెన్స్ మెచ్చే కథ ఎంచుకుని దానికి కావాల్సినంత ఫన్ యాడ్ చేశామన్నారు. సినిమా చూస్తున్న ప్రతిఒక్కరికీ ఎకడ్కా బోర్ కొట్టకుండా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్టు తెలిపారు. జూన్ 23న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు. అందరూ ఆశీర్వదించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో బిగ్ బాస్ ఫేమ్ శ్రీహన్, నటుడు అజయ్, నటుడు చె ర్రీ, మహేందర్‌నాథ్ తదితరులు మాట్లాడారు.

# ఢిల్లీకోర్టులో రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌పై కేసు విచారణ షురూ



**న్యూఢిల్లీ,జూన్ 22:** మహిళా రెజ్లర్లపై లైంగికవేధింపుల అభియోగాలు ఎదుర్కొంటున్న బిజెపి ఎంపి, రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌బ్రిజ్‌భూషణ్‌పై ఢిల్లీ సిటీ కోర్టులో విచారణ జరపనున్నది. ఆరుగురు మహిళా రెజ్లర్లు తమపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపించిన సంగతి తెలిసిందే. చీఫ్‌మెట్రోపాలిటన్‌మేజిస్ట్రేట్ మహిమారాయిసింగ్ ఈకేసును అదనపు సిఎంఎం హర్జీత్‌సింగ్ జస్పాల్‌కు కేసును బదలాయించారు. ఇప్పటికే ఈకేసు విచారణలో ఉంది. మరింత సత్వర విచారణకోసం ప్రత్యేక న్యాయమూర్తికి ఈ కేసును బదలాయించారు. ఢిల్లీపోలీసులు ఈకేసులో సింగ్‌కు వ్యతిరేకంగా ఈనెల 15వ తేదీనే ఛార్జిషీటును దాఖలుచేసారు. సిఎంఎం మహిమారాయ్ ఈ ఛార్జిషీటును అదనపు సిఎంఎంకు పంపించారు. ఢిల్లీపోలీసుల విజ్ఞప్తిమేరకు జస్పాల్ ఇదే తరహా కేసును మహిళా రెజ్లర్లు దాఖలుచేసినందున కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తుజరిపించాలన్న పిటిషన్‌కూడా విచారిస్తున్నందున ఆయనకే బదలాయించాలని పోలీసులు కోరారు. జస్పాల్ ఈకేసును ఈనెల 27వ తేదీనుంచి విచారణచేస్తారు. పోలీసులు బ్రిజ్‌భూషణ్‌పై ఐపిసి సెక్షన్ 354, 354ఎ, 354డి, 506 సెక్షన్లకింద కేసులునమోదుచేసారు. ఛార్జిషీట్‌లో రెజ్లింగ్ సమాఖ్య కార్యదర్శి వినోద్ తోమర్‌ను కూడా చేర్చారు. ఆతనిపై ఐపిసి సెక్షన్ 109, 354, 354ఎ, 506 కింద కేసులునమోదుచేసారు.

# మహా విపక్ష కూటమి తొలి భేటీకి ఇద్దరు గైర్హాజర్!

## ఆర్ఎల్డీ చౌదరి రాలేకపోతున్నట్లు లేఖ

## ఆహ్వానం లేదంటున్న బిఎస్పీ అధినేత్రి మాయావతి

## ఆర్డినెన్స్‌పోరాటంపై కాంగ్రెస్ మద్దతిస్తేనే వస్తా: కేజ్రీవాల్




**పాట్నా,జూన్ 22:** విపక్ష పార్టీల్లో ఐక్యతతీసుకువచ్చేందుకు జెడియు అధినేత బీహార్‌సిఎం నితీష్‌పట్నాయక్ చేపట్టిన కార్యాచరణకు కొంతమంది దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రీయ లోక్‌దళ్ చీఫ్ జయంత్‌చౌదరి హాజరుకావడంలేదు. మరోవైపు బిఎస్పీ అధినేత్రి మాయావతిని ఆహ్వానించలేదని తెలుస్తోంది. అలాగే కేంద్రం ప్రవేశపెట్టిన ఆర్డినెన్స్‌పై తాము చేపట్టిన ఆందోళనకు మద్దతు ఇవ్వనిపక్షంలో పాట్నాలో జరిగే విపక్షాల కూటమి సమావేశానికి హాజరుకాబోమని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం స్పష్టంచేయాలని ఆమ్ ఆద్మీపార్టీ స్పష్టంచేసింది. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ముందస్తు వ్యూహం కోసం బిజెపిని కట్టడిచేసే లక్ష్యంపైనా బీహార్ సిఎం నితీష్‌కుమార్ ఈసమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఎస్‌పి నేత అఃలేష్ యాదవ్ అన్ని విపక్ష పార్టీలు కూడా బిజెపిని ఓడించేందుకు చేతులు కలపాలని ఇప్పటికే విజ్ఞప్తిచేసారు. ఈ సమావేశంపై బిజెపి నేత మాయావతి మాట్లాడుతూ చేతులు కలపడమే ముఖ్యంగా ఈ కూటమి సమావేశం ఉందని అందులోనూ తమ పార్టీకి ఆహ్వానం లేనందున స్పందించలేమని తెలిపారు. జెడియు చీఫ్ ప్రతినిధి కెసిత్యాగి మాట్లాడుతూ బిజెపికి వ్యతిరేకంగా ఉద్యమించే పార్టీలనే తాము ఆహ్వానించామని, రానివారికి పంపించి ఆహ్వానాలు వృధాచేయడం దేనికని ఆయన పేర్కొన్నారు. యుపిలో ఉన్న 80 లోక్‌సభ స్థానాలే ఎన్నికలకు కీలకంగా పరిగణిస్తారు. విపక్ష పార్టీలదోరణిని చూస్తుంటే ఈ సీట్లను కైవసంచేసుకునేదిశగా ప్రయత్నాలు లేవని అంత తీవ్రస్థాయిలో కసరత్తులు లేవన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికలకుగాను ఈపార్టీలుప్రజల్లో విశ్వాసం నింపే కార్యక్రమం ముందుచేపట్టాలని ఆధోరణి తనకు ఎక్కడా కనిపించడంలేదని యుపి మాజీ సిఎం మాయావతి అన్నారు. ఎదురుగా ముఖస్తుతి చేయడం వెనుక వెన్నుపోటు పొడవడం అనేది మంచిది కాదన్నారు. ఆర్ఎల్డీ నేత చౌదరి మాట్లాడుతూ ముందస్తుగా ఉన్న కార్యక్రమం ఉన్నందున ఈ సమావేశానికి రాలేకపోతున్నట్లు తెలిపారు. దేశంలోని యువత, మహిళలు, రైతులు, అణగారిన వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా దేశంలో ఈ ఐక్యకూటమి విజయం సాధించగలదన్న ధీమా తనకు ఉందని ఆరెల్డీచౌదరి పేర్కొన్నారు. తమిళనాడు సిఎం ఎంకెస్టాలిన్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, పార్టీ నేత రాహుల్ గాంధీ, బెంగాల్ సిఎం మమతా బెనర్జీ, జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్, మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్‌థాకరే,ఎన్‌సిపి అధ్యక్షుడు శరద్‌పవార్, ఎస్‌పి నేత అఃలేష్ యాదవ్, ఎన్‌సిచీఫ్ ఫరూక్ అబ్దుల్లా, పిడిపి అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ వంటి నాయకులు మొట్టమొదటిసారి ఉన్నతస్థాయి సమావేశానికి హాజరవుతున్నారు. బిఆర్ఎస్, టిడిపి, బిఎస్పీలు ఈ సమావేశానికి దూరంగా ఉంటున్నట్లు తెలిపాయి. సమావేశం శుక్రవారం పాట్నాలోని నితీష్ నివాసం నెక్‌సంవాద్‌కక్ష్‌లో జరుగుతుంది. ఉదయం 11 గంటలనుంచి సాయంత్రం నాలుగు గంటలవరకూ జరుగుతుంది. సమావేశంలో మోడీప్రభుత్వ మాంలో దేశంలో నెలకొన్న సమస్యలు, ప్రతిపక్షాలన్నీ ఐక్యంగా ఉండాల్సిన అవసరం పై నితీష్‌కుమార్ కీలకప్రసంగంచేస్తారు. తర్వాత ఖర్గే, ఢిల్లీసిఎం కేజ్రీవాల్‌లు మాట్లాడతారు. వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడించే వ్యూహంపైనే ప్రధాన చర్చలుంటాయని అంచనా. కొన్ని రాష్ట్రాల్లో బిజెపి బలం నేని రాష్ట్రాల్లో కాంగ్రెస్‌పార్టీ, ప్రాంతీయ పార్టీలమధ్య పోరు ఉంటున్నది. ఈ సమయాల్లో ఎలా వెళ్లాలన్న అంశంపై భేటీలో చర్చిస్తారు. ప్రాంతీయ పార్టీలకు గట్టిపోటీ ఇస్తున్న కాంగ్రెస్ కొన్ని చోట్ల త్యాగాలుచేయాల్సి వస్తుందని నాయకులు చెపుతున్నారు. ఆదిశగా కాంగ్రెస్ అంగీకరిస్తుందా అన్నది తేలాల్సి ఉంది. సమావేశంలోప్రధాని అభ్యర్థి ఎవరు అన్న అంవంపై చర్చించేందుకు కాదని ఇప్పటికే విపక్షాలు తేల్చిచెప్పాయి. అందువల్లప్రధాని అభ్యర్థి ప్రస్తావన ఈ సమావేశంలో రాకపోవచ్చన్న భావన అందరిలోను వ్యక్తం అవుతోంది.

# కదులుతోన్న రైల్లో దారుణం.. లైంగికంగా వేధించి.. బయటకు తోసేసి!

**భోపాల్, జూన్ 22:** మధ్యప్రదేశ్‌లో దారుణం చోటు చేసుకుంది. కదులు తోన్న రైల్లో ఓ మహిళను ఐదుగురు వ్యక్తులు లైంగికంగా వేధించడమే గాకుండా ఆమెను, ఆమె బంధువును బలవంతంగా బయటకు తోసేశారు. తీవ గాయాలతో పట్టాల పక్కన అప స్మారక స్థితిలో పడిపోయిన వారిద్దరిని స్థానిక గ్రామస్థులు గుర్తించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఓ మహిళ తన బంధువుతో కలిసి ఝార్ఖండ్ నుంచి గుజరాత్ వెళ్లేందుకు సూరత్ ఎక్స్‌ప్రెస్ ఎక్కింది. ఈ రైలు మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ సమీపంలోకి చేరగానే కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ఆమెను వేధించారు. అనుమతి లేకుండా ఫోటోలు తీశారు. దానికి ఆమె అభ్యంతరం తెలపడంతో వారి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలోనే వారు ఆమె బంధువుపై దాడి చేశారు. అయితే సమస్య మరింత ఎక్కువ అవకుండా ఉండేందుకు బాధితులు రైల్లో వేరే చోటికి వెళ్లి కూర్చున్నారు. అయినా వదలని నిందితులు వారిని వెంబడించారు. మహిళతో అసభ్యంగా ప్రవర్తించారు. ఆమెపై లైంగికంగా వేధించారు. ఈ క్రమంలోనే బాధితురాలిని, ఆమె బంధువునూ కదులుతోన్న రైల్లోంచే కిందకి తోసేశారు. దీంతో తీవ్ర గాయాలపాలైన వారు, రాత్రంతా పట్టాల పక్కనే అపస్మారక స్థితిలో ఉండిపోయారు. సమీపంలోని బరోడి గ్రామస్థులు బాధితులను గుర్తించి ఆసుపత్రికి తరలించారు. మహిళ వాంగ్మూలం ఆధారంగా ఇక్కడి బిలువా పోలీసులు, గుర్తుతెలియని వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఘటనపై దర్యాప్తునకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. నిందితులను గుర్తించేందుకు స్టేషన్ పరిసరాల్లోని సిసిటివి పుటేజీలనూ పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# హెచ్ 1బి వీసాదారులకు శుభవార్త!

**వాషింగ్టన్, జూన్22:** ప్రధాని మోడీ అమెరికా పర్యటన నేపథ్యంలో ఎన్ఆర్ఐలకు బైడెన్‌ప్రభుత్వం గుడ్‌న్యూస్ ప్రకటిస్తుందని అక్కడి ఎన్ఆర్ఐలు ఆశతో ఉన్నారు. అక్కడ పనిచేస్తోన్న భారతీయులకు హెచ్1 బి వీసాల పరంగా ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు బైడెన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నదని, మోడీతో కలిసి సంయుక్తమీడియా సమావేశంలో వెల్లడిస్తారని శ్వేతసౌధం ప్రతినిధులు వెల్లడించారు. హెచ్1 బి వీసా పునరుద్ధరణ విధానాన్ని మరింత సరళీకరించేలా బైడెన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని వెల్లడవుతోంది. దాంతో స్వదేశాలకు వెళ్లకుండానే ఎన్ఆర్ఐలు తమ వీసాలను రెన్యువల్ చేసుకునేలా ఒక పైలట్ ప్రోగ్రామ్‌ను ప్రకటిస్తారు. ప్రస్తుతం కొద్దిమంది విదేశీయులకు మాత్రమే అవకాశం కల్పించనున్నారని తర్వాత ఈ ప్రోగ్రామ్‌ను మరింత విస్తరించనున్నారని సమాచారం. అమెరికా కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు హెచ్1బి వీసా అవకాశం కల్పిస్తుంది. ఈ రకం వీసా వినియోగదారుల్లో మెజారిటీ వాటా భారతీయులదే. 2022 ఆర్థిక సంవత్సరంలో 4,42,000 మంది హెచ్1బి వీసా వినియోగదారుల్లో 73 శాతం మంది భారతీయులే ఉన్నారని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం వీసా స్టాంపింగ్ కోసం ఆయా దేశాల్లోని అమెరికన్ కాన్సులేట్, ఎంబసీల్లో దరఖాస్తు చేసుకోవాలి. హెచ్1బి వీసా పునరుద్ధరణకు కొత్తగా పొందడానికి ఇంటర్వ్యూ కోసం ప్రస్తుతం సుదీర్ఘకాలం వెయిటింగ్ ఉంటోంది. అత్యవసర పరిస్థితుల్లోనూ స్వదేశానికి వెళ్లాలంటేనే భయపడే పరిస్థితి ఉందని, ఆయా దేశాల్లో వీసా అపాయింట్‌మెంట్‌లో చోటుచేసుకుంటున్న జాప్యంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ క్రమంలో ఎన్ఆర్ఐలు శుభవార్త వినే అవకాశం ఉంది.




# జిఇ ఏరోస్పేస్‌తో హెచ్‌ఎఎల్ కీలక ఒప్పందం

## ఇక భారత్‌లోనే ఫైటర్ జెట్ ఇంజిన్ల తయారీ

**వాషింగ్టన్, జూన్22:** భారత్, అమెరికా మధ్య కీలక ఒప్పందం కుదిరింది. దేశీయంగా ఫైటర్ జెట్ ఇంజిన్ల తయారీకి జిఇ ఏరోస్పేస్‌తో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ కీలక అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఇంజిన్లను భారత వాయుసేనకు చెందిన తేజస్ మార్క్2 యుద్ధవిమానల్లో అమరుస్తారు. ప్రధాని మోడీ అమెరికా పర్యటన వేళ ఈ నిర్ణయం వెలువడింది. జిఇ ఏరోస్పేస్‌కు చెందిన ఎఫ్ 414 ఇంజిన్లను హెచ్‌ఎఎల్‌తో కలిసి భారత్‌లో తయారుచేసేందుకు ఒప్పందం కుదిరిందని ఆ కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. ఇందుకు సంబంధించి అమెరికా ప్రభుత్వం నుంచి కావల్సిన ఎగుమతి అనుమతులను తీసుకోనున్నట్లు పేర్కొంది. హెచ్‌ఎఎల్‌తో కుదుర్చుకున్న ఈ ఒప్పందాన్ని భారత్, అమెరికా మధ్య రక్షణ భాగస్వామ్యంలో కీలక మ ు ం ద ు డ ు గ ు ా అభివర్ణించింది. దీన్నొక చారిత్రక ఒప్పందంగా జిఇ ఏరోస్పేస్ ఛైర్మన్, సిఇఒ లారెన్స్ కల్ప్ జూనియర్ పేర్కొన్నారు. గగనతల పోరాటంలో ఫైటర్ యుద్ధవిమానాలే రారాజులు. వాటికి గుండెకాయ లాంటిది అందులోని జెట్ ఇంజిన్. జెట్ ఇంజిన్ల తయారీ పరిజ్ఞానం అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్, రష్యాల వద్ద మాత్రమే ఉంది. దాన్ని ఇతర దేశాలకు బదలాయించడానికి అవి అంగీకరించడంలేదు. రక్షణ పరిజానానికి సంబంధించి ఇప్పటివరకు అనేక అంశాల్లో భారత్ స్వయంసమృద్ధి సాధించినప్పటికీ జెట్ ఇంజిన్ విషయంలో మాత్రం పురోగతి లేదు. దేశీయంగా అభివృద్ధి చేసిన తేజస్ యుద్ధ విమానం కోసం కావేరి ఇంజిన్ ప్రాజెక్టును 1986లో ప్రారంభించింది. ఇందుకు రూ.వేల కోట్లు వెచ్చించినా ఆ ఇంజిన్ ఆశించిన స్థాయిలో పనిచేయలేదు. దీంతో తేజస్ యుద్ధవిమానాల కోసం జనరల్ ఎలక్ట్రిక్ నుంచి జిఇ ఎఫ్ 404 ఇంజిన్లను దిగుమతి చేసుకుంది. ఇప్పటికే 75 ఎఫ్ 404 ఇంజిన్లు దేశానికి చేరాయి. మరో 99 ఇంజిన్లు రావాల్సి ఉంది. మరోవైపు 8 ఎఫ్414 ఇంజిన్లు భారత్‌కు చేరాయి. తాజా ఒప్పందం ప్రకారం ఇకపై వీటిని దేశీయంగా తయారు చేయనున్నారు. ఈ ఒప్పందం వల్ల భారత్‌లో భారీగా కొత్త ఉద్యోగాలు వస్తాయి. ఇంజిన్ల తయారీకి సంబంధించిన పరిజ్ఞానం భారత్‌కు బదిలీ అవుతుంది.



# అసోంను కుదిపేస్తున్న భారీ వర్షాలు

**గువాహతి, జూన్ 22:** అస్సాంలో వరదల భీభత్సం కొనసాగుతోంది. గురువారం ఉదయం కూడా భారీ వర్షాలు అనేక ప్రాంతాల్లో కురిసాయి. సుమారు 1.2 లక్షలమంది ప్రజలు ఈ భారీ వర్షాలు, వరదలకు నిరాశ్రయులయ్యారు. రాష్ట్రంలోని పదిజిల్లాల్లో ఈ ప్రకృతి వైపరీత్యం విపరీత నష్టం కలుగచేసిందని చెపుతున్నారు. ఐఎండి ఇప్పటికే ఆరెంజ్ అలర్ట్ జారీచేసింది. ఒకమోస్తరునుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. వచ్చే ఐదురోజులపాటు ఈ పదిజిల్లాల్లో అత్యవసర చర్యలు చేపట్టాలని సూచించింది. గురు,శుక్రవారాల్లో ఎల్లో అలర్ట్ కూడా జారీచేసింది. మొత్తం 1.20 లక్షలమందిప్రజలు ఈ వర్షాలకు దెబ్బతిన్నారని రాష్ట్ర ఉపద్రవ నివారణ విభాగం ప్రకటించింది. బక్సా, బార్‌పేట, దార్రంగ్, ధేమాజి, ధుబ్రి, కోక్రఝార్, లఃంపూర్, నల్బారి, సోనిత్‌పూర్, ఉదల్గురి జిల్లాలు భారీగా దెబ్బతిన్నాయి. నల్‌బారిలో 45వేలమంది ఇబ్బందులుపడుతున్నారు. బక్సాజిల్లాలో 26,500 లఃంపూర్‌లో 25వేలమందికిపైగా ప్రజలు నిత్యావసరాలకోసం ఇబ్బందులుపడుతున్నారు. ఐదుజిల్లాల్లో 14 పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేసింది. ఐదు జిల్లాల్లో 17 పునరావాస శిబిరాలను ఏర్పాటుచేసింది. ప్రస్తుతం 780 గ్రామాలు వర్షపునీటిలో కొట్టుమిట్టాడుతున్నాయి. 10,591.85 హెక్టార్ల పంటలు దెబ్బతిన్నాయి. బక్సా, బార్‌పేట, సోంతిపూర్, ధుబ్రి, దిఃబ్రూఘర్, కమ్‌రూప్, కోక్రజార్, లఃంపూర్, మజూలి, మోరిగాంవ్, నాగావ్, దక్షిణ సల్మారా, ఉదల్గురి ప్రాంతాల్లో భూమి కోతలకు గురవుతోంది. భారీ వర్షాలకు అనేకప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడుతునానయి. దిమా హసావో, కామరూప్ మెట్రోపాలిటన్ ప్రాంతాల్లోనే ఈకేసులు ఎక్కువ ఉన్నాయి. రోడ్లు, వంతెనలు ఇతర మౌలికవసరులన్నీ దెబ్బతిన్నాయి. బక్సా, నల్బరీ, బార్‌పేట, సోనిట్‌పూర్, బొంగైగావ్, దార్రంగ్; చిరాంగ్, ధుబ్రి, గోల్‌పారా, కామ్‌రూప్, కోఖ్రజార్, లఃంపూర్, నాగావ్, ఉదల్‌గురి, ధెమాజి, మాజులి ప్రాంతాలు వర్షాలు వరదలకు పూర్తిగా దెబ్బతిన్నట్లు రాష్ట్రం ప్రకటించింది. పట్టణప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలన్నీ కూడా నీటమునిగాయి. బార్‌పేట, దార్రంగ్; కామరూప్‌మెట్రోపాలిటన్, కోక్రజార్ నల్బరి జిల్లాల్లో ఈ వరదనీరు పటట్టణాల్లోని లోతట్టు ప్రాంతాల్లోకి చేరింది.



# ఆ జలాంతర్గామిలో అడుగంటిన ఆక్సిజన్

## ఇంకా లభ్యంకాని ఆచూకీ ప్రయాణికులకు కష్టమే!

**బోస్టన్, జూన్22:** అట్లాంటిక్ మహా సముద్రంలో 12 వేల అడుగుల లోతులోని టైటానిక్ నౌక శకలాలను చూసేందుకు ఐదుగురు పర్యాటకులతో న్యూఫౌండ్‌ల్యాండ్ నుంచి బయల్దేరిన మినీ జలాంతర్గామి టైటాన్ ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. ప్రమాదప్రాంత పరిసరాలను కెనడా, అమెరికా తీర రక్షక దళాలు జల్లెడ పడుతున్నాయి. భారీ ఎత్తున గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. గురువారం ఉదయానికల్లా ఈ జలాంతర్గామిలోని ఆక్సిజన్ నిల్వలు అంతరించిపోతాయన్న వార్తల నేపథ్యంలో ఏదో అద్భుతం జరిగితే తప్ప ఇందులోని ప్రయాణికులు బతికి బయటపడడం కష్టమేనంటున్నారు నిపుణులు. పాకిస్థాన్ బిలియనీర్ షెహజాదా దావూద్ (48), ఆయన కుమారుడు సులేమాన్ (19), యుఎఇలో ఉంటున్న బ్రిటిష్ వ్యాపారవేత్త హమీష్ హార్డింగ్, ఈ యాత్ర నిర్వాహకుడు ఓషన్‌గేట్ వ్యవస్థాపకుడు స్టాక్టన్ రష్, ఫ్రెంచ్ మాజీ నావికా అధికారి పాల్ హెన్రీ ఈ జలాంతర్గామిలో ఉన్న విషయం తెలిసిందే. ప్రమాద ప్రాంతంలో గాలింపు చర్యలు చేపడుతున్న కెనడాకు చెందిన పి 8 నిఘా విమాన నీటి అడుగు నుంచి వస్తున్న శబ్దాలను గుర్తించింది. 30 నిమిషాలకోసారి ఇవి వెలువడుతున్నాయని, ఇవి జలాంతర్గామి నుంచేనని భావించింది. ఈ సమాచారాన్ని అమెరికా నావికాదళంతోనూ పంచుకుంది. ఈ డేటా ఆధారంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. మరిన్ని నౌకలను, నీటి అడుగున గాలింపు చర్యలు చేపట్టే సాధనాలను రంగంలో దించుతున్నారు.



# కొవిన్ డేటా లీక్ వ్యవహారం.. బీహార్ వ్యక్తి అరెస్ట్

**న్యూఢిల్లీ, జూన్ 22:** కొవిడ్ వ్యాక్సినేషన్‌కు ఉద్దేశించిన కొవిన్ పోర్టల్‌లోని సున్నితమైన సమాచారం లీకైందని ఇటీవల వచ్చిన వార్తలు దేశవ్యాప్తంగా కలకలం సృష్టించిన విషయం విదితమే. వీటిని తిప్పికొట్టిన కేంద్ర ప్రభుత్వం, ఇందుకు సంబంధించి పూర్తిస్థాయి దర్యాప్తు చేపట్టింది. ఇందులో భాగంగా తాజాగా బీహార్‌కు చెందిన ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్‌కు చెందిన ఇంటెలిజెన్స్ విభాగం ఇతడిని అదుపులోకి తీసుకుంది. ప్రముఖులు, ఉన్నతాధికారులకు సంబంధించిన సమాచారాన్ని ఈ వ్యక్తే సోషల్ మీడియాలో లీక్ చేసినట్లు అనుమానిస్తున్నారు. ఆరోగ్యకార్యకర్తగా ఉన్న అతడి తల్లి నుంచి ఈ వివారలు సంపాదించినట్లు భావిస్తున్నారు. దీంతో ఆమెను కూడా పోలీసులు విచారిస్తున్నారు. కొవిడ్ వ్యాక్సినేషన్ కోసం కొవిన్ పేరిట పోర్టల్‌ను కేంద్ర ప్రభుత్వం వినియోగిస్తోంది. ఫోన్ నంబర్, ఆధార్ నంబర్ వివరాలు నమోదు చేసి పౌరులు టీకా తీసుకొంటున్నారు. ఇందులో వ్యక్తుల పేర్లు, ఆధార్ వివరాలు, ఫోన్ నంబర్‌తో పాటు ఏయే తేదీల్లో ఎక్కడ వ్యాక్సిన్ తీసుకొన్నారు? వంటి సమాచారం ఉంటుంది. అయితే ఇలాంటి కీలక సమాచారం మెసెంజర్ యాప్ టెలిగ్రామ్‌లో ఇటీవల వెలుగు చూడడం కలకలం రేపింది. ఇలా ప్రముఖుల పేర్లు, ఫోన్ నంబర్లు, ఆధార్, పాన్ తదితర వివరాలు ప్రత్యక్షం కావడంపై స్పందించిన కేంద్రం, డేటా లీక్ వార్తలను తిప్పికొట్టింది. ఓటిపితో మాత్రమే పోర్టల్‌లోని డేటాను చూడగలమని, దాన్నుంచి డేటా లీకయ్యే అవకాశమే లేదని కేంద్ర ఆరోగ్య శాఖ ప్రకటించింది. ఓటిపి లేకుండా పోర్టల్‌లోని సమాచారాన్ని ఏ బాట్‌లోనూ షేర్ చేయలేమని తెలిపింది. ఈ డేటా లీక్ వ్యవహారంపై ఢిల్లీ పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు.

# భార్యకు డ్రగ్స్ ఇచ్చి పరాయివ్యక్తులతో అత్యాచారం

## ఫ్రాన్స్‌లో పదేళ్లపాటు సాగిన ఘోరంపై పోలీస్ కేసునమోదు

**ప్యారిస్, జూన్ 22:** భార్యకు భోజనంలో మత్తుమందు కలిపి ఇచ్చి పరాయి వ్యక్తులచేత అత్యాచారం చేయించిన కిరాతక భర్త ఉదంతం వెలుగుచూసింది. ఒకటిరెండురోజులు కాదు ఏకంగా పదేళ్లపాటు ఆమెను బలి పశువుచేసాడు. మొత్తం 51 మంది తనపై అత్యాచారంచేసినా బాధితురాలికి తెలియకపోవడం గమనార్హం. ఫ్రాన్స్‌లో ఈ సంఘటన వెలుగు చూసింది. బాధితురాలిపై అత్యాచారానికి పాల్పడిన వారిలో 26 నుంచి 73 ఏళ్ల మధ్యవయసున్నవారు ఉన్నట్లు తేలింది. నిందితుల్లో ఫైర్‌మన్, లారీ డ్రైవర్, మున్సిపల్‌కౌన్సిలర్, బ్యాంకు ఉద్యోగి, జైలు గార్డు, నర్సు, ఒక జర్నలిస్టు సహా వివిధ రంగాలకు చెందిన వారున్నారు. మజాన్‌కు చెందిన డొమినిక్ అనే వ్యక్తి తన భార్య ఫ్రాంకోయిస్ తీసుకునే ఆహారంలో యాంటియాంగ్జైటీ డ్రగ్ లోరాజెపామ్‌ను కలిపి ఆమె స్పృహకోల్పోయిన తర్వాత దారుణానికి ఒడిగట్టేవాడు. నిద్రపోయిన భార్యపై అత్యాచారానికి అతిథులను ఇంటికి పిలిచేవాడు. పరాయివ్యక్తులు అత్యాచారాన్ని రికార్డుచేసి ఎబ్యూసెస్‌పేరుతో యుఎస్‌బిడ్రైవ్‌లో స్టోర్‌చేసినట్లు తేలింది. ప్రస్తుతం ఈ డిస్క్‌పోలీసుల వద్ద ఉంది. వీరిద్దరికీ వివాహం జరిగి 50 ఏళ్లు దాటింది. ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు. 2011నుంచి 2020 మధ్య ఈ దారునం జరిగింది. నిందితుల్లో అనేకమంది చాలాసార్లు ఆమెపై లైంగికదాడికి పాల్పడినట్లు తెలిపారు. ఘటనపై 92 కేసులునమోదయ్యాయి. ఈ దారుణం పదేళ్ల తర్వాత తెలుసుకున్న భార్య షాక్‌కు గురయి ఆ తర్వాత విడాకులకు దరఖాస్తు చేసింది.

# చైనా రెస్టారెంట్‌లో గ్యాస్ లీక్‌తో పేలుడు

**బీజింగ్, జూన్22:** రెస్టారెంట్‌లో గ్యాస్ లీక్ కారణంగా పేలుడు సంభవించి కనీసం 31 మంది సజీవదహనమయ్యారు. ఈ దుర్ఘటన చైనాలోని యించువాన్ నగరంలో చోటు చేసుకున్నట్లు అధికారిక మీడియా వెల్లడించింది. యించువాన్ నగరంలోని బార్బిక్యూ రెస్టారెంట్‌లో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్ లీక్ కారణంగా పేలుడు సంభవించింది అని చైనా అధికారిక మీడియా జున్హూ తెలిపింది. ఈ ఘటనలో కనీసం 31 మంది చనిపోయారని, మరో ఏడుగురు గాయపడ్డారని పేర్కొంది. క్షతగాత్రుల్లో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయని చెప్పింది. పేలుడు కారణంగా రెస్టారెంట్ అద్దాలు పగిలిపోయాయి. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న అగ్నిమాపక బృందం అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. డజనుకుపైగా అగ్నిమాపక యంత్రాలతో మంటలను ఆర్పుతున్న ఫుటేజ్‌ను సిసిటివి విడుదల చేసింది. అనేక రెస్టారెంట్లు, వినోద వేదికలు ఉండే ఆ వీధి గాజుముక్కలు, ఇతర శిథిలాలతో నిండిపోయింది. నిగ్జియా అటామస్ ప్రాంతం రాజధాని యించువాన్‌లోని ఫుయింగ్ బార్బిక్యూ రెస్టారెంట్‌లో స్థానిక కాలమానం ప్రకారం బుధవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. మూడు రోజుల డ్రాగన్ బోట్ ఫెస్టివల్ సెలవుల సందర్భంగా చైనాలో చాలా మంది తమ బంధువులు, స్నేహితులతో కలిసి రెస్టారెంట్‌కు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనపై చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించారు. గాయపడిన వారికి చికిత్స చేయడంలో అన్ని విధాలుగా కృషి చేయాలని, ప్రజల ప్రాణాలు, ఆస్తులను సమర్ధవంతంగా రక్షించడానికి కీలకమైన రంగాలలో భద్రతా పర్యవేక్షణ, నిర్వహణను బలోపేతం చేయాలని ఆదేశించారు అని సిసిటివి నివేదించింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక అగ్నిమాపక, ఎమర్జెన్సీ సర్వీసులు 100 మందికి పైగా సిబ్బంది, 20 అగ్నిమాపక యంత్రాలతో అక్కడకు చేరుకున్నట్లు చైనా ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ మంత్రిత్వశాఖ తెలిపింది. స్థానిక అధికారులు తక్షణమే అన్ని విధాలుగా సహాయక, రెస్క్యూ ప్రయత్నాలు చేపట్టారు. క్షతగాత్రులకు సరైన చికిత్స అందించి, వీలైనంత వరకు ప్రాణనష్టం తగ్గించేందుకు ప్రయత్నించారని పేర్కొంది. బుధవారం రాత్రి నుంచి గురువారం తెల్లవారుఝామున 5 గంటల వరకు రెస్క్యూ కొనసాగినట్లు వెల్లడించింది.

**కనీసం 31 మంది సజీవ దహనం**



# అన్నభాగ్య స్కీంకోసం అమిత్‌షాను కలిసిన కర్ణాటక సిఎం

**న్యూఢిల్లీ,జూన్ 22:** కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇస్తామన్న పదికిలోల బియ్యంకు ఎదుర్కొంటున్న కొరతపై ఎట్టకేలకు ముఖ్యమంత్రి సిద్దరామయ్య ఢిల్లీలో హోంమంత్రి అమిత్‌షాను కలిసి చర్చలుజరిపారు. సమావేశంలో అన్నభాగ్య స్కీంకు తాను పౌరసరఫరాల మంత్రిత్వశాఖతో సంప్రదించి న్యాయంచేస్తామని హామీ ఇచ్చినట్లు సిఎం సిద్ధరామయ్య తెలిపారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఐదుకిలోల బియ్యం అదనంగా ఉచితంగా ఇస్తామన్న పథకానికి ప్రభుత్వానికి బియ్యంకొరత ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒడిసా వంటి రాష్ట్రాలను సంప్రదించినా రవాణా ఖర్చు తడిసిమోపెడవుతోంది. ఎఫ్‌సిఐ తమ రాష్ట్రానికి బియ్యం పంపిణీచేస్తామని అంగీకరించి లేఖను కూడా ఇచ్చి మరుసటిరోజే తిరిగి ఎఫ్‌సిఐ పంపిణీకి నిరాకరించిందని తెలిపారు. దీన్నిబట్టిచూస్తే ఈ అంశం రాజకీయకోణం సంతరించుకుందని తెలుస్తోందని అమిత్‌షాకు తెలిపారు. మేం రాజకీయ శతృత్వానికి ప్రాధాన్యత నివ్వడంలేదని అమిత్‌షాకు స్పష్టంచేసామని కర్ణాటక సిఎం మీడియాప్రశ్నలకు స్పష్టంచేసారు. బియ్యం పంపిణీ సమస్యతోపాటు కేంద్ర హోంశాఖను మరో రెండు రిజర్వుపోలీసు దళాలను కేటాయించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ విధానం వల్ల నిరుపేదలకు ఆహారపంపిణీలో సమస్యలు తలెత్తుతున్నాయని, అడ్డంకులు ఎదురవుతున్నాయని సిద్ధరామయ్య వెల్లడించారు. కేంద్రం కొత్తవిధానం ఆహారభద్రత చట్టానికి వ్యతిరేకంగా ఉందని, నిరుపేదలు రెండుపూటలా భోజనానికి అడ్డంకి అవుతోందన్నారు. ఈ విదానాన్ని మార్చాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. కేంద్ర ఆహార మంత్రి పియూష్‌గోయల్‌తో చర్చించి వెంటనే వివరాలు తెలియజేస్తానని హామీ ఇచ్చారని సిద్ధరామయ్య తెలిపారు. ఓపెన్ మార్కెట్ సరఫరా వ్యవస్థకింద రాష్ట్రానికి 2,28,425 టన్నుల బియ్యం సరఫరా నిలిపివేసింది. కర్ణాటకకు 750 మెట్రిక్‌టన్నులు కెజి 34 వంతున సరఫరాచేయాల్సి ఉంది. అయితే రాష్ట్రానికి అవసరకమైన 2.28 లక్షల మెట్రిక్‌టన్నులను సరఫరాచేయలేదని అందువల్లనే ప్రభుత్వం తెలంగాణ, బెంగాల్, పంజాబ్, ఛత్తీస్‌ఘర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను సంప్రదించిందని, ఆరాష్ట్రాలుకూడా సరఫరాచేయలేమని పైగా రవాణా ఖర్చుకూడా పెరుగుతున్నందున అడ్డంకిగా మారిందని, కేవలం ఎఫ్‌సిఐ వైఖరివల్లనే ఇలాజరుగుతోందని తెలిపారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, Vijayawada - 520002 (A.P.)
E PROCUREMENT SHORT TENDER NOTICE
NIT No.30/MAU61-USI0TT(OTH)/9/2023-TT/4th Call, Dated: 21.06.2023
Name of Work: APCRDA - Providing Annual Maintenance Contract of Air conditioners installed in APCRDA Head office building, Vijayawada for the period 01.04.2023 to 31.03.2024-ECV: Rs.5,87,240/-. The bid can be downloaded on AP e-procurement portal from 23.06.2023 to 30.06.2023 up to 14.00 Hrs. Due date for submission of Bid is 30.06.2023 up to 15.00 Hrs, Technical bid opening 30.06.2023 @ 16.00Hrs. For further details Please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in. Sd/- Commissioner, APCRDA.

HeroFinCorp.
హీరో ఫిన్ కార్ప్ లిమిటెడ్
CIN : U74899DL1991PLC046774
రిజిస్టర్డ్ కార్యాలయం: 34, కమ్యూనిటీ సెంటర్, బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూఢిల్లీ-110057.
ఫోన్: 011-49487150 / ఫ్యాక్స్: 011-49487197-011-4948 7198
ఇమెయిల్: litigation@herofincorp.com
వెబ్‌సైట్: www.herofincorp.com
స్వాధీనతా ప్రకటన (అనుబంధం IV) రూల్ 8(1))
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 (54 ఆఫ్ 2002) (ఇకపైన చట్టంగా రిఫర్ చేయబడును) క్రింద ఏర్పాటు ప్రకారం నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ అయిన హీరో ఫిన్‌కార్ప్ లిమిటెడ్ (HFCL) యొక్క అధీకృత అధికారి అయినందున చట్టం యొక్క సెక్షన్ 13 (2)క్రింద నిబంధన 3తో సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ 25.03.2022 తేదీ రుణగ్రహీతలకు పిలుపునిస్తూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు.
1. M/s. వెంకట దుర్గా ట్రేడర్స్., దాని యజమాని ద్వారా 1) శ్రీ రాజా బసవకుమార్, గ్రౌండ్ ఫ్లోర్, 43-107/1-24, నూజివీడు రోడ్, అజిత్‌సింగ్ నగర్, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520015 వద్ద కార్యాలయం కలిగి వున్నది. వద్ద కూడా: 43/145/5, కె.ఎల్.రావ్ రోడ్, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ, కృష్ణా, ఆంధ్రప్రదేశ్- 520015.
2. శ్రీ రాజా బసవకుమార్ యజమాని, M/s. వెంకట దుర్గా ట్రేడర్స్, నివాసం వద్ద: 43-107/1-24, ఆర్‌బి ఫ్లాట్స్, అజిత్‌సింగ్‌నగర్, విజయవాడ, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520015.
3. శ్రీ రాజా ENVS కాత్యాని నివాసం వద్ద: 43-107/1-24, ఆర్‌బి ఫ్లాట్స్, అజిత్‌సింగ్‌నగర్, విజయవాడ, కృష్ణా, ఆంధ్రప్రదేశ్-520015.
సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి అరవై (60) రోజులలోగా నోటీసులో పేర్కొన్న రూ.92,43,064.10 (రూపాయలు తొంభై రెండు లక్షల నలభై మూడు వేల మరియు అరవై నాలుగు మరియు పది పైసా మాత్రమే) మొత్తాన్ని 14-03-2022 నాటికి బకాయి మొత్తాన్ని వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా తిరిగి చెల్లించవలసినదిగా పిలుపు ఇవ్వడమైనది.
రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (4)క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఇందులో క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారుడు 21.06.2023న భౌతికంగా స్వాధీనం చేసుకొన్నారు మరియు రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ఆ విషయమై నోటీస్ ఇవ్వడమైనది.
రుణగ్రహీతను ప్రత్యేకంగాను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరిపినా బకాయి మొత్తం రూ.92,43,064.10 (రూపాయలు తొంభై రెండు లక్షల నలభై మూడు వేల మరియు అరవై నాలుగు మరియు పది పైసా మాత్రమే) బకాయి తేదీ 14-03-2022 నాటికి బకాయి మొత్తం మరియు తదుపరి వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా HFCL యొక్క ఛార్జికి లోబడి వుండును. చట్టం యొక్క విభాగం 13 యొక్క ఉప విభాగం (8) ప్రకారం రుణగ్రహీత తనఖా పెట్టబడిన ఆస్తి తిరిగి పొందే కాలానికి సంబంధించిన ఏర్పాటును రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది.
ఆస్తి యొక్క వివరణ / తనఖా ఆస్తి ఈ క్రింది విధంగా:
తనఖా పెట్టిన ఆస్తి యొక్క వివరాలు
ఆంధ్రప్రదేశ్- 520015, కృష్ణా జిల్లా, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంతం, ముత్యాలంపాడు, ఇం.నం. 43-107/1-24, అసెస్‌మెంట్ నం.1073214893, ఇం.నం. 43-6/1-24 దగ్గర, ప్లాట్ నం.84 కలిగిన ఫైల్ నం.C2, 7262/2008, R.L.P No.375/2010/VJA, RC A6/1987/2010, RS.No.4/3B, 5/2, 8/1B, 27/1B భాగం మరియు 27/3B, సబ్‌డివైడెడ్, Rs.No.4/3B, 5/2, 8/1B, 27/1B భాగం మరియు 27/3B, సరిహద్దులు ఈ క్రింది విధంగా తూర్పు: సి.హెచ్.శంకర్‌రావు యొక్క ప్లాట్ నం.85, పడమర: ఎ.సూర్యనారాయణ మూర్తి యొక్క ప్లాట్ నం.79, ఉత్తరం: ఆర్.శ్రీనివాసరావు యొక్క ప్లాట్ నం.82, దక్షిణం: 20 అడుగుల వెడల్పు రోడ్. 156.527 చ.గజాలు లేదా 130.87 చ.మీటర్ల విస్తీర్ణ స్థలం ఆర్‌సిసి పైకప్పు గ్రౌండ్ ఫ్లోర్‌తో కలిపి, మరియు కమర్షియల్ భవనంతో మరియు అందులోని ఫస్ట్ ఫ్లోర్ నివాసిత భవనం.
తేది : 21.06.2023 అధీకృత అధికారి
ప్రదేశం : కృష్ణాజిల్లా ఆంధ్రప్రదేశ్ హీరో ఫిన్ కార్ప్ లిమిటెడ్



సిఎం జగన్‌కు ఇండియా 2047 హై ఇన్‌కమ్ విత్ ఈక్విటీ పుస్తకాన్ని అందిస్తున్న సమీర్ కొచ్చర్

## సిఎం జగన్‌తో స్కోచ్ గ్రూప్ చైర్మన్ భేటీ

**విజయవాడ,జూన్22, ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డిని స్కోచ్ గ్రూప్ చైర్మన్ సమీర్ కొచ్చర్ గురువారం కలుసుకున్నారు. సిఎం క్యాంపు కార్యాలయంలోనే ఆయనను కలుసుకున్న స్కోచ్ గ్రూప్ చైర్మన్ సమీర్ కొచ్చర్ రాష్ట్రం వివిధ రంగాల్లో కన్పరుస్తున్న ప్రగతిని ప్రశంసించారు. అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా ఒక ప్రభుత్వం స్థిర చిత్తంతో పనిచేయడం అభినందనీయమని వ్యాఖ్యానించారు. ఆయా రంగాల్లో తమ ప్రభుత్వ విధానాన్ని మెరుగుపర్చుకునే దిశలో అండగా నిలుస్తున్న స్కోచ్ గ్రూప్ చైర్మన్ సమీర్ కొచ్చర్‌కు సిఎం జగన్ ధన్యవాదాలు తెలిపారు. విద్యా, వైద్యం, వ్యవసాయం, అంతరంగిక శాఖ తదితరంశాలకు తమ ప్రాధాన్యత అంశాలుగా తీసుకుందని వివరించారు. ఉపాధి రంగానికి ఉపకరించే రీతిలో విద్యార్థులకు విద్యను అందిస్తున్నామని తెలిపారు. కార్యనిర్వహణ, రాష్ట్ర అంతరంగికంశాల్లో సాంకేతి విజ్ఞానాన్ని వినియోగించుకుంటూ మంచి ఫలితాలను సాధిస్తున్నామని తెలిపారు. ఆయనను రాష్ట్ర ప్రభుత్వం తరపున సత్కరించారు. శ్రీ వెంకటేశ్వరుని ప్రతిమను బహుకరించారు. స్కోచ్ గ్రూప్ చైర్మన్ సమీర్ కొచ్చర్ తాను సమకాలీన అంశాలను దృష్టిలో ఉంచుకుని, తులనాత్మక పరిశీలనతో భవిష్యత్తు భారతం కీలక విషయంగా రచించిన ఇండియా 2047 హై ఇన్‌కమ్ విత్ ఈక్విటీ పుస్తకాన్ని సీఎం జగన్‌కు బహుకరించారు. ఈ కార్యక్రమంలో స్కోచ్ గ్రూప్ వైస్ చైర్మన్ డాక్టర్ గురుశరణ్ ధంజల్, డైరెక్టర్ రోహణ్ కొచ్చర్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీ పరీక్షల శిక్షణకు అగ్రగామి సంస్థ విశ్వం

### 2023 నవోదయ విద్యాలయాలకు ఎంపిక అయిన 42 మంది విశ్వం విద్యార్థులు


ఉత్తమ మార్కులు సాధించిన విశ్వం విద్యార్థులు

**తిరుపతి (విద్య), జూన్ 22, ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో 2023 - 24 విద్యా సంవత్సరానికి 29 ఏప్రిల్ 2023 జరిగిన జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో కె. హర్షిత్, బీ. చందు ప్రజ్వల్, జీ. కార్తికద్యుతి, బీ. హేమంత్ కుమార్, పీ. జ్ఞానేంద్ర రెడ్డి, ఎం. తీర్థ, టిపి రాజ్ ప్రియన్, జె. శసంక్, ప్రణీత్ తదితరులతో పాటు 42 మంది విశ్వం విద్యార్థులు సీట్లు సాధించారని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు, విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్. విశ్వనాథ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను విశ్వం విద్యా సంస్థల అధినేత డా. ఎన్.విశ్వనాథ్ రెడ్డి, అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వచందన్ రెడ్డి, కరస్పాండెంట్ ఎన్. తులసీ విశ్వనాథ్‌లు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో జరిగే సైనిక్, నవోదయ, మిలిటరీ స్కూల్స్ వంటి పోటీ పరీక్షలకు తమ సంస్థలో శిక్షణ ఇస్తూ జాతీయ స్థాయిలో ఉత్తమ ఫలితాలతో పాటు అత్యుత్తమ మార్కులు, ర్యాంకులను విశ్వం విద్యార్థులు సాధిస్తున్నట్లు తెలియజేసారు. గత 33 సంవత్సరాలుగా జాతీయ స్థాయిలో జరిగే సైనిక్ స్కూల్‌కు 940 పైగా సీట్లు, నవోదయ విద్యాలయాలో 1050పైగా సీట్లు సాధించిన ఏకైక విద్యా సంస్థ విశ్వం అని తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించడానికి తోడ్పడిన విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## లోక కల్యాణార్థం 29నుండి చతుర్వేద హవనం

### ఏర్పాట్లపై టిటిడి ఇఒ సమీక్ష



**తిరుమల,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణార్థం తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తిరుపతి టిటిడి పరిపాలన భవనం మైదానంలో 29వతేదీ నుండి జులై 5వరకు నిర్వహించే శ్రీనివాస చతుర్వేద హవనం విజయవంతం చేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులకు ఆదేశించారు. గురువారం సాయంత్రం పరిపాలన భవనంలోని ఇఒ ఛాంబర్‌లో టిటిడి జెఇఒ సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎస్వీవేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణీసదాశివమూర్తి, సిఎఒ శేషశైలేంద్ర, సిఇ నాగేశ్వరరావు, విజిఒ మనోహర్,పిఆర్ఒ డాక్టర్ తలారి రవి, డిపిపి ప్రోగ్రామ్ అధికారి రాజగోపాలరావు, డిపిపి కార్యదర్శి శ్రీనివాసులు, అదనపు ఆరోగ్యఅధికారి డాక్టర్ సునీల్, ఎస్వీఉన్నత వేదాధ్యయనసంస్థ ప్రత్యేకాధికారి విభీషణశర్మ తదితరులతో సమీక్షించారు. ఈసందర్భంగా ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ శ్రీనివాస చతుర్వేద హవనం కార్యక్రమాన్ని గతంలో విశాఖపట్నం, కోవూరులోనిర్వహించడం జరిగిందన్నారు.

తిరుపతిలో ఏడురోజులు నిర్వహించే ఈ కార్యక్రమంలో వేదాలు ఎలా ఉద్భవించాయి, వేదాల విశిష్టత, వేదాలు మానవజీవన విధానానికి తోడ్పడే విధానం అంశాలపై పండితులు ప్రవచన కార్యక్రమాలు ఉంటాయన్నారు. తెలుగురాష్ట్రాల నుంచి 32మంది రుత్వికులు శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారని, మైదానాన్ని ఆధ్యాత్మిక వాతావరణం ఉట్టిపడేలా తీర్చిదిద్దాలన్నారు. ఉదయం హోమ కార్యక్రమాలు, సాయంత్రం అన్నమాచార్యప్రాజెక్టు ,దాససాహిత్యప్రాజెక్టు కళాకారులతో భక్తి సంగీత కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకునేలా ఉండాలన్నారు. ప్రతిరోజూ ఉదయం కార్యక్రమానికి వచ్చే భక్తులతో సంకల్పం చెప్పిస్తారన్నారు.

## రైల్వే జిఎం దృష్టికి కార్మికుల సమస్యలు

**గుంతకల్లు రైల్వే, జూన్ 22 ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలో దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా కార్మిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రైల్వే కార్మిక సంఘాలు జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌కు వినతి పత్రాలు సమర్పించారు. దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శి ప్రభాకర్, మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయ్ కుమార్ తమ తమ ప్రతినిధులతో కలిసి జిఎం జైన్‌కు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను విపులంగా వివరించారు. దాదాపు 15 మందికి సంబంధించిన కారుణ్య నియామకాల సమస్యతో పాటు, భద్రతా కేటగిరిలైనా లోకో రన్నింగ్, గార్డ్స్, ట్రాక్‌మెన్, పాయింట్స్ మెన్‌లు, సిగ్నల్, టెలికాం, విద్యుత్ ట్రాక్షన్, సిఅండ్‌డబ్ల్యూ, డీజిల్, విద్యుత్ లోకోషెడ్‌లలో ఖాళీగా ఉన్న డిపార్ట్‌మెంట్ కోటా పోస్టులను తక్షణం భర్తీ చేసి ప్రస్తుతం పని చేస్తున్న సిబ్బందిపై అదనపు పని భారాన్ని నివారించాలని కోరారు. రైలు మార్గాలను పర్యవేక్షించే ట్రాక్ మెన్‌లకు తమ తమ సామాగ్రిని భద్రపరుస్తారుకునేందుకు గ్యాంగ్ హట్‌లతోపాటు రక్షక్ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని, ట్రాక్‌మెన్, గేట్ మెన్, పాయింట్స్‌మెన్‌లుగా పనిచేస్తున్న వారికి 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని, గుంతకల్లు, గుత్తి, అనంతపురం, తాడిపత్రి, రాయచూరు, కడప, రేణిగుంట, తిరుపతి రైల్వే స్టేషన్లలో సిబ్బంది సంఖ్యకు సరిపడా రైల్వే క్వార్టర్స్‌ను నిర్మించాలని, గుత్తిలోని బాక్స్-ఎన్ఆర్ఓహెచ్ డిపోలో కనీస యాంత్రిక పరికరాలను ఏర్పాటు చేయాలని, తగినంత మంది శానిటైజేషన్ సిబ్బంది లేకపోవడంతో రైల్వే కాలనీలు, చెత్తా, చెదారం, దుర్గంధంల మధ్య రైల్వే కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతూన్నరన్నారు.

ఈ అంశంపై స్పందించి రైల్వే కార్మికులు రోగాలపాలు కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. గుంతకల్లులో వివిధ విభాగాలకు చెందిన 108 రైల్వే క్వార్టర్స్‌లు 2019 నుంచి ఖాళీగా ఉన్నాయని వీటిని అర్హులైన సిబ్బందికి కేటాయించి రైల్వేకు నష్టం వాటిల్లకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. లోకో రన్నింగ్ విభాగానికి సంబంధించిన సిఐఆర్ డేటా ఎంట్రీ ఆపరేటర్‌లకు సంబంధించిన కాంట్రాక్టు కాలవ్యవధి పూర్తి అయి ఏడాది అయిన ఇంత వరకు సదరు కాంట్రాక్టును పునరుద్దరించక పోవడంవల్ల అసలే ఖాళీల సమస్యతో కొట్టు మిట్టాడుతున్న గుంతకల్లులో దాదాపు 70లోకో రన్నింగ్ సిబ్బంది తమతమ విధులు నిర్వర్తించకుండా సిఐఆర్ డేటాఎంట్రీ ఆపరేటర్ పనులు చేస్తున్నారన్నారు. గత కొంతకాలంగా స్థానిక డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో సర్జన్, గైనకాలజిస్ట్ పోస్టులు ఖాళీగా ఉండడంతో రైల్వే సిబ్బంది తీవ్ర సమస్యలుఎదుర్కొంటున్నారని, కావునస్థానిక రైల్వే ఆసుపత్రికి తక్షణం సర్జన్, గైనకాలజిస్టు వైద్యులను నియమించాలని రైల్వే కార్మిక సంఘాలు జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌కు విజ్ఞప్తి చేశారు.

# శ్రీవాణి ట్రస్ట్‌పై త్వరలోనే శ్వేతపత్రం



### భక్తుల మనోభావాలు, విశ్వాసం దెబ్బతీసేలా ఆరోపణలు వద్దు

### ట్రస్ట్‌కు రూ.860కోట్లు దాతలు విరాళం

### పీఠాధిపతులతో కలసి టిటిడి ఇఒ ధర్మారెడ్డి సమావేశం

**తిరుమల,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా వెనుకబడిన గ్రామాల్లో ఆలయాల నిర్మాణం, పురాతన ఆలయాల పునరుద్దరణ చేసేందుకు ఏర్పాటుచేసిన "శ్రీవాణి ట్రస్ట్"పై త్వరలోనే శ్వేతపత్రం విడుదల చేస్తామని తిరుమల తిరుపతి దేవస్థానం ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. ఈ ట్రస్ట్‌నిర్వహణపై ఎలాంటి అపోహలు, ఆరోపణలకు తావులేదని స్పష్టం చేశారు. శ్రీవాణి ట్రస్ట్‌నిధులు పక్కదారిపట్టాయని, దుర్వినియోగం అయ్యాయని వస్తున్న ఆరోపణలను రాష్ట్రానికిచెందిన పలువురుపీఠాధిపతులు, స్వామీజీలతో కలసి ఇఒ ధర్మారెడ్డి గురువారం ఉదయం తిరుమలలోని అన్నమయ్యభవనంలో నిర్వహించిన సమావేశంలో ఖండించారు. ఆనిధులు పూర్తిగా సద్వినియోగం అవుతున్నాయని చెప్పారు. శ్రీవాణి ట్రస్ట్ నిధులతో పలుఆలయాల నిర్మాణం ,పురాతన ఆలయాల పునరుద్దరణ టిటిడి చేపట్టిందన్నారు. 2018 ఆగస్టు 28న శ్రీవాణి ట్రస్ట్‌ను అమరావతిలో నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి నిధులు సమకూర్చేందుకు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. అయితే 2019వ సంవత్సరం నుంచి ఈ ట్రస్ట్‌ను మరింత పటిష్ఠంచేసి నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటివరకు ఆఫ్‌లైన్‌లో 350.82కోట్లు రూపాయలు విరాళాలు, ఆన్‌లైన్‌లో 475.57కోట్లు రూపాయలు విరాళాలు మొత్తం 860కోట్లు రూపాయలు విరాళాలు ఆదాయం వచ్చిందన్నారు. అమరావతిలో 150కోట్ల రూపాయలతో ఆలయాన్ని నిర్మించామని వెల్లడించారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న ట్రస్ట్‌లు, పథకాలు తరహాలోనే శ్రీవాణిట్రస్ట్‌ను నడుపుతున్నట్లు ఇఒ ధర్మారెడ్డి వివరించారు. ఈట్రస్ట్‌పై కొందరు చేస్తున్న ఆరోపణలను విశ్వహిందూ పరిషత్ సెంట్రల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు రాఘవులు, తిరుపతి జిల్లా చంద్రగిరి సమీపంలోని శ్రీనివాసమంగాపురంలోని లలితా పీఠాధిపతి స్వరూపానందగిరిస్వామి, కడపజిల్లా బనగానిపల్లిలోని బ్రహ్మంగారిమఠం మఠాధిపతి విరజానందస్వామి, హైదరాబాద్‌కు చెందిన హనుమత్‌పీఠం పీఠాధిపతి దుర్గాప్రసాదస్వామి, సోలిస్ ఐకేర్ ఎండి రామాంజనేయులు,విహెచ్‌పి, ఆర్ఎస్ఎస్, పతంజలి సంస్థల ప్రతినిధులు శ్రీధర్‌రావు, మురళి, దీపక్‌రెడ్డి,శ్రీనివాస్, సుబ్బన్న, సురేష్, కుమారస్వామిలతో కలసి ఇఒ ధర్మారెడ్డి శ్రీవాణి ట్రస్ట్ ఏర్పాటు, నిర్వహణ తీరును వివరించారు. 2018లో ఏర్పాటైన ట్రస్ట్‌కు విరాళాలిచ్చే దాతలకు ఆదాయపుపన్ను మినహాయింపు సెక్షన్ 12ఎ క్రింద వర్తింపజేసేలా చూశామన్నారు. 10, 500 రూపాయలు చెల్లిస్తున్న దాతలు ఇందులో 10వేల రూపాయలు ట్రస్ట్‌కు విరాళంగా, 500 రూపాయలు విఐపి బ్రేక్‌దర్శన టిక్కెట్‌కు వేర్వేరుగా చెల్లిస్తున్న వాటికి వేర్వేరు రశీదులు ఇస్తున్నామన్నారు. ఆరోపణలు చేసే ముందు వాస్తవాలను పూర్తిగా తెలుసుకోవాలని, లేకుంటే కోట్లాదిమంది భక్తుల విశ్వాసం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.

**పురాతన ఆలయాల పునరుద్దరణ ధ్యేయం:**

దేశవ్యాప్తంగా ఎస్సీ, బిసి, గిరిజన,మత్స్యకార వర్గాలు నివాసముంటున్న ప్రాంతాల్లో మతమార్పిడులు అరికట్టేందుకు, వెనుకబడిన గ్రామాల్లో శ్రీవాణి ట్రస్ట్ నిధులతో టిటిడి ఆలయాల నిర్మాణం కోసం శ్రీవాణి ట్రస్ట్ ఏర్పాటుచేయడం జరిగిందని ఇఒ ధర్మారెడ్డి ఉద్ఘాటించారు. శ్రీవాణి ట్రస్ట్ నిర్వహణ, ఆలయాల నిర్మాణం పనులు చేపట్టడంపై నిధులు వినియోగంపై పలువురు పీఠాధిపతులు, స్వామీజీలు పరిశీలించి ప్రశంసించారు. ధర్మప్రచారం కోసం ఏర్పాటుచేసిన శ్రీవాణి ట్రస్ట్‌పై రాజకీయ ప్రయోజనాల కోసం,అవాస్తవాలను దుష్ప్రచారం చేయవద్దని పీఠాధిపతులు, స్వామీజీలు ముక్తకంఠంతో హెచ్చరించారు. ట్రస్ట్‌పై వస్తున్న ఆరోపణలు అవాస్తవమన్నారు. ప్రపంచ ప్రసిద్ది చెందిన కోట్లాదిమంది భక్తుల ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంపై నిరాధారమైన ఆరోపణలుచేయడం వల్ల భక్తుల మనోభావాలు, విశ్వాసం దెబ్బతీసే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. గురువారం తిరుమలకు చేరుకుని శ్రీవాణిట్రస్ట్ నిర్వహణ, నిధులు వినియోగం అకౌంట్లను పరిశీలించామని, ఒక్కపైసాకూడా దుర్వినియోగ్య మయ్యే అవకాశం లేదని స్వామీజీలు తెలిపారు. ఇంకా పలువురు పీఠాధిపతులు, స్వామీజీలు మాట్లాడుతూ శ్రీవాణి ట్రస్ట్‌ద్వారా ఇప్పటివరకు 8.25లక్షల మందికిపైగా భక్తులు దర్శనం చేసుకున్నారన్నారు. అదేగాక ఎక్కడెక్కడ ఆలయాలు నిర్మాణం జరుగుతున్నాయి, ట్రస్టునిధులు ఏయే బ్యాంకుల్లో ఉన్నాయి, వడ్డీ ఏమేరకు వచ్చిందనే వివరాలు పరిశీలించామన్నారు. నిధులు దుర్వినియోగం అయ్యే ప్రసక్తేలేదని తేల్చిచెప్పారు. ఎన్నోనియమ నిబంధనల ప్రకారం ట్రస్ట్ ఏర్పాటైందని, ఇంత మంది భక్తులకు రశీదులు ఇవ్వకపోతే మిన్నకుం టారా అనిప్రశ్నించారు. ఎవరికైనా సందేహాలుంటే నేరుగా తిరుమలకువచ్చి శ్రీవాణి ట్రస్ట్‌రికార్డులను, అకౌంట్లను పరిశీలించి నివృత్తిచేసుకోవచ్చని తెలిపారు.

## తిరుమలకు రండి..అనుమానాలు నివృత్తిచేసుకోండి

### శ్రీవాణి ట్రస్ట్‌నిర్వహణపై విమర్శకులకు పీఠాధిపతుల పిలుపు

**తిరుమల,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మప్రచారం కోసం దేవాలయాల నిర్మాణం, ఆలయాల పునరుద్దరణకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న శ్రీవాణి ట్రస్ట్‌పై అనుమానాలు ఉంటే ఎవరైనా తిరుమలకు వచ్చి నివృత్తిచేసుకోవచ్చని పలువురు పీఠాధిపతులు, స్వామీజీలు విమర్శకులకు పిలుపునిచ్చారు. నిరాధారమైన ఆరోపణలుచేయడం వల్ల భక్తుల మనోభావాలు, విశ్వాసం దెబ్బతీసే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఎంతో నిబద్ధతతో, పారదర్శకంగా నిర్వహిస్తున్న ఈ ట్రస్ట్‌పై రాజకీయంగా ఆరోపణలు ,విమర్శలు చేయడం వదలిపెట్టి నేరుగా తిరుమలకు వచ్చి శ్రీవాణి ట్రస్ట్ రికార్డులను,అకౌంట్లను పరిశీలించి నివృత్తిచేసుకోవచ్చని తెలిపారు. శ్రీవాణి నిధులుదుర్వినియోగం అంటూ చేస్తున్న ఆరోపణలతో భక్తులు భగవంతునిపై నమ్మకం కోల్పోయే అవకాశం ఉందని అన్నారు.

విశ్వహిందూ పరిషత్ సెంట్రల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడు రాఘవులు, తిరుపతి జిల్లా చంద్రగిరి సమీపంలోని శ్రీనివాసమంగాపురంలోని లలితాపీఠాధిపతి స్వరూపానందగిరిస్వామి, కడప జిల్లా బనగానిపల్లిలోని బ్రహ్మంగారిమఠం మఠాధిపతి విరజానందస్వామి, హైదరాబాద్‌కు చెందిన హనుమత్‌పీఠం పీఠాధిపతి దుర్గాప్రసాదస్వామితో కలసి గురువారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఇఒ ఏవిధర్మారెడ్డి మీడియాప్రతినిధుల సమావేశంలో వాస్తవాలను వెల్లడించారు. దేశంలో ప్రధా నంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎస్సీ, గిరిజన,బిసి ,మత్స్యకార గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం చేయాలనే ఉన్నతాశయంతో శ్రీవాణి ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ట్రస్ట్‌కు వస్తున్న విరాళాలవినియోగం పారదర్శకంగానే జరుగుతోందని తేల్చారు.

ఈ ట్రస్ట్‌ద్వారా ఇప్పటివరకు మొత్తం 2,445 ఆలయాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ ట్రస్ట్ నిధులతో పురాతన ఆలయాల పునరుద్దరణ, నూతన ఆలయాల నిర్మాణం,ఆలయాల్లో ధూపదీప నైవేద్యాలకు ఆర్థికసాయం అందిస్తున్నట్లు చెప్పారు. శ్రీవాణి ట్రస్ట్‌పై రాజకీయంగా వ్యాఖ్యలు, దుష్ప్రచారాలు చేయడాన్ని స్వామీజీలు ఖండించారు. ఈ ట్రస్ట్‌పై రాజకీయ,వ్యక్తిగత ప్రయోజనాల కోసం టిటిడిపై దుష్ప్రచారం చేసిన,చేస్తున్న వాళ్లు వాస్తవాలను తెలుసుకుని మాట్లాడితే హిందూ ధర్మానికి మంచిదన్నారు. శ్రీవాణి ట్రస్ట్‌కు ప్రత్యేకంగా బ్యాంకు అకౌంట్ ఉందని, అందులోనే విరాళాలు జమ అవుతున్నాయన్నారు.

## విజయవాడలో 24న ఇస్కాన్ జగన్నాథ రథయాత్ర

**విజయవాడ,జూన్22,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ఈ నెల 24న ఇస్కాన్ జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్నారు.నగరంలోని ఇస్కాన్ మందిర అధ్యక్షులు చక్రదారిదాస్ ఈ విషయాన్ని గురువారం మీడియాకు వివరించారు.ఈ రథయాత్రకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా రానున్నట్లు ఆయన తెలిపారు.ఈ రథయాత్ర 24న మధ్యాహ్నం ఒంటి గంటలకు బందర్ రోడ్డులోని డి అడ్రస్‌మాల్ నుంచి ప్రారంభమై, సుమారు 8 కిలో మీటర్లు మేరకు సాగుతుందని ఆయన తెలిపారు. మూడు రోజుల పాటు రథయాత్ర మేళా జరుగుతుందన్నారు. దేశం నలుమూలల నుంచి వచ్చే కళాకారులందరు ఈ రథయాత్రలో పాల్గొని వారి కళలను ప్రదర్శిస్తారని వివరించారు.కాలేజీ విద్యార్థులు 1000 మంది వరకు ఈ రథయాత్రలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఊరేగింపు సమయంలో,వేద గ్రంథాల పంపిణీ, యాత్రలో పాల్గొన్న వారందరికి ఉచితంగా ప్రసాదం అందించబడుతుందని తెలిపారు.ఊరేగింపులో కీర్తనలు, నృత్యం, దర్శనం ఆధ్యాత్మిక ప్రవచనం ఉంటాయన్నారు. నగర ప్రజలు పాల్గొనేం దుకు వీలుగా రథయాత్ర నిర్వహిస్తున్నట్లు వివరించారు.

# జగన్ పాలనలో లక్షల్లో ఉద్యోగాలు

### ఎంపి విజయ సాయిరెడ్డి

### ఎఎన్‌యు ఇంక్యుబేషన్ సెంటర్‌కు రూ.50 లక్షలు మంజూరు

### మెగాజాబ్ మేళా ప్రారంభం



ఎంపి విజయసాయి రెడ్డిని సన్మానిస్తున్న వీసి ప్రొఫెసర్ రాజశేఖర్, అధికారులు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్22, ప్రభాతవార్త:** ఎఎన్‌యులో ఉత్సాహంగా మెగాజాబ్ మేళా ప్రారంభమైంది. రాజ్యసభ సభ్యులు, స్టాండింగ్ కమిటీ చైర్మన్ వి.విజయసాయి రెడ్డి ఈ జాబ్‌మేళాకు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో సిఎం జగన్మోహన్ రెడ్డి సఫలీకృతులయ్యారని అన్నారు. వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి దాదాపు 2.50లక్షల ఉద్యోగాలు ఇచ్చారన్నారు. అంతకు ముందు ఉపాధి కావాలంటే రాజధానికి వెళ్ళాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. జగన్మోహన్‌రెడ్డివచ్చాక సచివాలయ వ్యవస్థ అందుబాటులోకి రావడంతో ఎక్కడి సమస్యలు అక్కడే పరిష్కారమయ్యే పరిస్థితికి తీసుకొచ్చారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 15వేల గ్రామ సచివాలయాల్లో 1.75లక్షల మందికి ఉద్యోగాలు కల్పించారన్నారు. వైఎస్సార్సీ ఆధ్వర్యంలో గతేడాది నిర్వహించిన 4మెగా జాబ్ మేళాల్లో సుమారు 40వేల మందికిపైగా ఉద్యోగాలు యువతకు వచ్చాయన్నారు. నిరుద్యోగ సమస్యను పూర్తిగా తుడిచేయాలని సీఎం తపనపడుతున్నారని, రాష్ట్రంలో ఎక్కడా కూడా నిరుద్యోగ సమస్య ఉండకూడదని, చదువుకున్న ప్రతీ ఒక్కరికి ఉద్యోగాలు అందుబాటులో ఉండాలనే ఆకాంక్షను సిఎం జగన్మోహన్ రెడ్డి నెరవేర్చబోతున్నట్లు పేర్కొన్నారు. అలాంటి దృఢనిశ్చయంతో పరిపాలన చేస్తున్న సిఎం ఆలోచనలకు తగ్గట్లుగా మనవంతు భాగస్వామ్యంతో ఉద్యోగ అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తద్వారా ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మెరుగైన రాష్ట్రంగా ఏపిని తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. అలాగే రాబోయే ఏడెనిమిది నెలల్లో మరో 9చోట్ల మెగా జాబ్‌మేళాను నిర్వహించి కనీసం 50 నుంచి 60వేల మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. చదువు పూర్తయినవారు, నిరుద్యోగులు ఉద్యోగ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ నాగార్జున యూనివర్సిటీలో ఏర్పాటు చేయనున్న ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మిషెన్‌లెర్నింగ్, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ వంటిరంగాల్లో అధిక సంఖ్యలో ఉద్యోగాలు వస్తాయన్నారు. యూనివర్సిటీలో ఏర్పాటుచేయనున్న ఇంకుబేషన్ సెంటర్ అభివృద్ధికి ఎంపి నిధుల నుండి రూ.50లక్షలు మంజూరు చేస్తున్నట్లు విజయసాయి రెడ్డి ప్రకటించారు. యూనివర్సిటీ వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ ఏఎన్‌యు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాకు దేశంలో ఉన్న 100 ప్రతిష్టాత్మక కంపెనీలు వచ్చాయన్నారు. వాటిల్లో ఉన్న 16వేల ఉద్యోగఖాళీల్లో దాదాపు 10వేల వరకు భర్తీచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వర్సిటీలో ఏర్పాటుచేస్తున్న ఇంకుబేషన్ సెంటర్‌కు రూ.50లక్షలు ప్రకటించిన విజయసాయి రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాబ్‌మేళా కన్వీనర్, ప్లేస్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ బట్టు నాగరాజు జాబ్‌మేళా వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ వరప్రసాదమూర్తి, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ కె.సునీత, ప్రిన్సిపాల్స్ సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, ప్రమీలారాణి, చెన్నైకు చెందిన సిసిఐ సీనియర్ డైరెక్టర్ అయ్యల రెడ్డి కిరణ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## అందరికీ శుభాలు కలగాలి

### సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.రామసుబ్రమణియన్



**తిరుమల, జూన్ 22, ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.రామసుబ్రమణియన్ కుటుంబంతో కలసి గురువారం ఉదయం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఉదయం ఆలయంవద్దకు విచ్చేసిన న్యాయమూర్తికి టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన అనంతరం మూలవిరాట్టును దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు .రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. టిటిడి ఛైర్మన్ సుబ్బారెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రామసుబ్రమణియన్ కుటుంబ సభ్యులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈయన వెంట ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతి కల్పన డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్,ఓఎస్‌డి రామకృష్ణ ఉన్నారు.

# దక్షిణామూర్తికి వైభవంగా అభిషేకాలు



**శ్రీకాళహస్తి,జూన్ 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన దేవుళ్ళతో ప్రతి రోజూ భక్తుల సందడే నందడి అన్నట్లు మారింది. సిరి సంపదల ప్రసాదానికి నిలయంగా మారింది.ఓ వైపు చదువులు,మరో ఆయుషు,ఇంకో వైపు శాంతి సౌఖ్యాలు, ఇంకొక వైపు సిరి పందలతో తుల తూగుటకు దేవుళ్ల వరాలు ప్రసాదిస్తున్నారు.ఈ నేపధ్యంలో గురువారం గురుదక్షిణామూర్తికి తల్లిదండ్రులు మొకరిల్లి మా 'బిడ్డలను చదువుల్లో రాణించేటట్లు 'వరం ప్రసాదించు స్వామి అన్నట్లు పూజలు జరిపారు.

**షోడషాభిషేకాలు:**

చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు,అభిషేకాలకు అలరారుతున్నారు.ఈ నేపధ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారథ్యంలో అర్చకులు నిరంజన్‌గురుకుల్, హేమంత్‌కుమార్‌పూజలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంత మాత్రంగానే ఉన్నారు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది.

# రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు వీఆర్వోల వినతులు

**విజయవాడ, జూన్ 22, ప్రభాతవార్త :** వీఆర్వోలు తమ సమస్యలపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును ఆయన చాంబర్లో కలసి వీఆర్వోలకు ప్రమోషన్లు వన్‌టైమ్ సెటిల్మెంట్, ప్రమోషన్ల రేషియో విషయంపై వినతులను సమర్పించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన రెవెన్యూ మంత్రి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. వీఆర్వోల గ్రేడ్-2 ప్రొబేషన్‌కి సర్వే సప్లిమెంటరీ ఎగ్జామ్స్ వెంటనే నిర్వహించేలాగున అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరడం జరిగింది. తదుపరి చీఫ్ కమీషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అండ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్‌ను కలసి వీఆర్వోలు ఎదుర్కొంటున్న సమస్యలు, బదిలీల్లో వీఆర్వోలకు ఎదురవుతున్న ఇబ్బందులను గురించి తెలిపి రాబోవు కాలంలో ఇబ్బందులు ఎదురవ్వకుండా అన్ని జిల్లా కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరడం జరిగింది. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు, భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మిరియాల లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకులు గోపాలకృష్ణ పాల్గొన్నారు.

# సంక్షేమ సారథి వై.ఎస్‌జగన్

## - వైఎస్సార్సీ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమం
## - పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** రాష్ట్రప్రజలకు సంక్షేమ ప్రభుత్వం అందివ్వాలని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్నారని, ఆ దిశగా అడుగులు వేస్తున్నారని రాష్ట్రపురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. గురువారం య ర్రగొండపాలెం మండంలోని గురిజేపల్లెగ్రామంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సురేష్‌కు గ్రామంలో ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి బోరును ఆయన ప్రారంభించారు.


కరపత్రాలు అందజేస్తున్న మంత్రి సురేష్

కార్యక్రమానికి ముందుగా దివంగతనేత వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాలలువేసి ఘనంగా నివాళ్లు లర్పించారు. సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రతిగడపకు వెళ్ళి 4సంవత్సరాలుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి వ్యక్తిగతంగా తమ కుటుంబానికి చేకూరిన లబ్దిగురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తుండంతో టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, ఆయన తనయుడు లోకేష్‌లతో పాటు జనసేనాని అని చెప్పుకుంటున్న బాబు దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్ రాష్ట్రంపై పడ్డారని జగనన్నపై అనవసరపు ఆరోపణలు చేసుకుంటూ తిరుగుతున్నారని, వీరికి తోడుగా కొన్ని పత్రికలు, మీడియా ప్రభుత్వంపై అబద్దపు రాతలు వ్రాసుకుంటూ ప్రచారం చేస్తున్నాయని ఆయన అన్నారు. రాష్ట్రం కొత్తగా ఏర్పడిన తరుణంలో 2014లో వచ్చిన ఎన్నికల్లో ఎన్నో వాగ్దానాలు చేసి ప్రజలను నమ్మించారని, అధికారంలోకి వచ్చిన తరువాత తెలుగుదేశం పార్టి నాయకులు తాము చేసిన వాగ్దానాలను విస్మరించి రాష్ట్రాన్ని దోచుకున్నారని ఆయన విమర్శించారు. అందుకే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టిని భారీమెజార్టీతో గెలిపించారన్నారు. రాష్ట్రంలో సుదూర పాదయాత్ర చేసిన జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన వాగ్దానాలు అయన అధికారంలోకి వచ్చిన 6నెలల్లోనే 90శాతం అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో యంపిపి దొంత కిరణ్‌గౌడ్, జడ్పిటీసీ చేదూరి విజయభాస్కర్,వ ర్కెట్‌యార్డ్ మాజి చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, సయ్యద్ సాబిర్‌బాష, వైకాపా నాయకులు రామిరెడ్డి, భవనం వెంకటరెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట మెడికల్ దుకాణాల్లో డ్రగ్ విజిలెన్స్ మెరుపుదాడులు



**జగ్గయ్యపేట, జూన్ 22, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో మెడికల్ దుకాణాలపై డ్రగ్ విజిలెన్స్ అధికారులు మెరుపుదాడులు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ దుకాణాల్లో ఔషధాల అమ్మకాలు జరుగుతున్నాయని ప్రభాకర్ అనే వ్యక్తి జిల్లా కలెక్టరకు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాలతో జగ్గయ్యపేట, విజయవాడ, గుడివాడ నుండి డ్రగ్ విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్లు సాంబశివరావు, బాలు, సురేష్‌కుమార్ మూడు బృందాలుగా గురువారం తనిఖీలు నిర్వహించారు. మొత్తం ఎనిమిది దుకాణాల్లో అమ్మకాలు, ఔషధాలు పరిశీలించారు. ఫార్మసిస్ట్ లేకుండా మందుల అమ్మకాలు, సేల్ బిల్స్ పాటించకుండటం తదితర లోపాలను గుర్తించామని, ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు తమ తనిఖీలో నమోదు చేసిన అంశాలపై ఒక నివేదిక రూపొందించి జిల్లా కలెక్టరకు అందజేయనున్నట్లు తెలిపారు.

# ధర్మరాజుల స్వామి తిరునాళ్ల ఏర్పాట్లు పరిశీలించిన ఆర్‌డిఓ - నేటి నుంచి ప్రధాన ఉత్సవాలు

**శ్రీకాళహస్తి,జూన్ 22 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఉత్సవాలు శుక్రవారం అంకురార్పణ,ధ్వజారోహణంతో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం శ్రీకాళహస్తి ఆర్‌డిఓ రామారావు ఏర్పాట్లను పరిశీలించారు. ఇక్కడి ఉత్సవాలు పూర్తిగా బయటి భక్తులతో ముడిపడి ఉంది. చివరి నాలుగు రోజులు ఉత్సవాలకు వేలాది మంది చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలి వస్తారు. ఈ ఉత్సవాలను ఇక్కడ ధర్మరాజుల స్వామి తిరునాళ్ళుగా అభివర్ణిస్తారు. ఇక్కడి ఏర్పాట్లను ఆర్‌డిఓ స్వయంగా పరిశీలించారు. ధర్మరాజుల స్వామి ఆలయం వద్ద శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న ఉత్సవాలకు సంబంధించి చైర్మెన్ అంజూరు తారక శ్రీని వాసులు ఆర్‌డిఓకు వివ రించారు.


ధర్మరాజుల స్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లును పరిశీలిస్తున్న ఆర్‌డిఓ కెయస్‌రామారావు, వివరిస్తున్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు

అనాది కాలం నుంచి ఇక్కడ నెల రోజుల పాటు భారత పఠనం నిర్వహించి చివరి 12రోజులు బ్రహ్మోత్సవాలుగా నిర్వహిం చటం ఆనవాయితిగా వస్తుం దన్నారు. శ్రీకాళహస్తీశ్వ రాలయానికి అను బంధంగా ఉన్న ఈ ఆలయంలో శుక్రవారం ధ్వజారోహణంతో బ్రహ్మోత్స వాలకు శ్రీకారం చుడతారన్నారు. ప్రతి రోజూ ఉదయం,సాయంత్రం సుమారు 5కిలో మీటర్లు గ్రామోత్సవం నిర్వహించటం ఆనవాయితి అని వివరించారు. ఈ సందర్భంగా ప్రతి ఏడాది వేలాది మంది అగ్నిగుండ ప్రవేశం చేస్తారని వారికి గతంలో దేవస్థానం ప్రవేశ రుసుము రూ.25 టిక్కెట్లు ఖరారు చేసి కంకణ ధారణ గావించే వారని అయితే ఈ సారి తమ పాలకమండలి ఈ సంప్రదాయానికి స్వస్తి చెప్పి రుసుం రద్దు చేసినట్లు వివ రించారు.గ్రామోత్సవంలో సమయ పాలనతో భక్తులు తిలకించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చైర్మెన్ శ్రీనివాసులు ఆర్‌డిఓ రామారావుకు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అను బంధంగా నిర్వహిస్తున్న ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జరిగే ఉత్సవాలు వాటి ప్రాధాన్యతను, నిర్వహించే ప్రదేశాలను ఆర్‌డిఓ రామారావు పరిశీలించారు. ఇక్కడ నిర్వహిస్తున్న ఏర్పాట్లును చైర్మెన్ వివరించారు. ఆలయం గర్భాలయం ఎదురుగా ధ్వజస్థంభం అక్కడ ధ్వజారోహణం తరువాత పాండవుల దర్శనం, ఆలయం ఈశాన్యమూల హోమగుండం, తరువాత అగ్నిగుండ వేదిక, పక్కనే పొంగళ్ళు నిర్వహించుకొనుటకు ఏర్పాట్లు, అలాగే దుర్యోధన దుశ్శాసన వధ, అగ్నిగుండ ప్రవేశం జరిపే ప్రదేశం క్యూలైన్లు, అర్జున తపస్సు మైదానం అక్కడ ఏర్పాట్లు ప్రణాళికలను ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆర్‌డిఓకు వివరించారు. వేలాది మంది హాజరయ్యే సమయంలో భక్తుల భద్రత గురించి ఆర్‌డిఓ వాకబు చేసారు.

# స్వర్ణ చరిత్ర లిఖిస్తున్న లలితా జ్యూయెలరి

## - నెల్లూరులో 50వ షోరూం మైలురాయిని తాకుతున్న కిరణ్ సామ్రాజ్యం
## - ఒకేరోజు నెల్లూరు, సూళ్లూరుపేట, గూడూరులో మూడు షోరూంలు ప్రారంభం



**విశాఖపట్నం, జూన్ 22, ప్రభాతవార్త** ఈ ప్రయాణం ఎంతో మహత్తరమైనది. 15 ఏళ్ళలో పట్టుదలతో మొదలైన నా బంగారుబాట...ఎన్నెన్నో అనుభవాలను, పాఠాలను నేర్పుతూ ఈరోజు 50వ షో రూం అనే గొప్ప మైలురాయికి చేర్చింది. ఈ ప్రయాణంలో అడుగడుగునా నన్ను ప్రోత్సహిస్తూ ఈ స్థాయికి చేర్చిన నా విలువైన కస్టమర్లకు మనసారా కృతజ్ఞతలు తెలియ చేసుకుంటున్నానని డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్ పేర్కొన్నారు. 39 సంవత్సరాలకు పైగా సేవలందిస్తూ దక్షిణ భారత దేశంలో అగ్రగామిగా గుర్తింపు తెచ్చుకున్న లలితా జ్యువెల్లరి ఇప్పుడు ఎంతో ప్రతిష్టాత్మకమైన 50వ షోరూంను నెల్లూరులో ప్రారంభిస్తుంది. ఒకేరోజు నెల్లూరు, సూళ్ళురుపేట, గూడూరులో ఒకేసారి మూడు షోరూంలను ఈనెల 24న ప్రారంభిస్తుండడం విశేషం.ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో విశేష ఆదరణను పొందింది. అలాగే ఒకనెల ఇన్‌స్టాల్‌మెంట్‌లో 50 శాతం బోనస్ కలదు. లలితా జ్యువెల్లరి .అని న్ని ప్రాంతాల వారికి తక్కువ తరుగు, తక్కువ ధరలో నగలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో, విని యోగదారుల ఆశీస్సులతో ముందుకెళ్తోంది. వైజాగ్, విజయవాడ, తిరుపతి రాజమహేంద్రవరం భీమవరం, కాకినాడ, చిత్తూరు గుంటూరు, శ్రీకాకుళం, గోపాలపట్నం, గాజువాక, విజయనగరం, అనకాపల్లి, అనంతపురం, ఒంగోలు, నరసారావుపేట, నిజామాబద్, హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి, సోమాజిగూడ, దిల్‌షుఖ్‌నగర్ చందానగర్ షోరూంలకు ప్రజల నుంచి దక్కిన విశేష ఆదరణ మోఘమైనది. అందువల్లే ఇప్పుడు గూడురు, సూళ్ళురుపేటతోపాటు నేను పెరిగిన నెల్లూరులో 50వ షోరూంను ప్రారంభిస్తుండడం ఎంతో ఆనందంగా ఉంది. నెల్లూరుషోరూంన నా కుమార్తెలు భక్తికిరన్, భవ్యకిరణ్‌లచే ప్రారంభించుకుంటున్నాను. మీ ఆశీస్సులు ఎప్పటికీ నాపై ఇలాగే ఉండాలని కోరుకుంటూ ఆహ్వానం పలుకుతున్నా అని చెబుతున్నారు చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.కిరణ్‌కుమార్. లలితా జ్యువెల్లరి అందిస్తోంది సరికొత్త..ధన వందనం' వినియోగదారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, వారు కష్టపడి సంపాదించిన డబ్బు మరింత ఆదా అవ్వాలనే ఉద్దేశ్యంతో ఈ సరికొత్త నగల కొనుగోలు పథకాన్ని ప్రారంభించాం. ఇందులో విశేషం ఏంటంటే మీరు నెలనెలా కట్టే బంగారంను ఆదా చేసుకోవచ్చు. డబ్బును ఆదా చేసుకోవచ్చు. కస్టమర్లు వెయ్యి నుంచి వివిధ వాయిదాలలో ఈ పథకంలో చేరి లబ్దిపొందవచ్చు. అద్భుతమైన అవకాశంలలితా జ్యువెల్లరి కొత్తషోరూంలలో మార్కెట్‌కంటే తక్కువ తరుగులో బంగారు నగలను అందచేస్తాం. ఇలాంటి అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని డబ్బును ఆదా చేయాలని కోరుతున్నాం. కస్టమర్ల కోసం...న్యాయమైన విక్రయాలు, విస్తృతమైన నగల కలెక్షన్లతోపాటు కస్టమర్లకు అవగాహన కల్పించి వారిలో సాధికారతను నింపాలని భావిస్తున్నామ. నాకు షో బిజినెస్‌పై ఆసక్తిలేదు...కాని కొనుగోలుదారులతో నేరుగా కనెక్ట్ అవ్వాలని అనుకుంటున్నా. అందుకే నా ప్రకటనలన్నీ కస్టమర్లకు మరింత అవగాహన కల్పించే విధంగానే ఉంటుంది. సాధారణంగా నగల విక్రయరంగంలో పారదర్శకత,ఫెయిర్‌నెస్ ఉండదు. కానీ వాటిని మార్చాలని భావి స్తున్నా అని చెబు తున్నారు చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.కిరణ్‌కుమార్. చైర్మన్ మార్గ నిర్దేశంతో నేను పేద కుటుంబంలో జన్మించా.. సాధారణ వ్యక్తికి సరైన ధరలో నగలు కొనడమనేది ఓ పెద్ద ఛాలెంజ్. నగల రంగంలో ఉచితాలు, బహుమతులు, డిస్కౌంట్లు పేరుతో కస్టమర్లను కన్‌ఫ్యూజ్ చేస్తుంటారు. ప్రజలు కష్టపడి సంపాదించిన డబ్బు విలువ నాకు బాగా తెలుసు. అందుకే కస్టమర్లకు నేను అవగాహన కల్పిస్తుంటాను. ఇన్ని చాలెంజ్‌లు ఎదుర్కొని వచ్చిన నేను పెరిగిన నెల్లూరులో 50వ షోరూం ప్రారంభిస్తుండడం చెప్పలేనంత ఆనందంగా ఉంది.


గూడూరు


నెల్లూరు


సూళ్లూరుపేట

# ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణకు మాతృ వియోగం



**జగ్గయ్యపేట, జూన్ 22, ప్రభాతవార్త :** డాక్టర్ అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత, ప్రముఖ తాత్వికులు, ఉభయ తెలుగు రాష్ట్రాల్లో అసంఖ్యాక ఆధ్యాత్మికవాదులకు సుపరిచితులు గెంటేల వెంకటరమణ మాతృమూర్తి స్వరాజ్యలక్ష్మ్మ (85) కన్నుమూశారు (శివైక్యం చెందారు). ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని బలుసుపాడు గ్రామంలో వెంకటరమణ స్వగృహంలో ఆమె కేవలం రెండు నిముషాల్లోనే అనాయాస మరణం పొందారు. స్వాత ంత్రోద్యమ కాలంలో బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా భరతజాతి దాశ్య విముక్తికోసం పోరాడుతున్న నేపథ్యంలో 1938లో స్వరాజ్యలక్ష్మ్మ జన్మించారు. తలిదండ్రులు స్వాతంత్రోద్యమ పోరాటానికి ఊపిరులూదుతున్న సమయంలో జన్మించినందుకు ఉద్యమ గుర్తుగా స్వరాజ్యలక్ష్మ్మ అని నామకరణ చేశారు. ప్రతి ఒక్కరికి సాయపడటం, ఎంత మంది ఏ వేళలో ఇంటికి వచ్చినా ఏమాత్రం విసుగు, విరామం లేకుండా వారి క్షుద్బాధను తీర్చుతూ అన్నపూర్ణ మాతగా ప్రజల నీరాజనాలను ఆమె అందుకున్నారు. టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, శ్రీరాం సోదరులు సాయిప్రసాదు, ధనుంజయ, మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, వైఎస్‌ఆర్‌సిపి యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ స్వరాజ్యలక్ష్మ్మ అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, మాజీ మంత్రి-విజయవాడ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురామ్ స్థానికంగా లేకపోవటంతో వారు ఫోన్‌లో స్వరాజ్యలక్ష్మ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం-సానుభూతి తెలిపారు.

## బూత్ కమిటీలను బలోపేతం చేయడానికి బిజెపి విస్తృత స్థాయిలో కమిటీలు ఏర్పాటు: కేంద్రమంత్రి చౌహాన్

**పత్తికొండ,జూన్ 22,ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా బూత్ కమిటీలను బలోపేతం చేయ దానికి బిజెపి పార్టీ విస్తృత స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తుందని బిజెపి కేంద్రమంతి చౌహాన్ జి అన్నారు. గురువారం పట్టణంలోని స్థానిక సాయిబాబా దేవాలయం నందు బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి చౌహాన్ జి హాజరై బూత్ లెవెల్ కమిటీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సానుభూతి పరులు, పార్టీ అభిమానులు, కార్యకర్తలు,ప్రతి హిందూ మతంకు సంబంధించిన వర్గాలందరు కలిసి పార్టీని బలోపేతం చేసేందుకు నరేంద్ర మోడీ నాయకత్వం బల పరి చేందుకు ఈ కమిటీలను నిర్ణయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జాతీయ నాయకుడు డాక్టర్ పార్థ సారథి, జిల్లా అధ్యక్షుల రామస్వామిలు పాల్గొన్నారు.

# బాహ్యసౌందర్యానికి ఇచ్చిన ప్రాముఖ్యత అంతః కరణములకు ఇవ్వడం లేదు

## - వేదవిశ్వవిద్యాలయం సదస్సులో ఆచార్య రాణిసదాశివమూర్తి

**తిరుమల,జూన్ 22ప్రభాతవార్తప్రతినిధి:** మానవులు బాహ్యసౌందర్యానికి ఇచ్చిన ప్రాముఖ్యత అంత:కరణములకు ఇవ్వడంలేదని, మనస్సు,వాక్కు ,కాయములనేవి త్రికరణములని ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణీసదాశివమూర్తి తెలిపారు. త్రికరణాలను శాంతంగా ఉంచడం ద్వారా మనిషి ప్రశాంతమైన, ఆరోగ్య కరమైన జీవితాన్ని పొందు తాడని అన్నారు. మనస్సు కోసం యోగ విద్యను, ఆరోగ్యం కోసం ఆయుర్వేద విద్యను వాక్కుకొరకు వ్యాకరణ విద్యను చెప్పారన్నారు. ఆయుర్వేద విజ్ఞానమే మానవుని ఆరోగ్యానికి సోపానం అని పలువురు వక్తలు పేర్కొన్నారు.



గురువారం తిరుపతిలోని ఎస్వీవేదవిశ్వవిద్యాలయంలో నెలరోజులపాటు ఆయుర్వేదంలో చెప్పిన "స్వస్థ వృత్తము"అంశంపై ఆరోగ్యసదస్సు జరిగింది. ఈ సదస్సులో తొలిరోజు ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణీసదాశివమూర్తి ,ఎస్వీఆయుర్వేద వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ, రిజిస్ట్రార్ డాక్టర్ ఏవి రాధేశ్యామ్, కోఆర్డినేటర్ డాక్టర్ చిరంజీవి, వేదవిభాగ డీన్ డాక్టర్ ఫణియాజులు, పిఆర్వ డాక్టర్ టి.బ్రహ్మాచార్యులు పాల్గొన్నారు. మానవుని శరీరంలోని ప్రతి అవయవము చాలా విలువైనదని, వాటిని కాపాడుకోవడానికి మానవుడి కర్తవ్యం ,ధర్మసాధనకు శరీరమే మొదటిసాధన,ఆయుర్వేదంలో ఏడురకాల శరీరముల స్థితి గురించి చెప్పారన్నారు. శాస్త్రబద్ధమైన జీవనవిధానాన్ని ఆచరించే వారు ఎటువంటిరుగ్మతలు ఉండదన్నారు.

# సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాకు ఘన సత్కారం

## - పాల్గొన్న గవర్నర్ సయ్యద్ అబ్దుల్ నజీర్,సీఎం జగన్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శేషసాయి


జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌ను సత్కరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ.జూన్22, ప్రభాతవార్తప్రతినిధి:** భారత అత్యున్నత స్థాయి న్యాయస్థానం( సుప్రీం కోర్టు) న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాను ఏపీ ప్రభుత్వం ఘనంగా సత్కరించింది.ఇటీవలి వరకు ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన ప్రశాంత్‌కుమార్ పదోన్నతిపై సుప్రీం కోర్టుకు న్యాయమూర్తిగా వెళ్ళారు.ఇప్పటికే సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు.ఆయనను ఇటీవల ఢిల్లీ వెళ్ళిన సందర్భంలో ఏపీ ప్రభుత్వం తరపున ఘనంగా సత్కరించేందుకు సీఎం జగన్ ఆహ్వానించారు.ఈ క్రమంలో ప్రభుత్వం ఆయన స్థానికగా ఒక సమావేశ ప్రాంగణంలో ఘన సత్కారం,విందు ఏర్పాటు చేసింది.ఈ కార్యక్రమానికి సతీసమేతంగా హాజరైన జస్టిస్ ప్రశాంత్‌కుమార్‌కు సీఎం జగన్ ఘనం స్వాగతం పలికారు.అంతకు ముందు హైకోర్టు తాత్కలిక ప్రధాన న్యాయమూర్తి ఆకుల వెంకట శేషసాయిని ముఖ్యమంత్రి జగన్ సాదారంగా ఆహ్వానించారు.ఆ వెనువెంటనే వచ్చిన గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నశీర్‌ను సీఎం జగన్ సా ్వగతం పలికారు.తదుపరి గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నశీర్,సీఎం జగన్ జస్టిస్ ప్రశాంత కుమార్ సమావేశ ప్రాంగణంలోని వేదికపై తీసుకుని వచ్చారు.హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న ఆకుల వెంకటశేషసాయిలు జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాను సన్మానించారు.సీఎం జగన్ జస్టిస్ ప్రశాంత కుమార్‌ను దుశ్శాలువాతో,పుష్పగుచ్ఛంతో సత్కరించారు.ఆయన ఏపీ ప్రభుత్వం తరపున భారీ శ్రీవెంకటేశ్వరుని ప్రతిమను అందజేసారు.అనుసరణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి,మంత్రులు ధర్మాన ప్రసాదరావు,తానేటి వనిత,ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి,ఎంఎల్‌ఎలు మల్లాది విష్ణు,వెల్లంపల్లి శ్రీనివాసరావు,విజయవాడ నగర మేయర్ రాయన భాగలక్ష్మిలతో పాటు వరుసగా హైకోర్టు న్యాయమూర్తులు,ఉన్నతాధికారులు ఇతర ప్రముఖులు జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రాను సత్కరించారు.

# 2024 ఎన్నికల్లో టిడిపిదే అధికారం: నారా లోకేష్

**వెంకటగిరి, జూన్ 22, ప్రభాతవార్త:** 2024 సంవత్సరంలో జరగబోవు ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తెలిపారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర గురువారం వెంకటగిరి పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తమ వంతు గుణపాఠం చెబుతారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని సంస్థలను వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం అవినీతి తప్ప అభివృద్ధి లేదన్నారు. చేనేత పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకువస్తానని తెలిపారు. బాబాయ్ హత్య కేసులో నిందితులను కాపాడేందుకు కేంద్రం చెప్పిన విధంగా సీఎం వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. కేంద్రం చేనేతపై జీఎస్టీ విధించడం దారుణమన్నారు. రాష్ట్రంలో రాజధాని లేకుండా చేశారని తెలిపారు. ప్రజలందరూ వైసీపీకి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. యువగళం పాదయాత్ర ప్రజా శ్రేయస్సు కోసమేనన్నారు. అడుగడుగునా పట్టణం, గ్రామాల్లో ఆయనకు హారతులు పట్టి పూలమాలలు వేసి స్వాగతం పలికారు.

# సిఎం జగన్‌కు ఓటమి భయం పట్టుకుంది

## టిడిపి మాజీమంత్రి పొలిట్‌బ్యూరో సభ్యుడు కళా వెంకట్రావు

**అయ్యన్నపాత్రుడు పాయకరావుపేట, జూన్ 22 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి టిడిపి చేతిలో గ్యారెంటీగా ఓడిపోతామన్న భయంపట్టుకుందని రాష్ట్రపొలిట్ బ్యూరోసభ్యులు కళావెంకట్రావు ఆరోపించారు. భవిష్యత్‌కి గ్యారెంటీ బస్సు యాత్రను పాయకరావుపేట నుంచి ప్రారంభించేందుకు వచ్చిన ఆయన టిడిపి ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల చంద్రబాబునాయుడుకు యువనాయకుడు లోకేష్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి జగన్ గుండెల్లో దడపట్టుకుందని అన్నారు. పాయకరావుపేటలో వచ్చిన జనాన్ని చూసి తాడేపల్లిలో జగన్ గుండెకొట్టుకుంటుందని అన్నారు. యువనాయకుడు లోకేష్ పాదయాత్రలో ఎమ్మెల్యేలు చేస్తున్న తప్పులు ఒక్కొక్కటిగా చెప్పి వైసిపి ఎమ్మెల్యేలను ఉతికిపారేస్తున్నారని విమర్శించారు. టిడిపి బస్సుయాత్రతో వైసిపి బంగాళాఖాతంలో కలిసిపోవడం ఖాయం అన్నారు. ఎన్నికల్లో సన్నబియ్యం ఇస్తానని చెప్పి ముసలివాళ్ళని మోసం చేసి ఓట్లు వేసుకున్న జగన్మోహన్‌రెడ్డికి ఈసారి అవ్వలు జగన్ చేసిన మోసాన్ని గుర్తించి తిట్టుకుంటున్నారన్నారు.న్ని జగన్ జలగలాపట్టి పీడిస్తున్నాడని ఆజలగను విడిపించుకోవడం కాస్త కష్టమే అయినా ప్రజలు ఆజలగని విడిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఖాకీటోపీల్లో మార్పు వచ్చిందని గతనాలుగేళ్ళు తమ ఇష్టం వచ్చినట్లు వ్యవహరించిన ఖాకీలు ఈరోజు న్యాయం, అన్యాయాలు గుర్తించి కాస్తనిదానంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత కొత్తపరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు ఊడిపోయాయని యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా పోయాయని విమర్శించారు. చంద్రబాబునాయుడు గౌరవంగా అసెంబ్లీకి పంపించేదిశగా తెలుగుదేశం పార్టీ అడుగులు వేయాలని పిలుపుఇచ్చారు. మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ పోలీసులకు చెందాల్సిన డబ్బుకూడా కొట్టేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అంటూ విమర్శించారు.

# రూ 925 కోట్లతో పరిశ్రమలకు శుంకుస్థాపన


## ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి

**వెంకటాచలం(నెల్లూరు) జూన్ 22 ప్రభాతవార్త:** రాష్ట్ర పారిశ్రామిక అబివృద్ధిగా శరవేగంగా అభివృద్ధి చెందుతుందని స్థానిక యువతకు 75 శాతం ఉద్యోగాలు కచ్చితంగా ఇవ్వాలని చట్టం ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలంలోని సర్వేపల్లి గ్రామంలో రూ 925 కోట్లతో నిర్మిస్తున్న రెండు పరిశ్రమలు క్రిబ్కో బయో ఇథనాల్ ప్లాంట్, 610 కోట్లతో విశ్వ సముద్రబయో ఇథనాల్ ప్లాంటకు రూ 315 కోట్లుతో తాడేపల్లి తన క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్‌గా సిఎం శుంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ హరినారాయణన్, ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణ చక్రవర్తి, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లడుతూ ఈ రెండు ప్లాంట్లు నిర్మాణాలు వలన స్దానిక యువతకు 1050 మందికి ఉపాధి అవకాశాలు కల్గుతాయన్నారు. ఈ ప్రాంతం మరింతగా అభివృద్ది చెందేందుకు వీలుకలుగుతుందని తెలిపారు.ఈ ప్లాంటు నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ద తీసుకోవడం జరిగిందన్నారు.భూములు ఇచ్చిన రైతాంగానికి న్యాయం జరిగేలా నష్ట పరిహారం అందజేయటం జరిగిందన్నారు.జెన్ కో యానిట్ నిర్మాణాలకు భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు ఉద్యోగాలు కల్పిండం జరిగిందన్నారు.3వ యానిట్ సంబదించిన భూములు ఇచ్చిన 200 యువత ఉద్యోగాలు కల్పించామన్నారు.ఈప్రాంతములో పరిశ్రమలు మనది అనే భావనతో ప్రతి ఒక్కరు సమన్వయంతో పని చేసి కంపెనీ అభివృద్దికి సహకరించాలని కోరారు.

# వాణిజ్యం

## అర్బన్ ఎన్విరో లిస్టింగ్ అదుర్స్

**ముంబై, జూన్ 22:** స్టాక్ ఎక్చేంజీల్లో లిస్ట్ అయిన అర్బన్ ఎన్విరో వేస్ట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ స్టాక్ షేర్లు పొందిన ఇన్వెస్టర్లకు తొలి రోజే మంచి రాబడులను అందించింది. ఎన్‌ఎస్ఇ ఎమర్జ్‌లో కంపెనీ షేర్లు లిస్టయ్యాయి. కంపెనీ షేర్లు 41శాతం ప్రీమియం ధరకు జరిగాయి. కంపెనీ ఒక్కో షేరును రూ.100కు ఇష్యూ చేయగా, స్టాక్ రూ.141 ధరకు మార్కెట్లోకి అడుగుపెట్టింది. దీంతో ఇన్వెస్టర్లకు తొలిరోజే భారీ లాభాలు వచ్చాయి. అర్బన్ ఎన్విరో ఐపిఒకు ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన వచ్చింది. ఐపిఒకు 255.49 రెట్లు అద్భుతమైన స్పందనతో ఓవర్ సబ్‌స్క్రైబ్ అయ్యింది. కంపెనీ 11.42 లక్షల షేర్లను ఐపిఒ ద్వారా ఆఫర్ చేయగా, ఇన్వెస్టర్ల నుంచి మొత్తం 27.72 కోట్ల షేర్ల షేర్ల కోసం బిడ్లు వచ్చాయి. జూన్ 12 నుంచి 14 వరకు ఇన్వెస్టర్ల కోసం ఈ ఐపిఒ తెరవబడింది. ఐపిఒలో వాటాదారు వికాస్ శర్మ 2.22 లక్షల ఈక్విటీ షేర్ల ఆఫర్ ఫర్ సేల్ రూపంలో విక్రయించగా, మిలిగిన 9.2 లక్షల ఈక్విటీ షేర్లు తాజాగా జారీ కింద మార్కెట్లోకి విడుదల చేయబడ్డాయి. ఈ కంపెనీ వ్యర్థ్యాల సేకరణ, రవాణా, సెగ్రిగేషన్ అండ్ డిస్పోజ్ వంటి సేవలతో సహా దేశ వ్యాప్తంగా వ్యర్త పదార్థాల నిర్వహణ పరిష్కారాలను, మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సువలను అందిస్తోంది.




## 'టెకేడ్'గా మార్చడమే భారత్ లక్ష్యం: మోడీ

**వాషింగ్టన్, జూన్ 22:** ఈ దశాబ్దాన్ని టెక్ దశాబ్దంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఈ క్రమంలో యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం కోసం చేపడుతున్న చర్యలను వివరించారు. మూడు రోజుల పర్యటన నిమిత్తం అగ్రరాజ్యానికి వెళ్లిన మోడీ న్యూయార్క్ నుంచి వాషింగ్టన్ చేరుకున్నారు. ఆ దేశ ప్రథమ పౌరురాలు జిల్ బైడెన్‌తో కలిసి అలెగ్జాండ్రియాలోని 'నేషనల్ సైన్స్ ఫౌండేషన్'



ను సందర్శించి ప్రసంగించారు. యువ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం కోసం 'స్టార్టప్ ఇండియా మిషన్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మోడీ తెలిపారు. తద్వారా ఈ దశబ్దాన్ని 'టెక్ డికేడ్'-టెకేడ్'గా మారుస్తామని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో భారత్-అమెరికా మధ్య సహకారం కొనసాగాల్సిన అవసరం ఉందన్నారు. ఓ వైపు అమెరికాలో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు, అత్యాధునిక సాంకేతికతలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. మరోవైపు భారత్‌లో నైపుణ్యాలు కలిగిన యువజనాభా ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో అమెరికా-భారత్ భాగస్వామ్యం సుస్థిర, సమ్మిళిత ప్రపంచవృద్ధికి దోహదం చేస్తుందని తాను విశ్వసిస్తున్నట్లు వివరించారు. భారత్-అమెరికా మధ్య టీచర్స్ ఎక్చేంజ్ ప్రోగ్రాం ప్రారంభంపై సంకేతాలిచ్చారు. వివిధ అంశాలపై హ్యాకథాన్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్కిల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా దాదాపు ఐదు కోట్ల మందికి కృత్రిమ మేధ, బ్లాక్‌చైన్, డ్రోన్ వంటి అత్యాధునిక సాంకేతికతల్లో శిక్షణనిచ్చినట్లు మోడీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్ బైడెన్ మాట్లాడుతూ, మోడీ రాకతో ప్రపంచంలోనే అత్యంత పురాతనమైన, అతిపెద్ద ప్రజాస్వామ్యాలు ఒక చోటకు చేరాయని అన్నారు. ఇరుదేశాల మధ్య సంబంధాలు కేవలం ప్రభుత్వాల స్థాయికి మాత్రమే పరిమితం కాలేదన్నారు.

## భారత్ వృద్ధి రేటు పెంపు

**న్యూఢిల్లీ, జూన్ 22:** ప్రసిద్ధ రేటింగ్ సంస్థ ఫిచ్ భారత్ ఆర్థిక వృద్ధి అంచనాల్లో మార్పులు చేసింది. గతంలో వెల్లడించిన అంచనాల కంటే ఈ ఆర్థిక సంవత్సరం వృద్ధి అధికంగా ఉంటుందని పేర్కొంది. ఫిచ్ రేటింగ్స్ 2023-24 ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారత్ ఆర్థిక వృద్ధి అంచనాను గతంలో అంచనా వేసిన 6 శాతం నుంచి 6,3శాతానికి పెంచింది. ఇది ప్రాథమికంగా మొదటి త్రైమాసికంలో బలమైన అవుట్‌టర్న్, సమీప కాల మొమెంటం కారణంగా ఉందని తెలిపింది. మూలధన వ్యయాన్ని పెంచడం, కమోడిటీ ధరలు మితంగా పెరగడం, పటిష్టమైన




క్రెడిట్ వృద్ధి పెట్టుబడులను మద్దతునిస్తుందని అంచనా వేస్తున్నట్లు ఫిచ్ పేర్కొంది. గ్లోబల్ ట్రేడ్ మందగించడం వల్ల భారత్ కొంతమేకు ప్రభావితమవుతుందని ఫిచ్ వెల్లడించింది. ఇదే క్రమంలో రిజర్వ్ బ్యాంకుల గత యేడాది నుంచి వడ్డీ రేట్లను దాదాపు 250 బేసిస్ పాయింట్ల మేర పెంచిన వేళ దాని పూర్తి ప్రభావం ఇంకా కనిపించాల్సి ఉందని రేటింగ్ ఏజెన్సీ అభిప్రాయపడింది. ఇది పరోక్షంగా ఆర్థిక వ్యవస్థ వృద్ధిని తగ్గించే ప్రమాదం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం ఇండియాలో క్రమంగా తగ్గుతున్న ద్రవ్యోల్బణం వినియోగదారులకు కాలక్రమేణా ఉపశమనం అందించాలని తెలిపింది. ప్రజలు ప్రస్తుతం భవిష్యత్తు ఆదాయాల పెరుగుదల, ఉద్యోగ అవకాశాలపై ఆశాజనకంగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే మరోపక్క రుతుపవనాల అంచనా, ఎల్‌నినో యొక్క సంభావ్య ప్రభావం యేడాది రెండవ అర్థభాగంలో ప్రమాదాన్ని కలిగిస్తుందని ఫిచ్ తెలిపింది. ప్రపంచ వాణిజ్య మందగమనం, ద్రవ్యోల్బణం వంటి సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి, నష్టాలను తగ్గించుకోవడానికి ప్రభుత్వ విధానాలు సహాయపడుతున్నాయని ఫిచ్ రేటింగ్స్ వెల్లడించింది. రాబోయే నెలల్లో వృద్ధి వేగాన్ని కొనసాగించేందుకు భారత్ మంచి స్థానంలో ఉందని పేర్కొంది.

## కియా కార్నివాల్ విక్రయాలు ఇక లేనట్లే!

**న్యూఢిల్లీ, జూన్ 22:** కియా ఇండియా తమ ప్రధాన ఎంపివి కార్నివాల్‌ను వెబ్‌సైట్ నుంచి తొలగించింది. దీంతో కియా కార్నివాల్ విక్రయాలు భారత్‌లో ఇక నిలిచిపోయినట్లే. కంపెనీ మాత్రం దీనిపై ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.



అయితే ఇప్పటికే డీలర్లు వీటి బుకింగ్‌లు తీసుకోవడం ఆపేశారు. 2020లో కియా కార్నివాల్ భారత్‌లో విడుదలైంది. అప్పటి నుంచి దీంట్లో కంపెనీ ఎలాంటి అప్‌గ్రేడ్లను తీసుకురాలేదు. ఇటీవల అమల్లోకి వచ్చిన బిఎస్6 రెండో దశ ఉద్గార ప్రమాణాలకు అనుగుణంగా లేకపోవడమే కార్నివాల్ ఉపసంహారరణకు కారణమని తెలుస్తోంది. మరోవైపు కియా ఇప్పటికే గ్లోబల్ మార్కెట్లో ఎంపివి సెగ్మెంట్‌లో కొత్తతరం కెఎ4ను విక్రయిస్తోంది. కార్నివాల్‌ను అప్‌గ్రేడ్ చేయడానికి బదులు కెఎ4ను భారత్‌కు తీసుకురానున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో త్వరలో కియా భారత్‌లో నాలుగో తరం ఫేస్‌లిఫ్ట్ వెర్షన్‌ఎంపివిని విడుదల చేయనుందని వాహన పరిశ్రమవర్గాలు అంచనా వేస్తున్నాయి.


## వేదాంత భారీ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జూన్ 22:** ప్రైవేట్ రంగ డైవర్సిఫైడ్ దిగ్గజం వేదాంతా లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1.7 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.14 వేల కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది. వివిధ బిజినెస్‌ల సామర్థ్య విస్తరణకు నిధులు వినియోగించనున్నట్లు గతేడాది 2022-23కి విడుదల చేసిన వార్షిక నివేదికలో కంపెనీ చైర్మన్ అనిల్ అగర్వాల్ పేర్కొన్నారు. వృద్ధి లక్ష్యం గా గతేడాది ఆస్తులు, ఉత్పత్తిపై 1.2 బిలియన్ డాలర్ల పెట్టుబడులు వెచ్చిం చినట్లు తెలియచేశారు. ఈ దారిలో ప్రస్తుత యేడాదిలోనూ వృద్ధికి వీలుగా 1.7 బిలియన్ డాలర్లను వినియోగించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికే అల్యూమినియం, జింక్ ఉత్పత్తి సామర్థ్యాల విస్తరణను చేపట్టినట్లు ప్రస్తావించారు. ప్రస్తుతం దేశీయ ఉత్పత్తిలో నాలుగో వంతు ఆక్రమి స్తున్న చమురు, గ్యాస్ కార్యకలాపాల వాటాను 50శాతానికి చేర్చాల ని ప్రణాళికలు వేసినట్లు అనిల్ తెలియచేశారు. ఈ బాటలో నిల్వ లు, వనరుల పోర్ట్‌ఫోలియోను వివిధీకరిస్తున్నట్లు వార్షిక నివేదిక లో పేర్కొన్నారు. గతేడాది క్లిష్టమైన, అనిశ్చిత స్థూల ఆర్థిక వాతావరణంలో కంపెనీ కార్యకలాపాలు కొనసాగినట్లు తెలియ చేశారు. భౌగోళిక, రాజకీయ వివాదాలు, వీటిలో తలెత్తిన ఇంధన సంక్షోభం, కేంద్ర బ్యాంకులు అవలంబించిన కఠిన పరపతి విధానాలు సవాళ్లు విసిరినట్లు వివరించారు. అయినప్పటికీ, కంపెనీ అత్యుత్తమ పనితీరును ప్రదర్శించినట్లు ప్రస్తావించారు. ఆదాయం రూ.1,45,404 కోట్లకు చేరగా, రూ.35,241 కోట్ల నిర్వహణ లాభం ఆర్జించినట్లు పేర్కొన్నారు.



## నేను లేకున్నా జీ, సోనీ విలీనం : గోయెంకా

**బెంగళూరు, జూన్ 22:** జీ ఎంటర్‌టైన్‌మెంట్, సోనీ పిక్చర్స్ నెట్‌వర్క్ ఇండియా విలీన ప్రక్రియ పూర్తవుతుందని జీ సిఇఒ పునీత్ గోయెంకా తెలిపారు. తాను సిఇఒగా ఉన్నా, లేకపోయినా, విలీనం మాత్రం ఆగదని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. జీ, సోనీ ఇండియా విలీనంపై ప్రభావం పడేలా ఉన్న ప్రస్తుత పరిణామాలను నిశితంగా గమనిస్తున్నామని సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్ (ఎస్‌పిఇ) వెల్లడించింది. దీంతో విలీనంపై అనిశ్చితి నెలకొంది. నమోదిత కంపెనీల్లో కీలక పదవులు నిర్వహించకుండా ఎస్సెల్ గ్రూప్ చైర్మన్ సుభాష్ చంద్రా, జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎండీ, సిఇఒ పునీత్ గోయెంకాపై సెబి నిషేధం విధించిన నేపథ్యంలోనే సోనీ స్పందించింది. వీరివురు జీ నిధులను పక్కదారి పట్టించారనే ఆరోపణలు ఉన్నాయి.




ఈ తరుణంలో పునీత్ గోయెంకా తాజా వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. విలీనం తర్వాత ఏర్పడే సంస్థకు గోయెంకానేసిఇఒగా ఉంటారని ఒప్పందంలో పేర్కొన్నారు. తాజాగా గోయెంకా స్పందిస్తూ కొత్త సంస్థకు తాను సిఇఒగా ఉన్నా, లేకున్నా విలీనం మాత్రం ముందుకెళ్తుందని తెలిపారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 22:** అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలతో దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభమైన మార్కెట్లు ఆసాంతం తీవ్ర ఒడుదుడుకుల మధ్య చలించాయి. చివరి గంటన్నరలో అమ్మకాలు జోరందుకోవడంతో పూర్తిగా నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 284.26 పాయింట్లు క్షీణించి 63,238.89 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 85.60 పాయింట్లు క్షీణించి 18,771.25 పాయింట్ల వద్ద నిలిచింది. ఎల్‌అండ్‌టి, టాటాస్టీల్, హెచ్‌డిఎఫ్‌సి, భారతీ ఎయిర్‌టెల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, మహీంద్రా అండ్ మహీంద్రా, టైటాన్, ఐటిసి, ఐసిఐసిఐ బ్యాంకు, టెక్ మహీంద్రా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, ఏసియన్ పెయింట్స్, టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఇన్ఫోసిస్, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. దాదాపు 14




శాతానికి సమానమైన 'సన్సెరా ఇంజినీరింగ్ ఈక్విటీ షేర్లు ఇంట్రాడేలో చేతులు మారాయి. దీంతో కంపెనీ షేరు 3.03 శాతం పెరిగి రూ.867.50 వద్ద నిలిచింది.

## జిమ్ ఆఫ్రోటి10కి సంజయ్‌దత్ టీమ్!



**ముంబయి:** క్రికెట్‌లో ఇపుడు ఫ్రాంచైజీ క్రికెట్ హవా సాగుతోంది. తక్కువ సమయంలోనే భారీ వినోదం అందుతుండటంతో అభిమానులు ఈలీగ్‌లను ఆదరిస్తున్నారు. అందుకు తగ్గట్టుగానే ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాల్లో టి20, టి10, టి20 లీగ్‌లుపుట్టుకొస్తున్నాయి. మరికొన్ని రోజుల్లో జింబాబ్వే కూడా ఓ టి20 లీగ్ నిర్వహణఖు ఏర్పాట్లుచేస్తోంది. జింబాబ్వే క్రికెట్‌బోర్డు జిమ్ ఆఫ్రో టి10అనే పేరుతో ఈ లీగ్‌నిర్వహించనున్నది. జులై 20నుంచి ప్రనారంభం అవుతున్న ఈ టి10 లీగ్ అదేనెల 29న జరిగే ఫైనల్‌మ్యాచ్‌తోముగుస్తుంది. ఈ లీగ్‌లో ఐదు జట్లు హరారే హరికేన్స్, డర్బన్ క్వాలండర్స్, కేప్‌టౌన్ సాంప్ ఆర్మీ, బులవాయో బ్రేవ్స్, జోబర్గ్ లయన్స్‌పోటీపడుతున్నాయి. ఇకపోతే బాలివుడ్ హీరో సంజయ్‌దత్ కొత్త జర్నీ ప్రారంబించాడు. ఈ లీగ్‌లో పాల్గొంటున్న హరారే హరికేన్స్ ఫ్రాంచైజీని సంజయ్‌దత్‌కొనుగోలుచేసాడు. ఏరీస్‌గ్రూప్‌ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ సోహన్‌రాయ్‌తో కలిసి హరారే హరికేన్స్‌ను సొంతంచేసుకున్నాడు. భారత్‌లోక్రికెట్ ఒక మతం లాంటిది. క్రికెట్ ఆడే అతిపెద్ద దేశాల్లో భారత్ ఒకటి. ఆటను ప్రపంచంలోని నపతిమూలకు తీసుకెళ్లడం లక్ష్యంగా భావిస్తున్నట్లు సంజయ్‌దత్ చెప్పాడు. జింబాబ్వేకు కూడా క్రికెట్‌లో గొప్ప చరిత్ర ఉందని, క్రికెట్‌తో అనుబంధం ఏర్పరుచుకుని అభిమానులకు వినోదం అందించడంలో భాగస్వామిని అవుతున్నందుకు సంతోషంగ ఆఉందని, జిఆఫ్రో టి10లో హరారే హరికేన్స్ రాణిస్తుందని ఆశిస్తున్నట్లు దత్ చెప్పాడు.

## సఫ్‌టోర్నీలో పాక్‌పై మ్యాచ్ గెలిచిన భారత్

**బెంగళూరు:** సఫ్ చాంపియన్‌షిప్ 2023లో భాగంగా పాకిస్థాన్‌తో జరిగిన ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ మ్యాచ్‌లో భారత జట్టు 4-0తేడాతో ఘనవిజయం సాధించింది. కెప్టెన్ సునీల్ ఛెత్రీ మూడు గోల్స్‌చేయగా అందులో రెండు పెనాల్టీ స్పాట్‌నుంచి వచ్చినవే కావడం విశేసం. పాకిస్థాన్ కీపర్ సఃట్ హానీబ్‌చేసిన తప్పిదాన్ని సద్వినియోగం చేసుకున్న ఛెత్రీ మొదటిగోల్‌సాధించాడు. ఛెత్రీ హ్యాట్రిక్‌గోల్స్ కొట్టిన తర్వాత ఉదాంత సింగ్ భారత్ తరపున నాలుగో గోల్‌చేసాడు. మ్యాచ్ ఆద్యంతం భారత ఆటగాళ్లు ఆధిపత్యం చెలాయించారు.




ఈమ్యాచ్ సందర్భంగా భారత్ పాక్ ఆటగాళ్లమధ్య ఘర్షణ కూడా జరిగింది. పాక్ ఆటగాడు అబ్దుల్లా ఇక్బాల్ తీరుపట్ల అభ్యంతరం వ్యక్తంచేస్తూ భారత హెడ్‌కోచ్ స్టిమాక్ బంతిని తన్నారు. దీనితో ఇరుజట్ల ఆటగాళ్ల చుట్టు మూగి ఒకరినొకరు తోసుకున్నారు. దీనితో మ్యాచ్ నిర్వాహకులు జోక్యంచేసుకుని పరిస్థితిని చక్కదిద్దారు. భారత హెడ్‌కోచ్ స్టిమాక్‌కు రెడ్‌కార్డ్‌చూపించిన అఫీషియల్స్ పాకిస్థాన్ కోచ్‌ఖ షహజాద్ అన్వర్‌కు ఎల్లోకార్డ్‌చూపించారు. సఫ్ చాంపియన్‌షిప్‌కోసం బయలుదేరిన అనేక మంది పాక్ ఆటగాళ్లకు వీసాలు సకాలంలో అందలేదు. దీనితో మ్యాచ్‌ప్రారంభించేందుకు కొద్ది గంటలముందు మాత్రమే వారు బెంగళూరు వచ్చారు. 2018 సెప్టెంబరు తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన తొలి ఫుట్‌బాల్‌మ్యాచ్ ఇదే కావడం గమనార్హం. ఐదేళ్లక్రితం సఫ్ టోర్నమెంట్ సెమీఫైనల్‌లో భారత పాకిస్థాన్‌ను 3:1తేడాతో ఓడించింది. ప్రస్తుత టోర్నీలో భారత్ ఈనెల 24న నేపాల్, 27న కువైట్‌తో తలపడుతుంది.


పాక్‌జట్టు24న కువైట్, 27న నేపాల్‌తో ఆడనుంది. దక్షిణాసియా ఫుట్‌బాల్ ఫెడరేషన్‌ను సంక్షిప్తంగా సఫ్ అని పిలుస్తారు. ఈపోటీలు నిర్వహించడం 14వ సారి. జులై నాలుగువరకూ బెంగళూరులోని కంఠీరవ స్టేడియంలో ఈ టోర్నీని నిర్వహిస్తారు. 2021లో చివరిసారిగా ఈ టోర్నీని నిర్వహించగా ఫైనల్‌లోనేపాల్‌ను ఓడించిన భారత్ విజేతగా నిలిచింది. ఈ సారి సఫ్ ఛాంపియన్‌షిప్ ఆతిథ్యం ఇచ్చేందుకు శ్రీలంక ఆసక్తిచూపించింది. కానీ ఈ ఏడాది జనవరిలోనే ఫిఫా శ్రీలంకను సస్పెండ్‌చేసింది దీనితో సఫ్‌టోర్నీ భారత్‌లో నిర్వహించారు. ఈ టోర్నీలో భారత్‌నేపాల్‌లతో పాటు కువైట్, లెబనాన్‌లు కూడా ఆడుతున్నాయి.



## క్వార్టర్స్‌కు దూసుకెళ్లిన ప్రణయ్

**తైపేయి:** భారత స్టార్ షట్లర్ హెచ్‌ఎస్‌ప్రణయ్ దూకుడుతో ఉన్నాడు .తైపీ ఓపెన్ 2023 టోర్నీలో క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరాడు. ప్రీక్వార్టర్స్‌లో ఇండోనేసియా ఆటగాడు టామి సుగిర్తోపై 21-9,21-17 తేడాతో విజయం సాధించాడు. కేవలం 36 నిమిషాల్లోనేప్రత్యర్థిన ఇఓడించి మరీ క్వార్టర్ ఫైనల్స్‌కు ప్రణయ్ చేరాడు. భారత్‌ఖుంచి ఒకే ఒక్క ఆటగాడు మాత్రమే తైపీ టోర్నీలో పోరాడుతున్నాడు. తన తదుపరిమ్యాచ్‌లో ఐదో ర్యాంకర్ అగస్ నకాలాంగ్‌తోప్రణయ్ తలపడతాడు. అయితే భారత మిక్సెడ్ డబుల్జ్‌ఓడీ సిక్కిరెడ్డి, రోహన్‌కపూర్ పోరు ముగిసింది. తైపీకి చెందిన చియూ హ్సియాంగ్ లిన్‌షియో చేతిలో 13-21, 18-21 తేడాతోభారత్ జోడీ ఓటమి పాలయింది. మహిళా ప్లేయర్‌తన్యాకామత్‌కూడా 11-21, 6-21 తేడాతో తైజుయింగ్‌చేతిలో పరాజయం పాలయింది.

## డైమండ్‌లీగ్ పోటీలకు నీరజ్‌చోప్రా



**లౌసన్నే(స్విట్జర్లాండ్):** స్విట్జర్లాండ్‌లోని లౌసన్నే నగరం వేదికగా ఈనెల 30నుంచి జరగనున్న డైమండ్ లీగ్‌పోటీల్లో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు భారత జావెలిన్‌త్రో స్టార్ నీరజ్ చోప్రా ప్రకటించారు. కండరాలు పట్టేయడంతో నీరజ్ నెలరోజుల నుంచి విశ్రాంతితీసుకుంటున్నాడు. డైమండ్‌లీగ్‌లో నీరజ్‌చోప్రా పేరునుకూడా జతచేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు. నీరజ్ కాకుండా జెస్విన్ ఆల్డ్రిన్, శ్రీశంకర్‌లు లాంగ్‌జంప్‌లో పోటీపడనున్నారు. జావెలిన్‌త్రో విభాగంలో నీరజ్ చోప్రా పాల్గొంటాడు. ఆతడికి చెక్‌రిపబ్లిక్ చాకుబ్, జర్మనీ అథ్లెట్ జులియన్ వెబెర్‌నుంచి గట్టిపోటీ ఉంటుందని డైమండ్‌లీగ్‌నిర్వాహకులు చెపుతున్నారు. గత మేలో జరిగిన దోహా డైమండ్‌లీగ్‌లోనీరజ్‌చోప్రా 88.67 మీటర్లమేర విసిరి విజేతగా నిలిచాడు. ఈసారి 90 మీటర్ల మార్క్‌ను దాటాలని లక్ష్యంనిర్దేశించుకోవడంతోపాటు ఆతని ఫ్యాన్స్‌కూడా కోరుకుంటున్నారు.

## భార్య మ్యాచ్‌కోసం భర్త ఉత్కంఠ




**నాట్టింగ్ హోమ్:** ఆస్ట్రేలియా స్టార్‌పేసర్ మిచెల్‌స్టార్క్ తన భార్య అలెస్సా హీలీ ఆడుతునన మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు స్టేడియం బయట సాధారణ వ్యక్తిగా క్యూలో నిలుచున్నాడు. ఇందుకు సంబంధించిన ఫోటో నెట్‌లో వైరల్ అయింది. ట్రెంట్‌బ్రిడ్స్ వేదికగా ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ మహిళాజట్లమధ్య శుక్రవారంనుంచి యాషెస్ సిరీస్ ఏకైక టెస్ట్‌మ్యాచ్ ప్రారంభం అయింది. స్టార్క్ భార్య అలైస్సా హీలీ ఆసీస్ టెస్ట్‌కెప్టెన్‌గా వస్తోంది. హీలీ కెరీర్‌లో చిరకాలం గుర్తుండిపోయే ఈమ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు స్టార్క్ ట్రెంట్‌బ్రిడ్జి స్టేడియం బయట టికెట్‌కోసం క్యూలో ఉన్నాడు. దీనికి సంబంధించిన ఫోటో ఇపుడు వైరల్ అవుతోంది. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్‌చేస్తున్న ఆసీస్ లంచ్ విరామసమయానికి రెండు వికెట్లనష్టానికి 100 పరుగులుచేసింది. బెత్‌మూనీ 33, ఫోబ్ లీట్చ్‌ఫీల్డ్ 23 ఔట్‌కాగా ఎలైస్ పెర్రీ36 పరుగులతో నాటౌట్‌గా ఉంది. తహీలా మెక్‌గ్రాట్ 11 పరుగులతో క్రీజులో ఉంది. ఇంగ్లండ్ బౌలర్లలో కేట్‌క్రాస్, లారెన్ ఫైలర్‌కు తలో వికెట్ దక్కింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14